ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం 06.11.2024 | సంపుటి : 11 సంచిక : 115 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

# దేశంలో కులవివక్ష, కులవ్యవస్థ ఉంది



## కులగణన ద్వారా వివక్షను రూపుమాపుతాం
## తెలంగాణ కులగణన దేశానికే ఆదర్శం


- ప్రక్రియ ద్వారా అన్ని కులాలకు న్యాయం
- దళితులు, ఓబీసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత
- నష్టపోతున్న కులాలకు ప్రాతినిధ్యం దక్కుతుంది
- ప్రశ్నలను అధికారులు కాదు, సామాన్యులే నిర్ణయించాలి
- కులగణన అవసరాన్ని పార్లమెంట్‌లోనే ప్రస్తావించా
- అధికారంలోకి వస్తే రిజర్వేషన్ల పరిమితినీ ఎత్తేస్తాం
- దేశం గురించి నిజం చెబితే విభజనకారుడనే ముద్ర
- మేధావులు, బీసీ సంఘాలతో ముఖాముఖిలో రాహుల్

హైదరాబాద్(జనంసాక్షి): కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంటులో విపక్షనేత రాహుల్ అన్నారు. కులాల వారీగా జనాభా లెక్కిస్తే తరాలుగా నష్టపోతున్న వారికి తగిన ప్రాతినిధ్యం దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కులగణన గురించి ప్రస్తావించగానే దేశాన్ని విభజించేస్తున్నామని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను తిప్పి కొట్టారు. తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శంగా నిలవబోతున్నదని రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ బోయిన్‌పల్లిలోనిగాంధీ ఐడియాలజీ మిగతా 2లో..

## సమగ్రసర్వేకు సర్వం సిద్ధం

### నేటి నుంచే వివరాల సేకరణ
### కులగణన కోసం ఒంటిపూట బడులు

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వేను ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. సర్వేలో భాగంగా ఇంటింటికీ వెళ్లి మొత్తం 56 ప్రధాన ప్రశ్నలు వేస్తారు. మిగతా 2లో..



## సామాజికన్యాయం రాహుల్ ఆశయం

### ఇచ్చిన హామీ నెలబెట్టుకున్న రాహుల్ : సీఎం రేవంత్

హైదరాబాద్(జనంసాక్షి): భారత్ జోడో యాత్ర ఎంతో మందిని కదిలించిందని కులగణన సంప్రదింపుల సమావేశంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేస్తున్నామని అన్నారు. ఇందిరా గాంధీ 'గరీబ్ హఠావో' అనే నినాదంతో చరిత్రలో నిలిచారని సీఎం గుర్తుచేశారు. ఇప్పుడు మిగతా 2లో..



# వరంగల్ నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

### విజన్ 2025 పేరుతో రూపకల్పన : మంత్రిపొంగులేటి



హైదరాబాద్(జనంసాక్షి):మౌలిక వసతుల అభివృద్ధితో పాటు, ఆధునిక టెక్నాలజీని కూడా జోడించి వరంగల్ నగరాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దనున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ నగర అభివృద్ధి కోసం కీలక ప్రకటన చేశారు. విజన్-2025 పేరుతో మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేసుకున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రణాళికలో భాగంగా, వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం పనులు యుద్ధ ప్రాతిపదికన త్వరలో ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఇటీవల వరంగల్ పర్యటనలో ఉన్న మంత్రి, నగర అభివృద్ధిపై చాలా కీలక నిర్ణయాలు తీసుకుంటామని ప్రకటించారు. వరంగల్‌ను తెలంగాణ రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలని మా లక్ష్యం. మన నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటాం, అని మంత్రి చెప్పారు. మంత్రి ఇచ్చిన మిగతా 2లో..

## 2036 ఒలింపిక్స్ భారత్‌లో ?

### లెటర్ ఆఫ్ ఇంటెంట్ పంపిన ఐఓఏ..!



న్యూఢిల్లీ(జనంసాక్షి): విశ్వక్రీడలు ఒలింపిక్స్ కు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సమాయత్తమవుతోంది. 2036 ఒలింపిక్స్, పారాలింపిక్స్ నిర్వహణకు ఆసక్తి వ్యక్తీకరణ తెలియజేస్తూ ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీకి అధికారికంగా లేఖను పంపిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ మేరకు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అక్టోబర్ 1వ తేదీనే దీనిని పంపినట్లు తెలుస్తోంది. 2036 ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యమిచ్చేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేస్తామని, ఈ విషయంలో వెనక్కి తగ్గమని గతంలో ప్రధాని మోదీ వెల్లడించిన మిగతా 2లో..

## వికీపీడియాకు కేంద్రం నోటీసులు



10లో

# మదర్సాల నిర్వహణ చట్టబద్ధమే

### చారిత్రాత్మక తీర్పు వెలువరించిన సుప్రీం
### ఉత్తర్‌ప్రదేశ్‌లో వేలాది మదర్సాలకు భారీ ఊరట
### అలహాబాద్ హైకోర్టు తీర్పును తోసిపుచ్చిన ధర్మాసనం

న్యూఢిల్లీ(జనంసాక్షి): మదర్సాల విషయంలో మంగళవారం నాడు సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. మదర్సాల నిర్వహణకు సంబంధించి ఉత్తరప్రదేశ్ బోర్డ్ ఆఫ్ మదర్సా ఎడ్యుకేషన్ యాక్ట్ 2004 రాజ్యాంగ విరుద్ధమంటూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ చట్టం రాజ్యాంగబద్ధమేనని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. దీంతో ఉత్తర్‌ప్రదేశ్ లో వేల సంఖ్యలో ఉన్న మదర్సాలకు భారీ ఊరట లభించింది. యూపీ మదర్సా ఎడ్యుకేషన్ చట్టం రాజ్యాంగబద్ధమేనని సుప్రీం కోర్టు కీలకతీర్పు వెలువరించింది. ఈ చట్టాన్ని సమర్థించిన అత్యున్నత న్యాయస్థానం.. గతంలో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. ఉత్తరప్రదేశ్ మదర్సా చట్టం రాజ్యాంగ వ్యతిరేకమని పేర్కొంటూ గతంలో అలహాబాద్ హైకోర్టు దానిని రద్దు చేసిన సంగతి తెలిసిందే. అది లౌకికవాద భావనకు విరుద్ధమైనదని ఆ సందర్భంగా తెలిపింది. దాంతో ఆ అంశం సుప్రీంకోర్టుకు చేరింది. ఇది రాజ్యంగ విరుద్ధమంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు సరైనది కాదని తెలిపింది. ఈ తీర్పు 10వేల మదర్సా టీచర్లు, 17 లక్షల మంది మిగతా 2లో..




## ఏకపక్షంగా ప్రైవేటు ఆస్తుల స్వాధీనం కుదరదు

### అన్ని ఆస్తులను సమాజ ఆస్తులుగా గుర్తించలేం: సుప్రీం

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఏకపక్షంగావ్యక్తుల ఆస్తులను స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వాలకు లేదని, ప్రైవేటు ఆస్తుల స్వాధీనం విషయంలో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. ప్రైవేటు యాజమాన్యంలోని అన్ని ఆస్తులను ఉమ్మడి ప్రయోజనం మిగతా 2లో..

## గురుకులాల్లో మరణమృదంగం

### ఏడునెలల్లో 36 మంది మృతి
### 600 మందికిఫుడ్ పాయిజనింగ్
### పాఠశాలల్లో కనీస వసతులు మృగ్యం
### ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీశ్ రావు



హైదరాబాద్(జనంసాక్షి): ఇప్పటి వరకు ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో 36 మంది విద్యార్థులు వివిధ కారణాలతో చనిపోయారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. 36 మంది విద్యార్థుల మరణాలు అంటే చిన్న విషయం కాదన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలన్నారు. దాదాపు 600 మంది విద్యార్థులు ఈ ఏడు నెలల్లో ఫుడ్ ఫాయిజనింగ్ బారిన పడ్డారని.. అంతేకాకుండా పాములు, ఎలుకల కాట్లకు గురవుతున్నారన్నారు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గురుకుల పాఠశాల బాలికలను హరీష్‌రావు మిగతా 2లో..

# ఆటో డ్రైవర్ల బతుకులు ఆగం

### ఆటో డ్రైవర్ల మహాధర్నాలో ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్(జనంసాక్షి):మార్పు, మార్పు అనుకుంటూ అందరి కొంపలు పుచ్చుకున్నారు... ఈ కాంగ్రెసోళ్లు అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్లు కూడా ఆత్మహత్య చేసుకునే దుస్థితి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని తీసుకొచ్చింది. దాదాపు ఆరున్నర లక్షల మంది ఆటోడ్రైవర్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరా పార్క్ వద్ద ఆటో డ్రైవర్ల మహాధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని మిగతా 2లో..

## 'టెట్' దరఖాస్తుల స్వీకరణ రేపటి నంచి

### సాంకేతిక కారణాలతో వాయిదా

హైదరాబాద్(జనంసాక్షి):సాంకేతిక కారణాలతో టెట్ దరఖాస్తుల స్వీకరణ వాయిదా పడింది. అభ్యర్థులు ఈ నెల 7నుంచి దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ తెలపింది. ఎవరూ ఆందోళన చెందాల్సింది లేదని వివరించింది. కాగా మంగళవారం టెట్ నోటిఫికేషన్ 2025ను విడుదల చేసింది. గతేడాది మే నెలలో తొలిసారి టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం మరోమారు నోటిఫికేషన్ జారీ చేసింది. వచ్చే ఏడాది జనవరిలో టెట్ నిర్వహించనున్నట్టు ప్రకటించింది. 2025 జనవరి 1వ తేదీ నుంచి 20వ మిగతా 2లో..



## 25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

### కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడి

న్యూఢిల్లీ(జనంసాక్షి): పార్లమెంట్‌శీతాకాల సమావేశాలు నవంబర్ 25 నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం వివరాలు వెల్లడించారు. ఈ సెషన్‌లో భాగంగా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. సంవిధాన్ సదన్ (పార్లమెంట్ పాత భవనం) సెంట్రల్ హాల్ ఇందుకు వేదికకానుంది. ప్రస్తుతం మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలపై అన్ని పార్టీలు దృష్టి సారించాయి. నవంబర్ 23న ఫలితాలు వెల్లడికానున్నాయి. ఆ తర్వాతే ఈ సెషన్ ప్రారంభం కానుంది. ఈ సమావేశాల్లోనే కేంద్రం వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టనుందని తెలుస్తోంది. గత సెషన్‌లోనే కేంద్రం ఈ బిల్లును తీసుకువచ్చింది. అయితే విపక్షాలు దీనిపై తీవ్ర నిరసన వ్యక్తంచేయడంతో కేంద్రం ఒక్క అడుగు వెనక్కివేసి..దానిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపింది.

# ఆహారకల్తీని ఉపేక్షించబోం

### ప్రజల ప్రాణాలతో చెలగాటమాడొద్దు : మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్(జనంసాక్షి): ఆహారాన్ని కల్తీ చేసేందుకు ప్రయత్నిస్తే ఎట్టి పరిస్థితుల్లో వదలబోమని.. కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ హెచ్చరించారు. ఇటీవల ఆహారకల్తీపై వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారిని ఉపేక్షించబోమని మంత్రి హెచ్చరించారు. నగరంలోని వెంగళరావు నగర్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో ఫుడ్ సేఫ్టీ విభాగం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఫుడ్ సేఫ్టీ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. వ్యాపారం చేసుకునే వారికి ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. వసతి గృహాల్లో పిల్లలకు మంచి భోజనం పెట్టకుండా ఇబ్బంది పెట్టే



వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పెరిగిన హోటళ్ల సంఖ్య, జనాభాకు అనుగుణంగా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల సంఖ్యను పెంచనున్నట్టు మంత్రి ప్రకటించారు. ఫుడ్ సేఫ్టీ విభాగం కమిషనర్ ఆర్‌వి కర్ణన్, ఐపీఎం డైరెక్టర్ శివలీల, జీహెచ్‌ఎంసీ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొంత మంది స్ట్రీట్ ఫుడ్ వెండర్లకు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అందించారు.

# మోదీ హామీలు బుట్టదాఖలే..

### అవి ఎప్పటికీ నెరవేరవు • మల్లికార్జున ఖర్గే విమర్శలు

### 10లక్షల ఉద్యోగాలు..
### రూ.15లక్షల ఆరోగ్య బీమా
### ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల పెంపు
### ఝార్ఖండ్ ఓటర్లపై వరాల జల్లు
### ఇండియా బ్లాక్ మేనిఫెస్టో విడుదల

రాంచీ(జనంసాక్షి): ఝార్ఖండ్‌అసెంబ్లీ ఎన్నికల కోసం ఇండియా బ్లాక్ తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. తాము అధికారంలోకి వస్తే యువతకు 10 లక్షల ఉద్యోగాలు, పేదలకు రూ.15 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఇండియా బ్లాక్ '7 గ్యారెంటీస్' పేరుతో ఝార్ఖండ్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. ప్రజలకు సామాజిక న్యాయం చేసేందుకుగాను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు పెంచుతామని పేర్కొంది. ప్రధానంగా ఎస్టీలకు 28 శాతం, ఎస్సీలకు 12 శాతం, ఓబీసీలకు 27 శాతం వరకు రిజర్వేషన్లు పెంచుతామని పేర్కొంది. ప్రస్తుతం ఝార్ఖండ్‌లో ఎస్టీలకు 26 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఓబీసీలకు 14 శాతం వరకు రిజర్వేషన్లు ఉన్నాయి ఇండియా బ్లాక్ కనుక అధికారంలోకి వస్తే, పేదలకు ఇస్తున్న రేషన్‌ను 5కేజీల నుంచి 7 కేజీలకు పెంచుతామని ఇండియా బ్లాక్ మిగతా 2లో..





## అతివాద శక్తులను అక్కున చేర్చుకుంటున్నారు

### కెనడాపై జైశంకర్ మండిపాటు

కాన్‌బెర్రా(జనంసాక్షి): అతివాద శక్తులకు కెనడా రాజకీయాల్లో చోటు కల్పిస్తున్నారని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మండిపడ్డారు. ఇటీవల అక్కడి హిందూ ఆలయంపై జరిగిన దాడిని ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఆయన.. అక్కడ జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెనడాపై విరుచుకుపడ్డారు."ఆ దేశం గురించి మూడు విషయాలు చెప్పాలనుకుంటున్నా. మొదటిది.. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇతరులపై ఆరోపణలు చేసే పద్ధతిని పాటిస్తూ వస్తోంది. రెండోది.. మా విషయంలో భారత దౌత్యవేత్తలపై కెనడా నిఘా పెట్టింది. ఈ తరహా చర్య ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఇక మూడోది.. ప్రస్తుతం మనమంతా చూస్తున్నది..! మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
06.11.2024

## వరంగల్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

హామీ ప్రకారం, నగర అభివృద్ధికి సంబంధించిన పనులు త్వరలో ప్రారంభమవుతాయని, మొదటి ప్రాధాన్యతగా విమానాశ్రయ నిర్మాణానికి శ్రీకారం చుడతామని ప్రకటించారు. ఈ ప్రకటనతో వరంగల్ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. వరంగల్ ప్రజలకు మంత్రి కొండా సురేఖ తీపి కబురు అందించారు. వరంగల్ ప్రజల చిరకాలవాంఛ అయిన మామునూరు ఎయిర్ పోర్టు కల సాకారం కానుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ప్రయాణికుల సర్వీసులతో పాటు కార్గో సర్వీసులు అందించే దిశగా ఎయిర్ పోర్ట్ ను అభివృద్ధి చేసే దిశగా సీఎంతో చర్చిస్తానన్నారు మంత్రి సురేఖ. అత్యుత్తమ నగరంగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని మంత్రి పునరుద్ఘా టించారు. జిడబ్ల్యుఎంసి మాస్టర్ ఎ÷-లాన్ అమలుకు ప్రత్యేక అధికారి నియమించాలని ఎంఎయుడి ముఖ్య కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు.

## మదర్సాల నిర్వహణ చట్టబద్ధమే

విద్యార్థుల భవిష్యత్తుపైనా ప్రభావం చూపుతోందని అప్పట్లో పేర్కొంది. ప్రస్తుత తీర్పుతో 16వేల మదర్సాల కార్యకలాపాలు యథావిధిగా కొనసాగనున్నాయి. అంతేకాదు.. విద్యా సంస్థలు స్థాపించి, నిర్వహించే హక్కులను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవద్దని తేల్చి చెప్పింది. విద్యా హక్కు చట్టం 2004లో కూడా ఇందుకు సంబంధించి కొన్ని మినహాయింపులు ఉన్నాయని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. దేశ సర్వోన్నత న్యాయస్థానం తీర్పుతో ఉత్తరప్రదేశ్‌లోని 16,000 మదర్సాలలో చదువుకుంటున్న 17 లక్షల మంది విద్యార్థులకు భారీ ఊరట కలిగినట్లయ్యింది. భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబీ పార్దీవాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం.. హైకోర్టు తీర్పును తప్పుపట్టింది. యూపీ మదర్సా ఎడ్యూకేషన్ యాక్ట్ చెల్లుబాటును సమర్థిస్తున్నట్లు ప్రకటించింది.

## ఏకపక్షంగా ప్రైవేటు ఆస్తుల స్వాధీనం కుదరదు

కోసం ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోవడానికి వీలులేదని తేల్చిచెప్పింది. ఈ మేరకు 8:1 మెజారిటీతో సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చింది. అయితే కొన్ని కేసుల్లో మాత్రం మినహాయింపు ఉంటుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రైవేటు వ్యక్తుల ఆస్తులను సమాజ వనరుగా పరిగణించొచ్చా అన్న కీలక కేసుపై కొద్దినెలల క్రితం ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఏ ప్రైవేటు ఆస్తి సమాజ వనరు కాదు.. అన్ని ప్రైవేటు ఆస్తులూ సమాజ వనరులే.. ఈ రెండు పరస్పర భిన్నమైన విధానాలు. వీటిపై ప్రస్తుత ప్రైవేటీకరణ, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమకాలీన వ్యాఖ్యానం చేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. 1950లో భారతదేశాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు వ్యాఖ్యానం చేయకూడదు. అప్పుడు జాతీయాకరణ జరుగుతోంది. ఇప్పుడు పెట్టుబడుల ఉపసంహరణ జరుగుతోంది. ప్రైవేటు పెట్టుబడులు ఉన్నాయి. ఇది పరివర్తన. కాబట్టి న్యాయస్థానం వ్యాఖ్యానం కొత్తగా ఉండాలి. ప్రస్తుత భారత్‌కు అనుగుణంగా ఉండాలి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలని ధర్మాసనం పేర్కొంది. తాజాగా ఈ వ్యాఖ్యలను పునరుద్ఘాటిస్తూ దీనిపై తీర్పు వెలువరించింది. అలాగే కోల్‌కతాలో పార్కు నిర్మాణం కోసమంటూ స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఓ వ్యక్తి ఆస్తిని స్వాధీనం చేసుకున్న కేసులోనూ సుప్రీం తీర్పునిస్తూ.. చట్టప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ నష్టపరిహారం చెల్లించినా సరైన పద్ధతులు మాత్రం పాటించలేదు. వ్యక్తుల ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించినప్పటికీ రాజ్యాంగం తగిన రక్షణ కల్పించింది. నిర్బంధ స్వాధీనాలు, హడావుడి నిర్ణయాలు, న్యాయబద్ధంగాలేని పరిహారాల కారణంగా పౌరులు నష్టపోవడానికి చట్టం అనుమతించబోదని ధర్మాసనం తెలిపింది. ఆస్తి స్వాధీనం విషయాన్ని ముందుగా తెలియజేయడం, తగినంత సమయం ఇవ్వడం, అభ్యంతరాలు స్వీకరించడం, వాటిని పరిష్కరించడం, పునరావాసం కల్పించడం, ప్రజాప్రయోజనం కోసమేనని వివరించడం వంటివన్నీ ప్రభుత్వాలు చేయాల్సి ఉంటుందని పేర్కొంది.

## ఆటో డ్రైవర్ల బతుకులు ఆగం

ఎన్నడూ అనుకోలే దన్నారు. గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో అభివృద్ధి ఫలాలు అనుభవించామని రోజుకు దాదాపు రూ. 2 వేలు సంపాదించే పరిస్థితి ఉండేదని ఆటో డ్రైవర్లు చెప్పారు. ఇప్పుడు రూ. 200 నుంచి రూ. 300 కూడా సంపాదించలేని పరిస్థితి వచ్చిందని ఆటోడ్రైవర్లు ఆవేదన చెందుతున్నారు. గతేడాది రాహుల్ గాంధీ వచ్చి ఆటో ఎక్కి ఆటో డ్రైవర్ల సమస్యలు తీరుస్తానని రంగుల కల చూపించారు. నెలకు వెయ్యి రూపాయలు ఇస్తామన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. మనం మంచి కార్యక్రమాలకు వ్యతిరేకం కాదు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నారు. వాటిని ఇవ్వాలని కోరుతున్నాం. కానీ గత 11 నెలల్లో వీళ్లు చెప్పిన దానికి చేసిన దానికి ఎంత తేడా ఉందో?ఏం మార్పు వచ్చిందో ఒక్కసారి ఆలోచించాలని ఆటో అన్నలను కోరుతున్నాని కేటీఆర్ పేర్కొన్నారు. రైతులు, నేత కార్మికులు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు ఈ ప్రభుత్వం వచ్చాక ప్రారంభ మయ్యాయి. ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎప్పుడూ అనుకోలేదన్నారు. శాసన సభలో ఆత్మహత్యలు చేసుకున్న వారి పేర్లతో సహా మేము చెప్పాం. వాళ్ల కుటుంబాలను కూడా ఆదుకోలేదు. ఉచిత బస్సు ప్రయాణానికి మేము వ్యతిరేకం కాదు. కానీ మీరు ఆటో డ్రైవర్లకు ఇస్తా అన్న నెలకు వెయ్యితో పాటు రూ. 5 వేలు నెలకు ఇవ్వాలని కోరుతున్నా. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును వచ్చే శాసనసభ సమావేశాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాలి. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను ఆటో డ్రైవర్లు కావాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఈ డిమాండ్‌ను నేరవేర్చాలి. మా ప్రభుత్వం తెచ్చిన ఇన్సూరెన్స్‌ను తీసివేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. అది సరికాదు. కేంద్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇబ్బంది పెట్టేలా చట్టం చేసింది. అది కూడా రద్దు చేయాలి. గతంలో కాంగ్రెస్ పార్టీ మీకు చాలా హామీలు ఇచ్చి?మీ నోట్లో మట్టి కొట్టింది. రాహుల్ గాంధీ చెప్పిన తియ్యని, కమ్మని మాటలు గుర్తు చేసుకోవాల్సిన అవసరముంది అని కేటీఆర్ పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు ఇక్కడకు ఎక్కువ మంది రాకుండా పోలీసులు ప్రయత్నం చేశారు. దయచేసి పోలీసులు అలా చేయవద్దు. ఎందుకంటే మిమ్మల్ని మీతోనే కొట్టించే పరిస్థితి తీసుకువచ్చారు. పోలీసులు డ్యూటీలు చేయండి. కానీ పేద వాళ్ల పట్ల దయతో ఉండండి. సెక్యూరిటీ లేకుండా బయటకు వెళితే రేవంత్ రెడ్డిని తన్నే పరిస్థితి ఉంది. అందుకే ఆయనకు భయం పట్టుకుంది. నల్గొండలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్న కాంగ్రెస్ పార్టీ సభలో కాంగ్రెస్ నాయకుడే మనం బయటకు వెళితే తన్నే పరిస్థితి ఉందని చెప్పాడు. మనం ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదని చెప్పాడు. రేవంత్ రెడ్డికి పోలీసుల మీద కూడా నమ్మకం లేక సెక్యూరిటీలో నుంచి బెటాలియన్ పోలీసులను తీసేశారు. నిరుద్యోగులు, రైతులు, వృద్ధులు, మహిళలు అందరినీ కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్ని కేసులు పెట్టినా, జైల్లో పెట్టినా సరే ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల కోసం పోరాడతాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని మనం కోరుతున్నాం. కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి పోరాటం చేయాల్సిన అవసరముంది. మీ తరఫున శాసనసభలోనూ మేము పోరాటం చేస్తాం. మీడియా కూడా భయపడకుండా పోరాటం చేసే వాళ్ల సమస్యలకు మద్దతుగా నిలవాలని కోరుతున్నానని కేటీఆర్ తెలిపారు.

## మోదీ హామీలు ఎప్పటికీ నెరవేరవు

తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. అలాగే కేవలం రూ.450కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని పేర్కొంది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, ఆర్‌జేడీ పార్టీ నేత జేపీ యాదవ్ ఉమ్మడిగా ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా మోదీ నేతృత్వంలోని బీజేపీ ఇచ్చిన ఎన్నికల హామీలు ఎప్పటికీ నెరవేరవని మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. బీజేపీ మేనిఫెస్టో ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఇది వరకే బీజేపీ తమ మేనిఫెస్టోను విడుదల చేసింది. 'గోగో దీదీ పథకం' కింద మహిళలకు ప్రతి నెలా రూ.2,100 ఆర్థిక భరోసా ఇస్తామని తెలిపింది.

# దేశంలో కులవివక్ష, కులవ్యవస్థ ఉంది



కేంద్రంలో కులగణనకు సంబంధించి పౌరహక్కులు, మేధావులతో నిర్వహించిన సభలో రాహుల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. దేశసంపద సమానంగా పంచాలంటే..దేశం మొత్తం కులగణన సర్వే చాలా కీలకం అన్నారు. కులగణన సర్వే ఎందుకు కీలకమో వివరించారు. దేశంలో కుల వివక్ష కొనసాగుతుందని.. కులం విషయంలో ఓ విజన్ తో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని మతాలపై మన విజన్ తో వెళ్లడం తప్పనిసరి అన్నారు. దేశాన్ని విభజించే కుట్ర చేస్తున్నానని ప్రధాని మోదీ అంటున్నారు.. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడం అవుతుందా అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. . భారతదేశంలో కులవ్యవస్థ చాల బలంగా ఉందని అన్నారు. ఇది కాదనలేని వాస్తవమని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ అనేది కనిపించదని చెప్పారు. కులగణన ద్వారా ఏళ్లుగా నష్టపోతున్న వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. కుల వ్యవస్థ అన్ని రంగాల్లో ఉందని.. రాజకీయ, న్యాయ వ్యవస్థలోనూ అది బలంగా పాతుకుపోయిందని చెప్పుకొచ్చారు. కుల వ్యవస్థ అనేది కొంత మంది ఆత్మ విశ్వాసం దెబ్బతీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల యువత సైతం ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని రాహుల్ గాంధీ చెప్పారు. తెలంగాణలో జరిగే కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. కులగణనలో ఏ ప్రశ్నలు అడగాలనేది అధికారులు నిర్ణయించకూడదని, సామాన్యులే నిర్ణయించాలని చెప్పారు. కులవివక్ష, కులవ్యవస్థ ఉన్నప్పుడు అసమానతలు కూడా ఎక్కువగా ఉంటాయన్నారు. దేశంలో కుల వ్యవస్థ, కుల వివక్ష ఉందని అంగీకరిద్దాం. నేను దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నానని ఆరోపణలు చేస్తున్నారు. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడమా? కులగణన ద్వారా దళితులు, ఓబీసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత వస్తుంది. కులగణన తర్వాత ఎవరి దగ్గర ఎంత ఆర్థిక వనరులున్నాయో తెలుసుకుందాం. కులగణన చేస్తామని పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పాను. రిజర్వేషన్ల పరిమితిని తీసేస్తాం అని రాహుల్ గాంధీ అన్నారు. బుధవారం నుంచి కులగణన ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ప్రాథమిక పాఠశాలలకు సర్కార్ ఒంటిపూట బడులను ప్రకటించింది. దేశవ్యాప్తగా ఇప్పటికీ అన్ని రంగాల్లో కుల వివక్ష ఉందన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి కులగణన అవసరం అన్నారు. ఏ వ్యవస్థలో ఎంత మంది ఓబీసీలు ఉన్నారో తెలియాల్సిఉందన్నారు. కులగణనతో అభివృద్ధి , రాజకీయ స్థితిగతులు మారుతాయని రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. తాను దేశవ్యాప్తంగా పర్యటించినప్పుడు దాదాపుగా అన్ని రాష్ట్రాల్లో కుల వివక్ష ఉందని తాను గుర్తించానని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ కనిపించదన్నారు. కుల వివక్ష కారణంగా ఇతర కులాల వారు అవకాశాలు కోల్పోతున్నారని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే యాభై శాతం రిజర్వేషన్లను ఎత్తి వేస్తామని కులగణన ద్వారా సమానంగా అందరికీ అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. ఈ విషయంలో తాను అందరికీ అవకాశం కల్పిస్తానన్నారు. దేశంలోని అన్ని వ్యవస్థల్లో కుల వివక్ష ఉందన్నారు. రాజకీయ న్యాయవ్యవస్థల్లో ఉందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశంలోని పారిశ్రామికవేత్తల్లో ఎస్సీ, ఎస్టీ, గిరిజన కమ్యూనిటీలకు ప్రాతినిధ్యం తక్కువగా ఉందని ప్రతిభ ఉన్నప్పటికీ వారికి పాలనా వ్యవస్థలో భాగస్వాములయ్యే అవకాశం రావడం లేదన్నారు. అందువల్లే తాము కులగణన చేపట్టామని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు చేపడుతున్న కులగణన అంటే అది కేవలం కులాల లెక్కలు కాదు. ప్రభుత్వ విధానాల రూపకల్పనకు పునాది అని రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. మేము దేశాన్ని చీల్చాలని ప్రయత్నం చేస్తున్నాం అంటున్నారని...దేశంలో సంపదను ఎవరి వాటా వారికి ఇవ్వడం దేశాన్ని చీల్చడమా అని రాహుల్ ప్రశ్నించారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రశ్నలు తయారు చేయాలని రాహుల్ సూచించారు. కులగణన చేసినంత మాత్రాన సరిపోదు. వివిధ కులాల మధ్య సంపద పంపిణీ ఎలా ఉందో అధ్యయనం చేయాలి. అదేవిధంగా బ్యూరోక్రసీ, జ్యుడిషియరీ, మీడియాలో ఓబీసీలు, దళితులు, కార్మికుల భాగస్వామ్యం ఎంతుందో కూడా తెలుసుకోవాల్సి ఉందన్నారు. అందుకే కులగణన చేపట్టామన్నారు. కులగణన విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా ఉంటుందని ఈ విషయంలో తాను తెలంగాణ నాయకత్వాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. రాహుల్ గాంధీ కార్యక్రమానికి ప్రముఖులైన ఆహ్వానితుల్ని మాత్రం సమావేశంలోకి ఆహ్వానించారు. ఈ సమగ్ర కుటుంబ సర్వే ఎవరు చేస్తారు, ఎలా చేస్తారు అనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. స్కూలు టైమింగ్స్ పూర్తయ్యాక ఉపాధ్యాయులు రోజుకు 5 నుంచి 7 ఇళ్లల్లో సమగ్ర సర్వే చేయనున్నారు.



కులగణన సదస్సులో రాహుల్‌గాంధీకి తమ అభిప్రాయాలను తెలియజేస్తున్న మేధావులు, విద్యావేత్తలు

## సామాజికన్యాయం రాహుల్ ఆశయం

రాహుల్ సామాజిక న్యాయం పేరుతో ఇచ్చిన పిలుపుతో ముందుకు కదులుతున్నామని అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో కులగణన చారిత్రకం కాబోతోందని, రాహుల్ గాంధీ నేతలకు మాట ఇస్తే అది శాసనమని రేవంత్ చెప్పారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో కులగణనపై ముందుకెళు తున్నామని, కులగణన చేసి తెలంగాణ దేశంలో ఆదర్శంగా రాష్ట్రంగా నిలవబోతోందని సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో చెప్పారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి కుల గణన సర్వే ప్రభుత్వం బాధ్యతగా భావించిందన్నారు. పౌరసమాజం నుంచి సూచనలు తీసుకోవడానికి రాహుల్ గాంధీ ఇక్కడకు రావడం గొప్ప విషయమని, ఈ నిర్ణయం తీసుకోవాలంటే గుండె ధైర్యం కావాలన్నారు. సామాజిక బాధ్యత, సమాన అవకాశాలు ఇవ్వాలన్న ఆలోచనతో రాహుల్ గాంధీ ఇక్కడకు వచ్చారని, మాటలు కాదు చేతలతో చూపాలన్నది రాహుల్ గాంధీ ఆలోచన అని ఆయన వ్యాఖ్యానించారు. విద్య, వైద్యం, ఉద్యోగం, సామాజిక న్యాయం ప్రజలకు అందించాలని రాహుల్ గాంధీ అడుగు ముందుకు వేశారని, రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చడమే మన కర్తవ్యమన్నారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షల్లో 31,383 మంది మెయిన్స్ కు ఎంపికయ్యారని, ఇందులో ఓసీలు-3076 (9.8శాతం), ఈడబ్ల్యూఎస్- 2774 (8.8శాతం),ఓబీసీలు-17,921(57.11శాతం), స్సీలు-4828 (15.3శాతం), ఎస్టీలు-2783 (8.8శాతం) అని ఆయన తెలిపారు. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. మనది రైజింగ్ తెలంగాణ అని ఆయన వ్యాఖ్యానించారు. దేశానికి రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను అమలు చేయడం మన కర్తవ్యమన్నారు.

## 2036 ఒలింపిక్స్‌ారత్‌లో..?

సంగతి తెలిసిందే. "ఒలింపిక్స్ నిర్వహణ కోసం భారతీయులు ఉత్సాహంగా ఉన్నారు. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిచ్చేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలనూ చేస్తాం. ఏ విషయంలోనూ వెనక్కి తగ్గం. ఇది 140 కోట్ల భారతీయుల కల. అలాగే 2029 యూత్ ఒలింపిక్స్‌ను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని ఆయన అన్నారు.మరోపక్క.. 2028 (లాస్ ఏంజిల్స్), 2032 (బ్రిస్బేన్) ఒలింపిక్స్ వేదికలు ఖరారయ్యాయి. దాంతో అందరి చూపు 2036పై పడింది. "2036 ఒలింపిక్స్ ఆతిథ్య హక్కుల కోసం భారత్ రేసులో ఉంది" అని భారత ఒలింపిక్ కమిటీ గతంలో వెల్లడించింది. 2025లో ఐఓసీ అధ్యక్ష ఎన్నికల తర్వాత 2036 ఒలింపిక్స్ ఆతిథ్య దేశాన్ని ఎంపిక చేసే అవకాశం ఉంది. విస్తృత స్థాయిలో బిడ్డింగ్ కాకుండా ఆసక్తి ఉన్న దేశాల నుంచి వచ్చే దరఖాస్తులను పరిశీలించి ఐఓసీ నాయకత్వ విభాగం ఈ ఆతిథ్య హక్కులను కట్టబెట్టే ఆస్కారం ఉంది. స్పాన్సర్లు, ప్రసార హక్కులు, ప్రభుత్వ మద్దతు, ప్రజల ఆదరణ.. ఇలా ఏ రకంగా చూసుకున్నా భారత్‌లో ఒలింపిక్స్ నిర్వహించడం వల్ల ఐఓసీకి లాభం చేకూరే అవకాశం ఉంది.

## హైదరాబాద్ నగరంలో మరో దారుణం

### మహిళపై సామూహిక అత్యాచారం

### ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్ నగరంలో మరో దారుణం జరిగిం. మరో మహిళ సామూహిక అత్యాచారానికి గుయ్యింది.పనికోసం వచ్చిన ఆ మహిళ మృగాళ్ళను నమ్మి వెళ్లి అత్యాచారానికి గురయ్యింది. పొట్ట కూటి కోసం భవన పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఎప్పటిలాగే సోమవారం కూడా ఆ మహిళ పనికి వెళ్లింది. తిరిగి ఇంటికి వచ్చే సమయంలో అనుకోని ఆపద ఆమెను చుట్టుముట్టింది. ముగ్గురు వ్యక్తుల మాయ మాటలు చెప్పి పని ఉందని తమవెంట తీసుకుని వెళ్లారు. తీరా అక్కడికి తీసుకుని వెళ్లి సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. హైదరాబాద్‌లోని మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ దారుణం చోటు చేసుకుంది. ఓ కార్మికురాలిపై ముగ్గురు కామాంధులు దారుణంగా అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలు ఓ భవనంలో పని చేస్తోంది. ఉదయం పనికి వెళ్లిన మహిళ సాయంత్రం భవనంలో పని ముగించుకుని ఇంటికి బయలుదేరింది. హైటెక్ సిటీ క్రాస్ రోడ్డు వద్ద బస్సు కోసం మహిళ ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో ఎప్పటి నుంచో ఆమెపై కన్నేసిన ముగ్గురు కామాంధులు ఆటోలో ఆమె వద్దకు వచ్చారు. ఆమెకు మాయ మాటలు చెప్పి వాళ్లతో తీసుకెళ్లారు. ఆపై దారుణానికి పాల్పడ్డారు. తమ ఇంట్లో బట్టలు ఉతికే పని ఉందని మహిళకు చెప్పారు. దీంతో బట్టలు ఉతికితే డబ్బులు వస్తాయని ఆశ పడి వారిని నమ్మి వెళ్లింది. ముగ్గురు వ్యక్తులు ఆటోలో మహిళను మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తాము ఉంటున్న రూంకు తీసుకువచ్చారు. ఆపై మహిళపై అతి దారుణంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. కామాంధుల అఘాయిత్యంతో మహిళ గట్టిగా కేకలు వేసింది. దీంతో పక్కనే ఉన్న ఓ మహిళ అక్కడకు వచ్చి జరుగుతున్న దారుణాన్ని చూసి అవాక్కయ్యింది. అయితే మహిళ రావడాన్ని చూసిన ముగ్గురు వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు. ఆపై బాధితురాలు తనకు జరిగిన అన్యాయం గురించి సదరు మహిళకు చెప్పి భోరున విలపించింది. దారుణాన్ని చూసిన సదరు మహిళ మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన మధురానగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధిత మహిళను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పరారైన ముగ్గురు వ్యక్తుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## అతివాద శక్తులను అక్కున చేర్చుకుంటున్నారు

అందుకు ఈ వీడియోనే సాక్ష్యం. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుంటే.. అతివాద శక్తులకు రాజకీయాల్లో చోటు కలిస్తున్నారనే విషయం అవగతం అవుతోంది" అని జైశంకర్ పేర్కొన్నారు.విదేశాంగ మంత్రి జైశంకర్ నవంబరు 3న ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లారు. ఏడో తేదీన పర్యటన పూర్తి కానుంది. ఈ క్రమంలోనే ఆయన కెనడాలో జరిగిన చర్యను ఖండించారు. కాగా.. కెనడాలో హిందూ ఆలయం లక్ష్యంగా చేసుకుని ఖలిస్థానీ జెండాలతో సిక్కు వేర్పాటువాదులు వీరంగం సృష్టించారు. కర్రలతో హిందూ సభా మందిరం ప్రాంగణంలోని వ్యక్తులపై దాడికి పాల్పడ్డారు.

# సమగ్రసర్వేకు సర్వం సిద్ధం

వాటిలో కొన్నింటికి ఉప ప్రశ్నలు వేసి ప్రతి కుటుంబం నుంచి సమగ్రంగా సమాచారాన్ని సేకరించాలని ప్రభుత్వం గణకులకు నిర్దేశిరచింది.ఈ ప్రక్రియ కోసం ఒంటి పూట బడులు నిర్వహించునున్నారు.సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను నమోదు చేయడంతో పాటు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఫోన్ నంబరు, వారుచేసే వృత్తి లేదా ఉద్యోగ వివరాలను సేకరిస్తారు. ఇందులో భాగంగా ఆస్తులెన్ని.. అప్పులెన్ని.. ఆదాయమెంత.. ఇంట్లో ఎంతమంది ఉంటారు.. ఎవరైనా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారా.. ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో గణకులు వివరాలను సేకరించేలా ప్రశ్నావళిని రూపొందించారు. ఉన్నత చదువు లేదా ఉద్యోగం, వ్యాపారం, పెళ్లి లేదా ఇతర అవసరాలకు వెళ్లారా.. అని కుటుంబ యజమానిని గణకులు అడుగుతారు. విదేశాల్లో యూకే, అమెరికా, గల్ఫ్, ఆస్ట్రేలియా, కెనడాలతో పాటు ఐరోపా దేశాలకు వెళ్లినట్లు చెబితే ఒక్కో దేశానికి ఒక ప్రత్యేక కోడ్ నమోదు చేస్తారు. మరే దేశానికి వెళ్లినా ఇతర దేశం అనే కోడ్ నమోదు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ నుంచి ఎందరు వలస వెళ్లారు.. ఏ కారణంతో బయటకు వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించ డానికి ఈ ప్రశ్నలు రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రజలు తీసుకున్న రుణాలపై ప్రత్యేకంగా మూడు ప్రశ్నలు అడుగుతారు. గత ఐదేళ్లలో ఏమైనా అప్పులు తీసుకున్నారా.. ఎందుకు తీసుకున్నారు.. ఎక్కడి నుంచి రుణం పొందారు.. అనే ప్రశ్నలను ప్రతి కుటుంబాన్ని అడగాలని నిర్ణయించారు. బ్యాంకులు, స్వయం సహాయక సంఘాల నుంచే కాకుండా వడ్డీ వ్యాపారుల నుంచి తీసుకున్నారా అనే వివరాలను కూడా చెప్పాలి. కుటుంబ సభ్యులందరి స్థిర, చరాస్తుల వివరాలన్నీ చెప్పాలి. చరాస్తుల వివరాలను వేర్వేరుగా నమోదు చేస్తారు. వీటిలో బైకు, స్కూటర్, సొంత అవసరాలకు వాడే కారు, కిరాయికి తిప్పుతున్న కారు వంటివి ఉన్నాయా? వాషింగ్ మిషన్, ఫ్రిజ్, ఏసీ, టీవీ, స్మార్ట్‌ఫోన్ ఇలా మొత్తం 18 రకాల చరాస్తుల వివరాలన్నీ చెప్పాలి. ఒక కుటుంబంలోని సభ్యులందరికీ కలిపి ఇవన్నీ ఎన్ని ఉన్నాయి.. వాటి విలువ ఎంత అనేది తెలపాలి. మీ ఇల్లు ఎన్ని గజాల్లో.. ఏ ప్రాంతంలో ఉంది? ఇంటిలో ఉన్న మొత్తం గదులెన్ని.. బాత్‌రూం, మరుగుదొడ్డి ఉన్నాయా ఇలాంటి వివరాలన్నీ చెప్పాలి. మీకు ఎంత భూమి, ఎన్ని ఎకరాల్లో ఉంది.. అది పట్టా భూమా? లేదా ప్రభుత్వం ఇచ్చిన ఎసైన్డ్ లేదా పట్టాలేని అటవీ భూమా.. వంటి వివరాలు కూడా సేకరిస్తారు. గత ఐదేళ్లలో ఏమైనా సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందారా? ఆ పథకాల పేర్లు ఏమిటి? వంటి వివరాలు సేకరిస్తారు. కుటుంబంలో ఎవరైనా ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఎన్నికైతే రిజర్వేషన్‌లోనా, ఎన్ని పర్యాయాలు అనేది చెప్పాలి. రాష్ట్రపతి, ప్రధాని తప్ప మిగతా ఏ హోదాలో ప్రజాప్రతినిధిగా పనిచేసినా వివరాలు చెప్పాలి. వార్డు సభ్యుడి నుంచి కేంద్రమంత్రి, గవర్నర్, సీఎం దాకా ఏ పదవి పొందినా సరే నమోదు చేయించాలి.సర్వే సమయంలో గణకులు కుటుంబాల నుంచి స్పష్టమైన సమాచారాన్ని తీసుకోవాలి. ప్రతి ఇంట్లో నివసించే కుటుంబసభ్యుల సంఖ్య తీసుకోవాలి. సర్వే ఫారంలో ఇంటి నంబరు, యజమాని పేరు వంటి వివరాలు నమోదు చేయాలి. సర్వే పూర్తయిన ఇంటిగోడపై స్టిక్కర్ అతికించాలి. సర్వే చేసిన తర్వాత ఫారాల్లో నమోదు చేసిన వివరాలను కంప్యూటర్లో నిక్షిప్తం చేయాలి. ఈ ప్రక్రియ చాలా కీలకం. డేటాఎంట్రీ సమర్థంగా నిర్వహిస్తేనే విశ్లేషణ కచ్చితత్వం సాధిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రణాళికశాఖ జిల్లా, మండలాల్లో అవసరమైన డేటాఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి, వారికి శిక్షణ పూర్తిచేసింది. ప్రతిరోజూ గణకులు తీసుకువచ్చిన వివరాల్ని నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది. ఆపరేటర్లు నమోదు చేస్తున్న వివరాలను సూపర్‌వైజర్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారు.సర్వే సమయంలో కుటుంబం నుంచి తీసుకున్న సమాచారం విషయంలో గోప్యత పాటించాలని ప్రభుత్వం స్పష్టంగా ఆదేశించింది. ఈ విషయాన్ని గణకులు ముందుగానే యజమానికి వివరిస్తారు. ఎక్కడా ఈ సమాచారం బయటపెట్టరని హామీ ఇస్తారు. ఫారంలోని వివరాలన్నీ నింపిన తర్వాత వాటిని జాగ్రత్తగా భద్రపరుస్తారు. గణకులు వివరాలను డేటాఎంట్రీ కేంద్రంలోని ఆపరేటర్‌కు ఇచ్చి వాటిని పూర్తిచేయిస్తారు. ఆ సమయంలోనూ ఫారాలను గోప్యంగా ఉంచడంతో పాటు ఆ డేటాను ఇతరులతో పంచుకోకుండా జాగ్రత్త వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. రోజువారీ నిర్వహించిన సర్వే వివరాలు, పురోగతిని సాయంత్రం 6 గంటల్లోపు ప్రణాళికశాఖకు పంపించాలి.రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే అంటే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేయడానికి శాసనసభ తీర్మానం మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి అవసరమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలు మెరుగు పరిచేందుకు, అన్నివర్గాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపింది. ఈ సర్వేకు ప్రణాళికశాఖ నోడల్ విభాగంగా వ్యవహరిస్తోంది. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ సర్వే జరగనుంది. జిల్లా, మండల నోడల్ అధికారులు.. ఎన్యూమరేషన్ బ్లాక్(ఈబీ)ల గుర్తింపు, గణకుల నియామకం, ఇళ్ల జాబితా, డేటా ఎంట్రీతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాల్సి ఉంటుంది. సెన్సెస్ డైరెక్టరేట్ నుంచి ఈబీ మ్యాపులు తీసుకోవడం, లేనిప్రాంతాల్లో కొత్తవాటిని రూపొందించాల్సి ఉంటుంది.దాదాపు 80 వేల మంది ఉద్యోగులు సర్వేలో పాల్గొంటారు. వీరిలో విద్యాశాఖ నుంచి 48,229 మంది ఉంటారు. ఉపాధ్యాయులే కాకుండా ఇతర కేటగిరీల ఉద్యోగులను సైతం వీలును బట్టి సర్వేకు వినియోగిస్తారు.సర్వే చేయడానికి ఇళ్లను ఈబీలుగా విభజిస్తారు. ఒక గ్రామంలో కనీసం 175 కుటుంబాలుంటే మొత్తంగా దాన్ని ఒకే ఈబీగా నిర్ణయించి ఒక గణకుడికి అప్పగిస్తారు. అంతకన్నా ఎక్కువ కుటుంబాలుంటే వాటిని చిన్న యూనిట్లుగా.. కనీసం ఒక్కో ఈబీలో 150 ఇళ్లు ఉండేలా విభజించి గణకులను నియమించి సర్వేను సకాలంలో పూర్తిచేస్తారు. ఈ నెలాఖరుకల్లా సర్వే పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## గురుకులాల్లో మరణమృదంగం

మంగళవారం పరామర్శించారు. కొమరం భీం జిల్లా వాంకిడి మండల గిరిజన బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో ఫుడ్‌పాయిజన్‌తో 60 మంది బాలికలు అస్వస్థతకు గురవగా.. వారిలో ముగ్గురు విద్యార్థినిల పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. చికిత్స పొందుతున్న విద్యార్థినిల్లో ఒకరు వెంటీలేటర్‌పై చావుబతుకుల మధ్య కొట్టమిట్టాడు తున్నారని అన్నారు. ధైర్యంగా ఉండాలని విద్యార్థినిల తల్లిదండ్రులకు చెప్పానన్నారు. గత పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో తల్లిదండ్రుల నమ్మకాన్ని పోగొట్టే విధంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో పరిస్థితులు దిగజారిపోయాయని మండి పడ్డారు. గురుకుల పాఠశాల్లో మౌలిక సదుపాయాలన కల్పనలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. కరెంట్ షాక్‌లు కూడా కామన్ అయిపోయాయన్నారు. ఇటీవలనే మెదక్ హవేలీ ఘన్ పూర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో పిల్లలకు కరెంట్ షాక్ తగిలి హాస్పిటల్‌లో చేరాల్సి వచ్చిందన్నారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినప్పటికీ దున్నపోతు మీద వాన పడ్డట్లు సర్కార్ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎం, మంత్రులు మహారాష్ట్ర ,ఝార్ఖండ్ ఎన్నికల బిజీగా ఉన్నారని.. రెసిడెన్షియల్ స్కూళ్ల పై పట్టించుకునే తీరిక వారికి లేదన్నారు. రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితిపై అప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం కాదు.. శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. 36 మంది రెసిడెన్షియల్ విద్యార్థుల మరణాలు ప్రభుత్వం చేసిన హత్యలే అని ఆరోపించారు. ఈ మరణాలపై ప్రభుత్వంలో ఏ స్థాయిలోనూ సమీక్షలు జరగడం లేదన్నారు. కేసీఆర్ హయాంలో 1023 ప్రభుత్వ గురుకులాలు ఏర్పాటు అయ్యాయని తెలిపారు. కేసీఆర్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఎవరెస్టు స్థాయికి పెంచితే.. రేవంత్ రెడ్డి రెసిడెన్షియల్ స్కూళ్లలో ఎలుకలు విద్యార్థులను కరిచే స్థాయికి తీసుకుపోయారని ఎద్దేవా చేశారు. విద్యార్థులు జబ్బు పడితే కనీస మందులు అందుబాటులో లేవన్నారు.

## 'టెట్' దరఖాస్తుల స్వీకరణ రేపటి నంచి

తేదీ వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.అభ్యర్థులు నవంబర్ 5 నుంచి 20వ తేదీ లోపు టెట్ పరీక్షకు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవచ్చని డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలిపారు. అయితే కొన్ని సాంకే?తిక సమస్యలు తలెత్తడంతో దరఖాస్తుల స్వీకరణ ఆలస్యం అవుతుండడంతో వాయిదా వేశారు. పాఠశాల విద్యా అధికారిక వెబ్ సైట్?లో మరింత సమాచారం ఉంటుందని, ఏవైనా సందేహాలుంటే అందులో చెక్ చేసుకోవాలని తెలిపారు. ఆగస్టులో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన సర్కార్ ఏడాదికి రెండు సార్లు టెట్ నిర్వహిస్తామని తెలిపిన విషయం తెలిసిందే. ఇప్పటికే మే నెలలో ఒకసారి టెట్ నిర్వహించగా మరో మారు నోటిఫికేషన్ విడుదల చేయటంతో అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు ఆరు సార్లు టెట్ పరీక్షలు నిర్వహించగా జనవరిలో జరిగేది ఏడోసారి కానుంది.

## ఇంటర్ పరీక్ష ఫీజుల తేదీ ప్రకటన

**హైదరాబాద్, నవంబర్ 5 (జనంసాక్షి) :** ఇంటర్ ఎగ్జామ్ ఫీజు తేదీలు షెడ్యూల్ వచ్చింది. ఈ నెల 6వ తేదీ నుంచి 26వ తేదీ వరకు విద్యార్థులు ఫీజు చెల్లించాలి. రూ. 100 ఆలస్య రుసుంతో నవంబర్ 27 నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు చెల్లించొచ్చు. రూ. 500 ఆలస్య రుసుంతో డిసెంబర్ 5 నుంచి 11 వరకు, రూ. 1000 ఆలస్య రుసుంతో డిసెంబర్ 12 నుంచి 18 వరకు, రూ. 2 వేల ఆలస్య రుసుంతో డిసెంబర్ 19 నుంచి 27 వరకు చెల్లించే అవకాశం కల్పించారు. ఫస్టియర్ జనరల్ కోర్సులకు రూ. 520, వొకేషనల్ కోర్సులకు రూ. 750, సెకండియర్ జనరల్ ఆర్ట్స్ కోర్సులకు రూ. 520, సైన్స్, వొకేషనల్ కోర్సులకు రూ. 750గా ఫీజు నిర్ధారించారు.

## కారు బీభత్సం: మహిళ మృతి

**సూర్యాపేట, నవంబర్5 (జనంసాక్షి) :** కారు బీభత్సం సృష్టించిన ఘటనలో ఓ మహిళ మృతి చెందింది. ఈ విషాద సంఘటన సూర్యాపేటలో చోటుచేసుకుంది. మంగళవారం మునగాల మండలం మాధవరం వద్ద వేగంగా దూసుకొచ్చిన ఓ కారు అదుపుతప్పి.. పాదచారులు, ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఓ మహిళ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు వెంటనే అంబులెన్స్ ద్వారా సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి క్షతగాత్రుల తరలించారు. సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించిన పోలీసులు.. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని చెప్పారు.

## చెట్టును ఢీకొన్న ఆటో

- 13మంది విద్యార్థులకు తీవ్ర గాయాలు

**సిద్దిపేట, నవంబర్ 5 (జనంసాక్షి):** విద్యార్థులను పాఠశాలలకు తరలించే ఆటో అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న ఘటనలో 13 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ శివారులో చోటు చేసుకుంది. దుబ్బాక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కమ్మర్ పల్లి గ్రామానికి చెందిన 13 మంది విద్యార్థులు దుబ్బాక పట్టణంలోని రెండు ప్రైవేటు పాఠశాలలో చదువుకుంటున్నారు. ఈ క్రమంలో కమ్మర్ పల్లి నుంచి 13 మంది విద్యార్థులతో బయలుదేరిన ఆటో పట్టణ శివారు చికోడు వద్ద అదుపు తప్పి చెట్టుకు ఢీ కొట్టింది. ఈ ఘటనలో బాబు, సుదర్శన్, రోహిత్, యశ్వంత్‌తో పాటు మరో ముగ్గురికి తీవ్ర గాయాలైనాయి. మరో ఆరుగురికి స్వల్ప గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన ఏడుగురిని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్వల్ప గాయాలతో బాధపడుతున్న 6 మంది విద్యార్థులను దుబ్బాకలోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఆటో డ్రైవర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం చోటు చేసుకుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. ఆయా పాఠశాలల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చజెప్పి శాంతింప చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వివరించారు.

## ఎన్వీఎస్ ప్రభాకర్‌పై పరువు నష్టం కేసు

- నాంపల్లి కోర్టుకు హాజరైన దీపాదాస్ మున్షీ




**హైదరాబాద్, నవంబర్5 (జనంసాక్షి) :** బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై ఏఐసీసీ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షి పరువునష్టం కేసు దాఖలుచేశారు. ఈ కేసు కోసం మంగళవారం ఆమె నాంపల్లి క్రిమినల్ కోర్టుకు హాజరయ్యారు. బీజేపీ నేత ప్రభాకర్ చేసిన వ్యాఖ్యల విషయంలో ఆమె పరువునష్టం కేసు వేశారు. ఈ పిటిషన్ పై నాంపల్లి కోర్టు విచారణ జరుపుతోంది. ఈ నేపథ్యంలో దీపాదాస్ మున్షి కోర్టుకు హాజరయ్యారు. ఆమెకు మద్దతుగా కాంగ్రెస్ ఎంపీలు, మాజీ ఎంపీలు కార్యకర్తలు నాంపల్లి కోర్టుకు వచ్చారు. బీజేపీ నేత ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై దీపాదాస్ మున్షి పరువునష్టం కేసు వేయగా, ఈ పిటిషన్‌పై నాంపల్లి కోర్టు విచారణ చేస్తోంది. అయితే పలుమార్లు కోర్టుకు బీజేపీ నేత ప్రభాకర్ గైర్హాజరయ్యారు. ప్రభాకర్ చేసిన ఆరోపణలకు ఆధారాలతో కోర్టుకు హాజరవ్వాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేయడంతో నాంపల్లి కోర్టులో బీజేపీ నేత ప్రభాకర్ హాజరయ్యారు. అయితే ఈకేసును డిసెంబర్ 5వ తేదీకి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. తెలంగాణ బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తనపై చేసిన అవినీతి ఆరోపణలపై ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. తాను 'క్విడ్ ప్రో కో'కు పాల్పడ్డానంటూ గతంలో ప్రభాకర్ చేసిన ఆరోపణలపై దీపాదాస్ మున్షీ పరువునష్టం దావా వేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్‌లో టికెట్ల కోసం పలువురు నేతలు ఆమెకు బెంజ్ కార్లు గిఫ్ట్‌గా ఇచ్చారంటూ ప్రభాకర్ చేసిన ఆరోపణలు సంచలనంగా మారాయి.

## బేస్‌బాల్ ఆడుతూ విద్యార్థి మృతి

**నిర్మల్, నవంబర్ 5 (జనంసాక్షి) :** బేస్ బాల్ ఆడుతూ ఓ విద్యార్థి మృత్యు ఒడిలోకి చేరాడు. ఈ విషాదకర సంఘటన మంగళవారం ఉదయం నిర్మల్ జిల్లాలో చోటు చేసుకుంది. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎంజేపీ పాఠశాలలో తొమ్మిదవ తరగతి విద్యార్థి ఫయాజ్ హుస్సేన్ ఉదయం బేస్ బాల్ ఆడుతూ అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన ఉపాధ్యాయులు వెంటనే ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. పరీక్షించిన వైద్యులు విద్యార్థి మృతి చెందినట్లు ధృవీకరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దాశరథిని స్మరించుకున్న కెసిఆర్



**హైదరాబాద్, నవంబర్ 5 (జనంసాక్షి) :** నా తెలంగాణ కోటి రతనాల వీణ అని నినదించిన తెలంగాణ కవి రచయిత దాశరథి కృష్ణమాచార్య వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వారి సేవలను స్మరించుకున్నారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం సాగిన ఉద్యమంలో దాశరథి అందించిన పోరాట స్ఫూర్తి ఇమిడివుందన్నారు. దాశరథి కృషిని గుర్తించిన నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం వారి స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించటానికి పలు కార్యక్రమాలు చేపట్టిందని కేసీఆర్ గుర్తుచేశారు.

# ప్రజలు కష్టాల్లో ఉంటే విదేశాల్లో జల్సాలా?

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిపై మండిపాటు
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకుడు డా.కురువ విజయ్ కుమార్



**గద్వాల, నవంబర్ 5 (జనంసాక్షి) :** గద్వాల ప్రజలు కష్టాల్లో ఉంటే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి విదేశాల్లో జల్సాలు చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకుడు డా.కురువ విజయ్ కుమార్ అన్నారు. గద్వాల బీఆర్ఎస్ భవన్‌లో ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గద్వాల ప్రజలు తీవ్ర ఇబ్బందులలో ఉంటె ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాత్రం ప్రభుత్వ సొమ్ముతో విదేశీ జల్సాలు చేస్తున్నాడు అని దానికి జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు ముఠానాయకుడు అని దుయ్యబట్టారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో లండన్లో అంతర్జాతీయ టూరిజం ఎక్స్పో లో తెలంగాణ టూరిజం శాఖ తరుపున స్టాల్ ఏర్పాటు చేస్తే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా 5 మంది ఎమ్మెల్యే లకు ఏమి పని అని డా.కురువ విజయ్ కుమార్ ప్రశ్నించారు. బిజ్వారం గ్రామానికి చెందిన బీసీ వడ్డే రాజేశ్వరి మృతికి కారణమైన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సోదరుడు బండ్ల రాజశేఖర్ రెడ్డి ని కాపాడటం కోసం పోలీసులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి అరెస్టు కాకుండా చేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని కూడా ఈ కేసులో ఏ-2 గా చేర్చి శిక్షించాలని ప్రభుత్వాన్ని విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. నడిగడ్డలో బండ్ల కుటుంబం చేతిలో ఇప్పటికే అనేకమంది అమాయక ప్రజలు చనిపోయారు చనిపోయిన పేదవారి శవాలకు వెలకట్టే బండ్ల కుటుంబాన్ని పీడీ యాక్టు పెట్టి కఠినంగా శిక్షించాలి అని అన్నారు. ఒకవేళ రాజేశ్వరి మృతి వెనుక ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి లేకపోతె ఇప్పటివరకు అమ్మాయి కుటుంబ సభ్యులను ఎందుకు పరామర్శించలేదు. అదేవిధంగా నిందితుడిని అరెస్టు చేయమని పోలీసులను ఎందుకు డిమాండ్ చేయడంలేదు అని విజయ్ ప్రశ్నించారు. అసలు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీనుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీ లోకి ఎందుకు వెళ్ళాడు మళ్ళీ నేను బీఆర్ఎస్‌లోకి ఎప్పుడైనా వెలుతాను అని అంటున్నట్లు వార్తలు వస్తున్నాయని తెలిపారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆఫీసుకు సంబంధించిన డాక్యూమెంట్లను వెంటనే పార్టీ అధిష్టానానికి హ్యాండ్ ఓవర్ చేయాలని కురువ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య,మంద మల్లికార్జున్,ప్రతాప్ రెడ్డి,బీచుపల్లి, మాత్తళి,రవి,రాము తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలను ఒకే కులస్తులుగా పరిగణించాలి

- మీడియా సమావేశంలో విశ్వకర్మ సంఘాల నేతలు



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 05 (జనంసాక్షి) :** తెలంగాణలో బీసీ కమిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న బీసీ కులగనణలో విశ్వబ్రాహ్మణ , విశ్వకర్మ లను కులంగా కాకుండా వృత్తులుగా విడదీయడం సరికాదని, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ లను ఒకే కులస్తులుగా పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విశ్వకర్మ సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం కరీంనగర్ లోని ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు బ్రహ్మశ్రీ వేములవాడ ద్రోణాచారి , విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ చెల్లోజు రాజు, జిల్లా కన్వీనర్ శ్రీరామోజు రవీంద్ర చారి లు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం, బీసీ కమిషన్ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలను వంచనకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. విశ్వబ్రాహ్మణలను ఒకే కులస్తులుగా పరిగణించాలని డిమాండ్ చేస్తూ ప్రణాళికా సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన కుల గణన ఫార్మాట్లో జరిగిన పొరపాటును వెంటనే సవరించాలని విజ్ఞప్తి చేశారు. సాంప్రదాయ వృత్తులైన కమ్మరి - వడ్రంగి - ఇత్తడి - శిల్పి - స్వర్ణకార వృత్తులను నిర్వహిస్తున్న వారందరినీ ఒకే జాతులుగా గుర్తించాలని కోరారు . ఇది విశ్వబ్రాహ్మణల ఆత్మగౌరవానికి సంబంధించినదని తెలుపుతూ, పొరపాట్లను సరిదిద్దకుండా కుల గణన జరిపితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, రాష్ట్రమంతా నిరసనలు చేపడతామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. మీడియా సమావేశఅనంతరం విశ్వకర్మ సంఘాల నేతలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ని కలిసి సర్వే ఫార్మేట్ లో జరిగిన పొరపాట్లను వివరించి వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంఘం నగర కన్వీనర్ తిప్పారావు శ్రీనివాస్, విశ్వబ్రాహ్మణ కార్పెంటర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎర్రోజు హయగ్రీవ చారి , జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కడార్ల శివప్రసాద్ , జిల్లా వోప అధ్యక్షులు గద్దె సత్యనారాయణ , ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి శంకరయ్య, వివా జిల్లా అధ్యక్షులు గద్దె జగదీశ్వరాచారి, విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి బ్రహ్మాచార్యులు , విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘము జిల్లా అధ్యక్షులు తోవిటి సదానందం , విశ్వకర్మ వేదిక బాధ్యులు శ్రీమంతుల సదానంద్ , మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చామనపల్లి లక్ష్మీ- శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై గళం విప్పుతా

- ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మెన్ వి.నరేందర్ రెడ్డి

**భైంసా నవంబర్ 04 (జనంసాక్షి) :** పట్టభద్రుల ఎన్నికల్లో తనను ఆదరించి భారీ మెజారిటీతో గెలిపిస్తే రాష్ట్ర వ్యాప్తంగా కేజీబీవీ, మోడల్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా జీతాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మెన్ వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా భైంసా పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. పలువురు ఉపాధ్యాయులను పట్టబద్ధులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు పలకాలని కోరారు.

## మంత్రి శ్రీధర్ బాబు హామీతో ఎమ్మెల్యే హరీష్ బాబు దీక్ష విరమణ



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనంసాక్షి) :** ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డోబ్రీ యాల్ హాయ్ మేరకు సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు గత రెండు రోజులుగా చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష విరమించారు. మంగళవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి అటవీశాఖ కార్యాలయం ముందు ఎమ్మెల్యే హరీష్ బాబుకు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి. నగేష్ నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై తగు విచారణ చేపట్టి చర్య తీసుకుంటావని వారు హామీ ఇచ్చారు. సిర్పూర్ నియోజకవర్గంలో అటవీశాఖ అధికారులు చేస్తున్న దౌర్జన్యాలు, అవినీతి అక్రమాలను నిరసిస్తూ ఎమ్మెల్యే గత రెండు రోజులు గా దీక్ష చేస్తున్నారు. సిర్పూర్ టి రేంజ్ అధికారి , రెబ్బెన అటవీశాఖ సెక్షన్ అధికారి లను వెంటనే సస్పెండ్ చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేస్తున్నారు.

# శోక నగరాన్ని సందర్శించండి

- రాహుల్ రాక సందర్భంగా హరీష్ రావు పోస్ట్



**హైదరాబాద్, నవంబర్ 5 (జనంసాక్షి) :** హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీ ముందుగా అశోక్‌నగర్ వెళ్లాలని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాహుల్‌ను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీ.. అశోక్‌నగర్ వెళ్లాలని.. అక్కడి నిరుద్యోగ యువతను కలవాలని.. ఆ యువత పట్ల ప్రభుత్వం ఎలా ప్రవర్తించిందో చూడాలంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో మాజీ మంత్రి పోస్టు చేశారు. ఇటీవల గ్రూప్-1 విద్యార్థుల ఆందోళనలతో హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో తీవ్ర హైటెన్షన్ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. జీవో నెంబర్ 29ను రద్దు చేసి జీవో నెం 55ను అమలు చేయాలంటూ నిరుద్యోగులు ఆందోళనకు దిగారు. పెద్ద ఎత్తున నిరుద్యోగులు నిరసనకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. దీంతో పోలీసులు వారిని అడ్డుకోవడంతో పాటు అరెస్టులు చేశారు. పలు చోట్ల లాఠీచార్జ్‌లు కూడా జరిగాయి. నిరుద్యోగుల ఆందోళన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం హైదరాబాద్‌కు వస్తున్నారు. ఈ నేపథ్యంలో రాహుల్‌ను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. అశోక నగరాన్ని సందర్శించండి రాహుల్ గాంధీ.. మీరు ఎన్నికల ముందు అశోక్ నగర్‌లో నిరుద్యోగ యువతను కలిసిన ప్రదేశంలోనే, మీ సో-కాల్డ్ ప్రజా పాలన విద్యార్థులపై కర్కశంగా వ్యవహరించింది. లాఠీ చార్జ్ చేసి వీపులు పగలగొట్టింది. ఈ దారుణాలు మీకు తెలుసా. హైదరాబాద్‌కు వస్తున్న మీరు ఒకసారి అశోక్ నగర్‌ను సందర్శించి ఆ విద్యార్థులతో మాట్లాడి.. వారి ఆవేదనను వినండి, శోక నగర్‌గా మార్చిన మీ ప్రభుత్వ తీరును చూడండి. మీరు వాగ్దానం చేసిన 2 లక్షల ఉద్యోగాల్లో కనీసం 10? ఉద్యోగ నోటిఫికేషన్లు కూడా ఇవ్వలేదు. టీఎస్పీఎస్సీని యూపీఎస్సీ తరహాలో ప్రక్షాళన చేస్తామని ప్రకటించారు, ప్రక్షాళన సంగతి దేవుడెరుగు, టీఎస్పీఎస్సీని టీజీపీఎస్‌గా పేరు మార్చి చేతులు దులుపుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పారు, కానీ అది కేవలం జాబ్‌లెస్ క్యాలెండర్‌గా మిగిలిపోయింది. పది నెలల కాలంలో నిరుద్యోగ భృతి, 5 లక్షల రూపాయల యువ వికాసం పథకం వంటి హామీల ఊసు కూడా లేదు. నిరుద్యోగుల పట్ల, విద్యార్థుల పట్ల మీరు మీ పార్టీ చూపిన కపట ప్రేమ బట్టబయలైంది. కాంగ్రెస్ ప్రభుత్వ కర్కశ పాలనను నిరుద్యోగ యువత తప్పకుండా గుర్తుపెట్టుకుంటుందని అంటూ ఎక్స్‌లో హరీష్‌రావు పోస్టు చేశారు.

# 'నమస్తే'పై కేసులు అప్రజాస్వామికం

- మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర



**హైదరాబాద్, నవంబర్ 5 (జనంసాక్షి) :** నాడు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు రాష్ట్ర సాధన ఉద్యమం కోసం ఉద్భవించిన నమస్తే తెలంగాణ పేపర్‌పై క్రిమినల్ కేసులు పెట్టడం అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను అవమానించడమేనని మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అక్రమాలను వెలికితీస్తున్న నమస్తే తెలంగాణ పేపర్ పై కేసులు పెట్టడం అంటే పత్రికా స్వేచ్ఛను హరించడమేనని ఆయన అన్నారు సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై తిరుగుబాటు ఎగిరేసి న్యాయం వైపు నిలబడటమే పత్రికల యొక్క పని అని అలాంటిది ప్రభుత్వం పత్రికలపై కేసులు పెట్టడం అంటే ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా పనిచేయడమేనని ఆయన అన్నారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలపై పత్రికలపై ప్రజాసంఘాలపై సోషల్ వారియర్స్‌పై తప్పుడు కేసులు పెడుతూ వేధింపులకు గురి చేస్తే వారి ఆటలు ఇష్టం వచ్చినట్టు ఆడుకోవచ్చని ప్రభుత్వం భావిస్తున్నదని, కానీ బంతిని ఎంత గట్టిగా కిందికి కొడితే అంత బలంగా పైకి లేస్తుందని ఉద్ఘాటించారు. టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు, ప్రతిపక్ష నాయకులు ప్రజాసంఘ నాయకులు అభ్యుదయవాదులు పత్రికలు అంతే రెడ్డింపుతో పనిచేస్తాయని ఆయన అన్నారు. అరెస్టులతో తప్పుడు కేసులతో ప్రజల గొంతు గా ఉన్న నమస్తే తెలంగాణ పై కేసులు పెట్టి ఏమి చేయలేరని నమస్తే తెలంగాణకు నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అండ ఉన్నదని ముఖ్యంగా న్యాయవాదులు ఉద్యోగ సంఘాలు విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాల మద్దతు ఉన్నదని ఆయన అన్నారు. నిజం నిర్భయంగా చెప్పి నమస్తే తెలంగాణను ఏమీ చేయలేరని అది ఎప్పటికీ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడే పేదల పక్షపాతిగా ఉండే పత్రిక అని అలాంటి పత్రికకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తెలంగాణ అడ్వకేట్ జేఏసీ నిరంతరం కంటికి కనుపాపల కాపాడుతుందని ఆయన అన్నారు. నాదర్గుల్ ప్రాంతంలో కొందరు వ్యక్తులు ల్యాండ్ పోలింగ్ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారని ఎవిడెన్స్ తో సహా నమస్తే తెలంగాణ పత్రిక వార్తలు రాస్తే కొందరు వ్యక్తులతో ఆ పత్రిక పై కేసు పెట్టిన విషయం చాలా దుర్మార్గమని ఆయన అన్నారు. కొందరు వ్యక్తులు తమ స్వార్థం కోసం భూములు కబ్జా చేయాలని ఉద్దేశంతో స్థానికులు అడ్డం పెట్టుకొని ప్రశ్నించిన వారిని తప్పుడు కేసులలో ఇరికించడం కాంగ్రెస్ పార్టీ నైజానికి అర్థం పడుతుందని ఆయన అన్నారు. ప్రజాపాలన అని చెప్పి అధికారంలోకి వచ్చి ప్రశ్నిస్తున్న ప్రజలపై కేసులు పెట్టడం కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలకు తప్పుడు కేసులే నిదర్శమని ఆయన అన్నారు. మీడియాపై కేసులు పెట్టి పత్రిక స్వేచ్ఛని హరించి వారి గొంతు నొక్కి కార్యక్రమం మంచిది కాదని ఆయన అన్నారు ఇలాంటి తప్పుడు కేసులు పెడితే టిఆర్ఎస్ లీగల్ సెల్ కోర్టులో న్యాయపరమైన పోరాటం చేస్తామని నమస్తే తెలంగాణకు అండగా ఉంటామని ఆయన అన్నారు

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు గడువు తేదీని పొడగించాలి

- టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి



**హైదరాబాద్, నవంబర్ 5 (జనంసాక్షి) :** కరీంనగర్, మెదక్, అదిలాబాద్, నిజామాబాద్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు తేదీని మరో నెల రోజుల పాటు పొడగించాలని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు ఈనెల 6వ తేదీతో ముగియనుందనీ, అయితే ఓటరు నమోదు కార్యక్రమంపై గ్రామీణ ప్రాంతాల్లో తగిన విధంగా అవగాహన కార్యక్రమాలను చేపట్టకపోవడంతో ఆశించిన స్థాయిలో చాలామంది పట్టభద్రులు ఎన్ రోల్ మెంట్ చేసుకోలేకపోయారన్నారు. ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించకపోవడంతో అంచనాలకు అనుగుణంగా జరుగకుండా ఓటరు నమోదు ప్రక్రియ మందకోడిగా సాగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రాడ్యుయేట్స్ ఇంకా చాలామంది అప్లై చేసుకోవాల్సి ఉన్నందున, వారి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎన్ రోల్ మెంట్ గడువు తేదీని మరో నెల రోజుల పాటు పొడగించాలని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# చొరబాటుదారుల పేరిట ముస్లింలు టార్గెట్



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

ఝార్ఖండ్, అటు మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఫలితాలు ఈ నెల 23 న వచ్చేస్తాయి. పెద్ద ఎత్తున ఝార్ఖండ్‌లో పీఎం నరేంద్ర మోడీ, అసోమ్ సీఎం హేమంత్ బిస్వశర్మ లు బాంగ్లాదేశ్ నుంచి చొరబాటు దారుల పేరిట ముస్లింలను టార్గెట్ చేసి, ఆదివాసీల మీద ప్రేమ నటిస్తున్నారు.కాంగ్రెస్, ఝార్ఖండ్ ముక్తి మోర్చాలు బంగ్లాదేశీయులను ఝార్ఖండ్‌లోకి అనుమతించారని పీఎం మోడీ మాట్లాడుతారు. చొరబాటు దారులు ఇక్కడి రొట్టె, ఇక్కడి మట్టి, ఇక్కడి సంపదను దోచుకోవడం వల్లే ఆదివాసీల జీవితాలు బాగుపడలేదని అంటారు. దేశానికీ ప్రధానిగా 11 ఏండ్లుగా నరేంద్ర మోడీ ఉన్నారు. ఈ పదకొండు ఏండ్లు ఆదివాసీల జీవితాల బాగుకోసం ఏమి చేశారు? అక్రమంగా దేశంలోకి వచ్చిన వారిని ఎందుకు అరికట్టలేక పోయారు.

**ఆదివాసీ ప్రాంతాల్లో ఖనిజాలు**

ఆదివాసీల కనీస రోజు సంపాదన ఝార్ఖండ్‌లో 55 నుంచి 80 రూపాయలే ఎందుకున్నది. దేశంలోని ఖనిజాల ప్రధాన జోన్ గా అత్యంత రిచ్ రాష్ట్రం ఝార్ఖండ్!బొగ్గు, ఐరన్ ఓర్, యురేనియం, సిల్వర్, కోకింగ్ కోల్, గ్రైనేట్ ఇలా ఖనిజసంపద 40 శాతం ఝార్ఖండ్‌లోనే, ఆదివాసీలు పేదరికం లో ఉన్న ప్రాంతాల్లోనే ఉన్నది. దేశంలో 27.3 శాతం బొగ్గు, 26 శాతం ఐరన్ ఓర్, 19 శాతం కాపర్ లాంటి ఎన్నో ఖనిజ సంపదలు ఇక్కడ ఉన్నాయి.ప్రపంచంలో ఖనిజాల వ్యాపారం చేసే అదాని లాంటి 25 మంది కార్పొరేట్ ల కంపెనీ లు ఉన్నాయి. మినరల్స్ కోసం లక్షల ఎకరాల అడవిని నరికేసారు. ఎన్ఓసి ఇచ్చింది, ఇస్తున్నది కేంద్రమే!దేశంలో బీహార్, యూపీ, ఝార్ఖండ్ రాష్ట్రాలు అత్యధికంగా పేదలు ఉన్న రాష్ట్రాలు గా ఉన్నాయి. మాజీ ప్రధాని, దివంగత అటల్ బిహారి వాజ్ పాయ్ కాలంలో ఝార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రం అయ్యింది. బీజేపీ కూడ ఇక్కడ అధికారం లో ఉన్నది.



**ఆదివాసీ జీవితాల్లో మార్పు ఏది**

అయినా అక్కడి ఆదివాసీల జీవితాల్లో మార్పు రాలేదు! బీజేపీ నుంచి ఇక్కడ పీఎం మోడీ, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్, హోమ్ మంత్రి అమిత్ షా, అసోమ్ సీఎం హేమంత్ బిస్వశర్మలు ప్రచారంలో పాల్గొనగా, ఉపన్యాసాలు అన్నీ మనుషుల్లో విద్వేషాలు రెచ్చగొట్టి ఓట్లు సాధించే ఉపన్యాసాలే ఉన్నాయి. ఎంపీ ఎన్నికల్లో మన పీఎం మోడీ కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మహిళల మంగళ సూత్రాలు బంగారం లాక్కుని ఒక సామాజిక వర్గం కు ఇచ్చేస్తారని, రెండు గేదెలు ఉంటే ఒక గేదెను లాక్కుపోతారని మాట్లాడుతాను, భగవంతుడుగ ప్రాజెక్ట్ చేసుకుంటారు. తన పుట్టుక బయోలిజికల్ కాదు అంటారు. ఇప్పుడు ఝార్ఖండ్‌లో అధికారం కోసం ఎట్లబడితే అట్ల ఒక సామాజిక వర్గం మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారు. మన బిడ్డల తో పెండ్లిళ్లు చేసుకుంటారు, మన రొట్టె ను, మట్టిని లాక్కుంటారు అంటారు. ఇక అసోమ్ సీఎం హేమంత్ బిస్వశర్మ అయితే ఓడితే మన బిడ్డలను, మన నేలను, మన అహంకారం ను అన్సార్, ఆలం, ఇలా ఒక సామాజిక వర్గం వారి పేర్లు చెబుతూ దోపిడీ చేస్తారు,అంటాడు! ఎంపీ, యూపీ, రాజస్థాన్, అస్సాం లలో మీ సర్కార్ ఉంది కదా, అక్కడ ఇలాంటి వాటిని ఎందుకు కంట్రోల్ చేయలేదు, అని అడిగితే, ఇలాంటి వాటిని ప్రభుత్వం ఏమి చేయలేదు! ఒక వాతావరణం ను జనం లో క్రియేట్ చేస్తున్నాము, వారే వ్యతిరేకంగా ఉండాలి, అంటాడు, ఇక్కడ గో మాంసం నిషేధం గురించి మాట్లాడుతారు, గోవా లో, కేరళలో మాట్లాడరు. ఎన్నికల్లో కేరలో నైతే బీజేపీ అధికారం చేపడితే మంచి బీఫ్ సరఫరా చేస్తాము అని బీజేపీ నేతలు చెబుతారు.

**హేమంత్ బిస్వశర్మ విషం కక్కుడు**

హేమంత్ బిస్వశర్మ మాట్లాడుతూ బాబర్, బాబ్రీ లను దక్కా కొట్టి బయటకు పంపాలి అంటాడు. బాబ్రీ లేనేలేదు, అయినా ఆ ప్రస్తావన దేనికి? ఇంత జరుగుతున్నా, ఎన్నికల నిబంధనల కు వ్యతిరేకం గా మాట్లాడుతున్నప్పటికీ ఎన్నికల కమిషన్ మాత్రం మౌనంగా ఉంటుంది. కనీసం ఒక్క కేసు నమోదు కాదు! అటు మహారాష్ట్ర లో బీజేపీ నేత కొడుకు విద్వేషాలు రెచ్చగొట్టే ఉపన్యాసాలు చేస్తున్నాడు, మాటల విషం చిమ్ముతున్నాడు! మస్జీద్ మే గుస్కె మారేంగే అంటాడు. ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ నాలుక కోసి తీసుకురండి అంటాడు! ఓట్లకోసం పరమ నీచాతి, నీచానికి దిగజారుతున్నారు. లేడీ ఎంపిని పట్టుకుని అమె తండ్రి, పుట్టుక మీద మాట్లాడుతారు. ఒక మహిళా లీడర్ ను పట్టుకుని ఇంపోర్టెడ్ మాల్ అని వ్యాఖ్యనిస్తారు. మహిళలు అంటే గౌరవం లేదు! మర్యాదలేదు! ఏదో ఒకటి మాట్లాడాలి, ఓట్లు దండుకోవాలి, ఇదే ధ్యాస! ఇదే యావ,కొందరు బీజేపీ నేతలు తమ మానసిక ప్రమోషన్ కోసం మాట్లాడుతున్న మనుషుల్లో కులం, మతం, ధరం పేరిట మాటలు, దూషణలు ఈసారి విపరీతం అయిపోయాయి.

**గోవాలో యమ్మీ**

గోవాలో యమ్మీ ఇక్కడ మమ్మీ మాటలు, ద్వంద నీతి మాంసాహారం, బీఫ్ కోసం ఎందుకు?ఒక వైపు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ రాజ్యాంగం ఇచ్చిన హక్కుల పరిరక్షణ, మానవ హక్కుల కోసం మాట్లాడుతారు! ఆయన ప్రసంగాల్లో మనుషుల పట్ల ప్రేమ, పరస్పరం కలిసి మెలసి ఉండాలి అనే మాటలు ఉంటే, బీజేపీ నేతల ఉపన్యాసాలు మనుషుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే, విషం చిమ్మే మాటల హంగామా ఉంటున్నది. నిజానికి దేశానికీ అవసరం అయినా ఉద్యోగాలు,ఆదివాసుల సమస్యల పరిష్కారం, రైతుల ఎమ్మెస్పి, ఆత్మహత్య లు, అసమానతలు, అధికధరలు లాంటి విషయాలు, సమస్యల మీద చర్చ ఉండదు! ప్రభుత్వ ఒడిలో మీడియాలో కూడ ఈ బర్నింగ్ విషయాల మీద చర్చ ఉండదు! సమాజానికి అవసరం లేని విషయాలు, ముఖ్యంగా కులం, మతం, మందిర్, మస్జీద్ పైనే విద్వేశాల ఉపన్యాసాల మీద కారం చల్లే, ఊతం ఇచ్చే వార్తలు, డిబేట్లు, స్టోరీ లు మాత్రమే మీడియా లో కనిపిస్తున్నాయి. ఇవే హెడ్ లైన్ అవుతున్నాయి. ఎన్నికల కమిషన్ మొత్తంగా చోద్యం చూస్తున్నది!బుద్ధి జీవులు అసలు ఇలాంటి నీచపు రాజకీయాలను ఎండగట్టాలి! ఆలస్యం వద్దు! నిజం చెప్పడానికి వెనుకాడ వద్దు.



## ఏమిటీజగం? ఎందుకీజన్మం?

ఆకాశం క్రింద పడదేమిటి
భూగోళంపైకి ఎగరదేమిటి
సూర్యగమనం ఆగిపోదేమిటి
కాలచక్రం నిలిచిపోదేమిటి

సముద్రం ఇంకి పోదేమిటి
సంసారం విడిచిపెట్టదేమిటి
అందాలు ఆకట్టుకుంటున్నాయిదేనికి
ఆనందాలు అస్వాదించమంటున్నాయిదేనికి

చెట్లు ఎదుగుతున్నాయిదేనికి
పూలు పూస్తున్నాయిదేనికి
పరిమళాలు ఆఘ్రానించమంటున్నాయిదేనికి
సుస్వరాలు ఆలకించమంటున్నాయిదేనికి

అరణ్యాలు ఆకర్షిస్తున్నాయిదేనికి
సెలయేర్లు ప్రవహిస్తున్నాయిదేనికి
ప్రేమలు పుడుతున్నాయిదేనికి
బంధాలు కట్టేస్తున్నాయిదేనికి

జీవితపయనం సాగించమంటుందిదేనికి
గమ్యాలను చేరుకోమంటుందిదేనికి
తలపులు తట్టిలేపటందేనికి
తనువులు తహతహలాడటందేనికి

కలాలు పట్టమంటున్నాయిదేనికి
కవితలు కూర్చమంటున్నాయిదేనికి
జీవితం గమ్యసాధనకే జవసత్వం
పూలబాటనిర్మాణానికే
జగం జీవులబాగుకొరకే జన్మం జనార్ధనుడిసేవకే

**గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్, భాగ్యనగరం**

# మూసీ నదిని పర్యాటక' ఆర్థిక ఉపాధి కేంద్రంగా అభివృద్ధి చేయాలి



హైదరాబాద్ నగరం మధ్యలోంచి వెళ్ళే మూసీనది సుందరీకరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కన్సల్టెంట్ల నుండి బిడ్లను సైతం ఆహ్వానిస్తుంది. మూసీ సుందరీకరణ నగర అభివృద్ధికి దోహదప డుతుందని సామాజిక ' ఆర్థిక వేత్తలు విశ్వసిస్తున్నారు. ఇందుకోసం మూసీ నది కారిడార్ వెంట రోడ్ కమ్ మెట్రో రైల్ నిర్మించాలని ప్రభుత్వ నిర్ణయించింది.దీని వల్ల ఈ ప్రాంత ప్రజలకు ప్రజా రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి.

**మూసీ నదీ పునర్జీవనం**

మూసీ నది పరీ వాహక ప్రాంత అభివృద్ధికి తాజాగాతెలంగాణ నూతన ప్రభుత్వం అడుగులు వేయడం వల్ల మూసీ నది పునరుజ్జీవన ప్రక్రియ ఊపందుకుంది. మూసీ పరిసరాలను లండన్ థీమ్స్ రివర్ ఫ్రంట్ తరహా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు సంకల్పించడం అభినంద నీయం.మూసీనది అభివృద్ధి సహజవనరుల 'మానవ వనరుల వికాసానికి దోహదపడే చర్యగా అభివర్ణించ వచ్చు.
స్వతంత్ర ప్రతిపత్తితో ప్రత్యేక సంస్థ ఏర్పాటు మూసీ నది పునర్జీవన ప్రక్రియలో ప్రభుత్వ ' పెట్టుబడులను ఆకర్షిం చేందుకు ప్రభుత్వం మూసీ అభివృద్ధి పాలనానిర్వహణకు స్వతంత్ర ప్రతిపత్తితో ప్రత్యేక పాలనా విభాగాన్ని ఏర్పాటు చేయాలి.
దునిక డిజిటల్ సాంకేతికత బిసుందరీకరణ

ప్రజా భాగస్వామ్యంతో మూసీ సుందరీకరణ జరగాలి. ఆదునిక డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మూసీ నది సహజత్వాన్ని రక్షించాలి. మూసీ వెంబడి ప్రకృతి పర్యావరణ రక్షణ ఉద్యాన వనాలు 'ఆహ్లాదాన్ని ఇచ్చే పార్కులు పిల్లలకు ప్రత్యేకంగా జల క్రీడలు' ఆట ప్రదేశాలు' పౌరులకు రిక్రియేషన్ కేంద్రాలు 'వాకింగ్ జాగింగ్' సైక్లింగ్' ట్రాక్స్ ' బోటింగ్ సౌకర్యం మెట్రోలో 25 కిలోమీటర్ల వరకు భూమార్గం నిర్మాణం 'ఆహ్లాదాన్ని వినోదాన్ని అందించే కేంద్రాలను 9 వేలకోట్ల రూ"ల అంచనాతో పనులు చేపట్టనుంది. మూసీ పరిసర ప్రాంతాల్లో వ్యాపార 'వాణిజ్య కేంద్రాలుఏర్పడుతాయి. ప్రత్యక్ష' పరోక్ష 'ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయి.యువత పనుల్లో నిమగ్నం కావడం వల్ల హింసాత్మక కార్యక్రమాలు తగ్గుతాయి. శాంతి యుత వాతవరణం నెలకొంటుంది. షాపింగ్ మాల్స్' హోటల్స్ రెస్టారెంట్స్ 'వ్యాపార' వాణిజ్య కేంద్రాలు ఏర్పడతాయి. ఉద్యమిత్వ నైపుణ్యాలు మెరుగు పడతాయి. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పారిశ్రామిక అభివృద్ధికి పాటుపడం వల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయి.

**పర్యాటకం.. ప్రయాణం**

మూసి వెంట రహదారిని అభివృద్ధి పరచడం.మెట్రోతో పాటు నదీ గర్భంలో ఎల్లవేళలా నీరు ఉండేలా చేసి బోట్ ప్రయాణాన్ని నగరవాసులకు అందుబాటు లోకి తీసుకురావాలనే ప్రణాళికల రూపకల్పన జరగడం శుభ సూచకం. కృష్ణ' గోదావరి జలాలను జంట జలాశయాలకు తరలించి అక్కడి నుంచి మూసీ లోకి నీటిని వదిలి శుభ్రం చేస్తారు. పర్యాటక.బోటింగ్ తో పాటు రావణాను ప్రోత్సాహిస్తారు.ఒక ఒడ్డు నుంచి మరో ఒడ్డుకు బోటులో రాకపోకలు సాగించవచ్చు. మూసీ వెంబడి మూసీకి ఆనుకొని ఉన్న చారిత్రిక ప్రదేశాలను చార్మినార్' తారామతి' బారదారి మొన్నగు చారిత్రిక సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలను కలుపుతూ పర్యటక వలయాన్ని రూపొందిస్తే పర్యాటకులను ఆకర్షించే అవకాశం వుంటుంది.

**మూసీ ప్రక్షాళన**

అక్రమ నిర్మాణాలతో కుంచించుకు పోయి మూసీ మురుగు కాలువగా మారింది. మూసిలో పడేసే వ్యర్థాలతో అధిక శాతం విషపూరిత రసాయనాలు వుండడం వల్ల వీటిని శుద్ధి చేయడం పెద్ద సవాల్ గా పరిణమించింది. కాల కుట విషంలా మారిన మూసీ నదిని సమూలంగా ప్రక్షాళన చేయాలి. విషపూరిత పారిశ్రామిక వ్యర్థాలు కలపకుండా కఠిన చట్టాలు అమలు చేయాలి. అధునాతన "సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్" ఏర్పాటు చేయాలి. అభివృధి చెందిన దేశాలు వాడుతున్న పరిజ్ఞానాన్ని పరిశీలించాలి.

**మూసీ కాలుష్యం :** మూసీ నది కాలుష్యంతో జల జీవాలు అంతరించి పోయాయి. పశు సంపద క్రమేపీ కనుమరు గవుతుంది .మూసి నది నీళ్లు తాగిన పశువులకు సూడి నిలువక వట్టి పోతున్నాయి. పశువులను సాకలేక పాడి రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. మూసీ దోమలకు నిలయంగా మారి కాలుష్యం పెరిగి ప్రజా రోగ్యం దెబ్బతింటుంది. బిల్డింగ్ నిర్మాణాల వ్యర్థ పదార్థాలను మూసీలో వదలడం వల్ల నీరు ప్రవహించకుండ అడ్డుకుంటుంది.

**రాజకీయాలకు అతీతంగా మూసీ నది అభివృద్ధి**


రాజకీయాలకు అతీతంగా మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఆక్రమణలు తొలిగించి సహజ ప్రవాహ మార్గాన్ని పునరు ద్ధరించాలి. మూసీ అభివృద్ధిలో బాగంగా మూసీ నదికి ఆనుకొని ఉన్న చారిత్రిక ప్రదేశాలను దేవాలయాలు దెబ్బతినకుండా చూడాలి. మూసీ నదిలోకి మురుగు నీరు రాకుండా ప్రత్యేక కాలువ నిర్మాణం జరగాలి. శు ద్ధ జలం పారే విధంగా నిర్మాణాలు చేపట్టాలి. మూసీ ఎగువ ప్రాంతాల నుండి మంచి నీరు మూసిలోకి వచ్చేట్లు అనుసంధాన ప్రాజెక్టుపై దృష్టి పెట్టాలి. మూసీ అభివృద్ధిలో వృక్ష జాతులు 'జీవ వైవిధ్యానికి నష్టం కలుగ కుండ ప్రాజెక్టులు రూపొందించాలి.ఆరోగ్యానికి హాని కలిగించే విష రసాయ నాలు తగ్గించాలి. ప్రభుత్వం మూసీ ప్రక్షాళనకు యుద్ధ ప్రాతిపదికన నడుం బిగిస్తెనే రాబోయే తరాలకు మేలు చేసిన వారమౌతాం. మూసీ నదీ పరివాహక ప్రాంతంలో నివాసం వుండే నివాసితులు ' అసోసియేషన్స్ ను మూసీ ప్రక్షాళనలో భాగస్వాములను చేయాలి. ప్రభుత్వం సమగ్ర పట్టణ ప్రణాళికల రూపకల్పనతో మూసీనదినిహైదరాబాద్ ప్రజలకు మంచి నీటిని అందించే నదిగా తీర్చిదిద్దాలి.



నేదునూరి కనకయ్య
రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరమ్, 9440245771

# కాంగ్రెస్ ప్రభుత్వం 'ఉపా' చట్టాన్ని రద్దు చేయాలి

దశాబ్ద కాలం బిఆర్ఎస్ నిరంకుశ పాలన తర్వాత నేడు నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో పౌర హక్కులను ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతూ గతంలో ఊపా చట్టం పేరుతో ప్రాథమిక హక్కులను అణచివేస్తున్న ఊపా చట్టం క్రూరత్వాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాం. తెలంగాణలో ప్రజాస్వామిక ఉద్యమాలు ఆందోళనలు దేశానికే ముందు వరుసలో ఉంటాయి. అటువంటి తెలంగాణను నిశ్శబ్దం చేయడానికి బిజెపితో కలిసిన బిఆర్ఎస్ ప్రభుత్వం భావ ప్రకటన కూడా లేకుండా ప్రతీ ఆందోళను ఉక్కుపాదంతో అణచివేయడానికి ఊపా చట్టాన్ని ఉపయోగిస్తూ (ఉపయోగం అంటేనే దుర్వినియోగం) వస్తున్నది. అందులో భాగంగా తెలంగాణలోని వందలాది మంది ఊపా కేసులకు నిర్బంధాలకు గురి అయిన విశయాన్ని మీ దృష్టికి తీసుకువస్తూ ఊపా చట్టాన్ని రద్దు చేసి ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పౌరహక్కుల సంఘం తెలియజేస్తున్నది. గత ప్రభుత్వ పాలనలో 25కు పైగా ఎన్కౌంటర్లు, పదుల సంఖ్యలో లాకప్ హత్యలు జరిగిన విషయంలో ఖండించడానికి మాతోపాటు అనుకూలమైన చోట మీరు కూడా మాతో కలసి వచ్చిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాము. మీరు గత ప్రభుత్వం లాగా కాక చట్టబద్ధ పాలనపై దృష్టి పెట్టాలని పౌర ప్రజాస్వామిక హక్కులను రక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.




దేశంలో స్వాతంత్రానికి ముందు తరువాత, నేడు రాజకీయ పార్టీగా ఉన్న కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో దశాబ్ద కాలం తరువాత అధికారంలోకి వచ్చింది. 1967 ఉపా చట్టాన్ని ముందుకు తెచ్చి మళ్ళీ ఉనికిలోకి తెచ్చింది. ఈ చట్టం 1919లో బ్రిటిష్ వారు తెచ్చిన రౌలట్ చట్టం కన్నా చాలా దుర్మార్గమైనది. 1985లో వచ్చిన టాడా చట్టం, 2002లో వచ్చిన పోటా చట్టం యొక్క నిర్బంధ వారసత్వాలే ఉపా చట్టంలో కనిపిస్తాయి. ప్రజల ఆందోళనలను అణచివేసేందుకు ఆ ఆందోళనకు ఉగ్రవాదం అనే రూపం ఇచ్చి ఊపా చట్టాన్ని 2004 నుండి పూర్తి స్థాయిలో అమలు చేస్తూ వచ్చారు. ఈ చట్టానికి 2008, 2012, 2016 మరియు 2019లో సవరణలు చేసి ఇంకా కఠినతరం చేశారు. 2016 నుండి దేశవ్యాప్తంగా ఉపా కేసులు 7,243 మందిని అరెస్టు చేశారు. అందులో కేవలం 212 మందికే శిక్షపడింది అంతేకాకు 286 కేసుల్లో నిర్దోషులుగా విడుదలయ్యారు. 42 కేసులను కొట్టివేసింది. 2014 నుండి 2020 వరకు ఏడాదికి సుమారు 985 కేసులు నమోదు కాబడ్డాయి. ప్రభుత్వం నిర్వహిస్తున్న నేర నివేదికల ప్రకారమే 2014 నుండి 2020 వరకు 6,900 కేసులు నమోదు అయినట్లుగా ఉంది. గడిచిన ఈ ఏడేళ్ళ కాలంలో 2019లో 1226 కేసులు, 2018 లో 1,182 కేసులు నమోదు కాబడ్డాయి. ఈ మధ్యలో ఈ కేసులు అతి ఎక్కువగా నమోదు కూడా అయ్యాయి. 2020 వచ్చేసరికి 796 కేసులు నమోదయ్యాయి. ఈ కేసు ఒక్కరికన్నా ఎక్కువగానే పేర్లు నమోదు కాబడ్డాయి. 2018లో నమోదైన బీమా కొరొగావ్ ఊపా కుట్ర కేసు ఫాదర్ స్టాన్ స్వామిని వ్యవస్థీకృత హత్యకు గురి చేయగా అదే కేసులో ఆరోపితుడిగా ఉన్న వరవరరావును నాలుగేళ్ళపాటు జైలు నిర్బంధంలో ఇప్పుడు గృహ నిర్బంధంలో మొత్తం ఊపా నిర్బంధంలోనే జీవితాన్ని కొనసాగిస్తున్నాడు. 2013లో నమోదైన గడ్చిరోలి ఊపా కేసులో ప్రొ. సాయిబాబాతో పాటు ఐదుగురిని అరెస్టు చేసి అన్యాయమైన తీర్పుతో జీవితకాల శిక్ష అనుభవిస్తున్న సాయిబాబాతో పాటు పాండు నరోటెలను జైలు నిర్బంధంలో ఉండి పాండు నరేటో వ్యవస్థీకృత హత్యకు గురయ్యాడు. 2023లో ప్రొ. సాయిబాబా పై కేసును కొట్టివేస్తూ వెంటనే విడుదల చేయాలని తీర్పు వచ్చినప్పటికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరించి అతన్ని జైలు నిర్బంధంలోనే కొనసాగిస్తున్నారు. చివరికి ప్రొ. సాయిబాబా యొక్క జీవించే హక్కు ఊపా నిర్బంధం వల్ల ప్రమాదంలో ఉంది.

ఊపా, ఎన్ఐఎ దాడులతో "ప్రజాస్వామ్యం" వేటాడబడుతున్నది. ప్రాథమిక హక్కుల అణచివేతే ఊపా చట్టం అనేది జగమెరిగిన సత్యం. దానికి తోడు మన తెలుగు రాష్ట్రాల్లో గ్రేహౌండ్స్ లాగా చట్టవిరు రుద్ధమైన సంస్థగా ఊపా కేసుల దాడులకు ఎన్ఐఎ సహకరిస్తున్నది. ఊపా చట్టాన్ని ప్రారంభం నుండి ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు బలంగా వ్యతిరేకిస్తున్నప్పటికి ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. పట్టించుకోకపోగా, అఖిలభార భారత స్థాయిలో హక్కుల సంఘాలలో, ప్రజా సంఘాల్లో నాయకత్వం వహిస్తున్న వారిని అదే ఊపా నిర్బంధాలకు బలిచేస్తున్న సత సత్యాన్ని మనందరం చూస్తున్నాం. ఆ నిర్బంధంలో భాగంగా ఇప్పటికే ఫాదర్ స్టాన్ స్వామి, పాండు నరోటె, కంచెన్ తమ జీవించే హక్కును వ్యవస్థీకృత హత్య రూపంలో కోల్పోయారు. అయినప్పటికి ప్రతిపక్షాల దృష్టికి పౌరహ సంఘాలు తీసుకెళ్ళినప్పటికీ స్పందించడం లేదు. ప్రధానంగా బలమైన రాజకీయ పార్లమెంటరీ పార్టీలు ప్రభుత్వంతో రహక్కుల సమానంగా బాధ్యతపడాల్సిన ప్రతిపక్షాలు కూడా నిర్లక్ష్యం వహిస్తున్నాయి. దీనితో ప్రజల్లో ప్రజాస్వామ్యం పట్ల గౌరవం. విశ్వాసం సడలిపోతుంది. వ్యవస్థల నిర్వీర్యం ప్రజాస్వామ్య సంక్షోభానికి అధికార ప్రతిపక్ష పార్టీలే బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది.

భిన్నాభిప్రాయాలను అణచివేసేందుకు ప్రభుత్వాలు పదే పదే దేశద్రోహం, ఉపా చట్టాలను ఉపయోగిస్తున్నాయి. భిన్న ఆలోచనే నేరంగా చట్టబద్ధం చేస్తున్నాయి. విమర్శకులకు వ్యతిరేకంగా అణచివేసే సాధనాలుగా ఈ నల్లచట్టాలను వినియోగిస్తున్నారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వం మాన హక్కులను విచ్ఛిన్నం చేస్తున్నది. ఈ చట్టం పౌరులకు ప్రాథమిక హక్కులను పూర్తిగా ప్రమాదంలోకి నెట్టివేసాయి. ఈ చట్టం ప్రతిపక్షాల ఉనికికి ముప్పు కలిగించడం ద్వారా చివరికి ప్రతిపక్షం కూడా రాజీ పడే స్థితికి నెడతాయి. ప్రభుత్వం ఉద్యోగుల్ని, జర్నలిస్టులను తమ హక్కులను న్యాయం కోసం అడిగే పౌరులను ఉపా చట్టం ముసుగులో అరెస్టు చేస్తున్నది. ఈ ఉపా చట్టం 2019 సవరణలో నిరసన తెలిపే హక్కు తీవ్రప్రమాదంలో పడింది. ఉపా చట్టం 2018 నుండి ప్రముఖ ప్రజా మేధావులను మరియు మానవ హక్కుల కార్యకర్తలను సంవత్సరాల పాటు బెయిల్ రాకుండా నిర్బంధాలకు గురి చేస్తున్న పరిస్థితిని మనందరం చూస్తున్నాం. ఈ చట్టానికి అనుకూలంగా ఎన్ఐఎ దర్యాప్తు సంస్థ పని చేస్తుంది. మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీఆర్ పాలనలో ప్రారంభమైన గ్రేహ్యాండ్స్ బలగాలు ఎంత చట్టవిరుద్దమో అంతే చట్టవిరుద్ధంగా ఉపా, ఎన్ఐలు కేంద్ర ప్రభుత్వానికి భయపడుతున్నాయి. బెయిల్ పొందడంలో ఉపా యొక్క కఠినమైన నిబంధన కారణంగా వాళ్ళు 3-4 సంవత్సరాలుగా బెయిల్ రాకుండా జైళ్ళోనే మగ్గుతున్నారు. తెలంగాణ సమాజం, మేధావులు, బుద్ధి జీవులు ప్రాథమిక హక్కులను అణచివేస్తున్న ఊపా చట్టాన్ని రద్దు చేయాలని భావ ప్రకటన హక్కును కాపాడాలని నూతన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నారు. ఇందులో భాగంగానే ఊపా చట్టం రద్దు చేయాలని ఆ కేసులో ఇప్పటికే బంధీలుగా ఉన్న కవి వరవరరావును ప్రొ. సాయిబాబాను అడ్వకేట్ పద్మ, దేవేంద్రలను, కులనిర్మూలన పోరాట సమితి. ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు దుడ్డు ప్రభాకర్ను వెంటనే విడుదల చేయాలని పౌరహక్కుల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది.

ఎన్. నారాయణ రావు
ప్రధాన కార్యదర్శి, పౌర హక్కుల సంఘం

## సుభాషితాలు..! సూర్య కిరణాలు..!!

ప్రేమ...త్యాగం..!!
అందాలు చిందే...
ఆమె అధరాలు మధురం
కాళ్ళకు బంధాలు వేసే...
ఆ కన్నె వలపే మధురం
ప్రాణాలను సైతం త్యాగంచేసే...
ఆ ప్రేమెంతో మధురం...

అన్న పోలన్న సుభాషితం..!
విన్న మీకు శుభోదయం...!!

ప్రేమకు అర్థం...
తెలియదన్నవాడు బచ్చేరా
ప్రేమించిన పిల్లను...
పెళ్ళాడితే అచ్చేరా
లక్షల కాశపడి మోసం చేస్తే...
వాడికి డబ్బుపిచ్చేరా...

అన్న పోలన్న సుభాషితం..!
విన్న మీకు శుభోదయం...!!

అక్రమ సంబంధాలు..?

బాయ్ ఫ్రెండ్స్ తో సిగ్గిడిసి...
బరితెగించి తిరిగినా
కన్నవాళ్ళ కళ్ళుగప్పి...
కాలు జారినా...కలచెదరినా
బ్రతుకు చితికేనమ్మా...
ఓ బంగారు చెల్లెమ్మా...

అన్న పోలన్న సుభాషితం..!
విన్న మీకు శుభోదయం...!!

కళ్ళు పొరలు కమ్మితే...
ముందు జీవితం ముక్కలేరా

అక్రమసంబంధాల్లో మునిగితేలే
ఓ నక్కల్లారా...గజ్జికుక్కల్లారా...
వావివరసలు లేని మీ కన్నా
ఆ వరహాలే నయం గదరా...

అన్న పోలన్న సుభాషితం..!
విన్న మీకు శుభోదయం...!!

"కవి రత్న"
"సహస్ర కవి భూషణ్"
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్
చరవాణి...9110784502

# వ్యవస్థీకృత నేరాలపై దృష్టి సారించాలి

## తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్

**వనపర్తి బ్యూరో నవంబర్ 05 (జనంసాక్షి)**

వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్ధవంతమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ డిజిపి పోలీసు అధికారులకు సూచించారు. మంగళవారం డిజిపి కార్యాలయం నుండి పోలీస్ ఉన్నతాధికారులు, పోలీసుకమిషనర్లు, జిల్లా ఎస్పీలతో నెలవారి దృశ్య నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో నేరాల నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగులో ఉన్న కేసుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వనపర్తి జిల్లాలో కేసుల పరిష్కారానికి అధికారులు చూపిస్తున్న చొరవ, నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను డిజిపికి జిల్లా అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్ వివరించారు.ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసుశాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెరిగిపోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణ కోసం అన్ని రకాల




చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళ్లడం ద్వారా తెలంగాణ పోలీసుల గౌరవం మరింత ఇనుమడించేలా పని చేయాలని సూచించారు. ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసి టీవీల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్‌లో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా అన్ని జిల్లాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. నేరం చేసే వాడికి శిక్ష పడాలి, నేరం చేయని వారికి రక్షణగా ఉండాలనే లక్ష్యంతో సాంకేతికపరమైన సంస్కరణలు తీసుకురావాలని, తద్వారా మంచి ఫలితాలు, సమర్ధ సేవలు ప్రజలకు అందాలన్న సంకల్పం పోలీసుశాఖ లక్ష్యంగా పనిచేయాలని అన్నారు అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. పోక్సో కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం, అన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు, ప్రజలను సమన్వయం చేస్తూ వాటిని అధిగమించేలా ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పోలీసుశాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫంక్షనల్ వర్టికల్ అమలుపై క్షేత్రస్థాయిలో దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని అధికారులకు డిజిపి ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ, రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి ఎస్సై, రవి ప్రకాష్, డీసీఆర్బీ కానిస్టేబుల్ ఈశ్వర్, ఐటీ కోరు సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మరణాల సంఖ్య తగ్గించాలి




## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

జిల్లాలో మాతృ మరణాల సంఖ్యను తగ్గించేందుకు వైద్య పరంగా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వైద్యాధికారులకు సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మాతృ మరణాల సమీక్ష సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడారు.జిల్లా వైద్యశాఖ అధికారిని, ప్రోగ్రాం అధికారి, సూపరింటిండెంట్లు, గైనకాలజిస్టులు సమన్వయ సమావేశం నిర్వహించుకుని జిల్లాలో మాతృ మరణాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎంసి చెకప్ సమయంలో ఏమైనా ఆరోగ్య సమస్యలు గమనిస్తారా ?లేదా? అని ఏఎన్ఎం లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ప్రతి గర్భిణీకి వైద్య సలహాలలో ఏఏ విషయాలు చెబుతారని ఆశా కార్యకర్తలను ప్రశ్నించారు. గర్భిణీ సమయంలో వచ్చే ప్రమాద సంకేతాల గురించి వైద్యాధికారులు ఏఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలకు వివరంగా తెలియజేసి వారి ద్వారా గర్భిణీలకు సలహాలు సూచనలు ఇప్పించాలని ఆమె తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో ఉండే గైనకాలజిస్టులు ఎన్సీపీ కార్డులో గర్భిణీలను పరీక్షించేటప్పుడు పూర్తి వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లాలో మాతృ మరణాలు చోటుచేసుకున్న వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్ వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో పాటు బాధిత కుటుంబ సభ్యులతో కలెక్టర్ సమీక్ష జరిపారు. సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శైలజ, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వై. మల్లికార్జున్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డాక్టర్ నరసింహారావు సగరి, క్యాతన్ తిరుపతి, భవానీ, శ్రీలత, ఏం. పీహెచ్ఈఓ గోవిందరాజు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# నూతన డ్రైనేజీ లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం

## కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి

**ఎల్బీనగర్ నవంబర్ 5 (జనంసాక్షి)**

గడ్డి అన్నారం డివిజన్‌లోని శ్రీకృష్ణ నగర్, శ్రీనగర్ కాలనీ వద్ద తర్చు డ్రైనేజీ సమస్యతో కాలనీ వాసులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని స్థానిక కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి జలమండలి సిబ్బందితో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కాలనీలోని డ్రైనేజీ సమస్యను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ పొంగి పొర్లి రోడ్డుపై పారుతోందని, దీంతో కాలనీ వాసులు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్నారు. వెంటనే నూతన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరారు. స్పందించిన కార్పొరేటర్ నూతన డ్రైనేజీ లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రజిత, సిబ్బంది ప్రశాంత్, నర్సింగ్, నరేష్ మరియు బీజేపీ కార్యకర్తలు సాయి, టీంకు, గిరీష్ తదితరులు పాల్గొన్నారు..

# సమగ్ర సర్వేకు ప్రజలంతా సహకరించాలి

## చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు



**చేవెళ్ల,నవంబర్ 05 (జనంసాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేకు ప్రజలంతా సహకరించాలని ఎంపీడీవో హిమబిందు అన్నారు. మంగళవారం చేవెళ్ల ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనెల 6 నుంచి 30వ తేదీ వరకు సమగ్ర సర్వే చేపట్టనున్నట్లు, 6తేదీ నుంచి 8వ తేదీ వరకు మండలంలోని ప్రతి ఇంటికి స్టిక్కర్ల అంటించి లిస్టు తయారు చేయడం జరుగుతుందన్నారు. లిస్ట్ పూర్తి చేసిన తర్వాత 9వ తేదీ నుంచి సర్వే చేపడతామని తెలిపారు. మండలంలో 146 బ్లాక్‌లు ఉన్నాయని తెలిపారు. 150 ఇండ్లకు ఒక ఎన్యూమరేటర్ నియమించడం జరుగుతుందన్నారు. 9 తేదీ నుంచి 18 తేదీ వరకు సర్వే పూర్తి చేస్తామని, తొమ్మిది రోజులపాటు డేటా ఎంట్రీ జరుగుతుందన్నారు. చేవెళ్ల మండలంలో సమగ్ర సర్వేలో 155 మంది ఎన్యూమరేటర్, 17 మంది సూపర్వైజర్లు, మొత్తం 172 మంది ఉద్యోగులచే సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో ప్రాథమిక పాఠశాల ఎస్జిటి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, వివోలు సర్వే పాల్గొంటారని, 75 ప్రశ్నలతో సర్వే ఉంటుందని తెలిపారు. ప్రతి ఇంటికి 30 నుంచి 40 నిమిషాల సమయం పడుతుందని తెలిపారు. ప్రజలు సమాధానం చెప్పడం ద్వారా ప్రభుత్వ పథకాలకు సంబంధం లేకుండా ఈ సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. జనాభాను లెక్కించడం కోసమే ఈ సర్వే ఉంటుందని, ప్రజలందరూ సర్వేకు సహకరించి అన్ని ప్రశ్నలకు సమాధానం తెలుపలన్నారు. గ్రామాలలో ఏ కుటుంబం కూడా మిస్ కావడానికి వీలులేదన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లిలో ప్రభుత్వం అధికారికంగా సర్వేను ప్రారంభిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో సూపరింటేండ్ రవీందర్ తదితరులు ఉన్నారు.

# మెదక్ జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ బ్యూరో నవంబర్ 5 (జనం సాక్షి):**

ప్రభుత్వం సూచించిన నిర్దేశాలకు అనుగుణంగా ఆశా కార్యకర్తల నుండి వైద్యాధికారుల వరకు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించి జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు సూచించారు. జిల్లాలోని నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మమును పాటించి సమయభావనతో పని చేయాలని తెలిపినారు. సాధారణంగా ప్రజలు మన సేవలపై ఆధారపడి ఉంటారు కాబట్టి వారిని నిర్లక్ష్యం చేయకుండా సేవలందిస్తూ ,ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ, వారిని ఆరోగ్యపరంగా, ఆర్థికపరంగా, మానసికపరంగా ఎలాంటి సమస్య లేకుండా కృషి చేయాలని అన్నారు. అనంతరం ఆశా కార్యకారులతో ఫోటో జిల్లా కలెక్టర్ సెక్షన్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్ నవంబర్ 5 (జనం సాక్షి)**

వక్ఫ్ బోర్డు పేరుతో కుత్బుల్లాపూర్‌లోని పలు ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేయడం తగదని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. మంగళవారం పద్మా నగర్ ఫేస్ టు, గణేష్ నగర్ సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేపి వివేకానంద ను కలిసి తమ ప్రాంతంలో రిజిస్ట్రేషన్ లను నిలిపివేయడంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా పద్మనగర్ ఫేస్ 2లో వక్ఫ్ బోర్డు పేరుతో అపార్ట్మెంట్ల రిజిస్ట్రేషన్‌లను ఆపివేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా తక్షణమే రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ప్రారంభించారని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తిరెడ్డి, గణేష్ నగర్ సంక్షేమ సంఘం సభ్యులు దుర్గారావు, పద్మా నగర్ ఫేస్ టు నాయకులు సతీష్ రెడ్డి, సత్యం, ఓబుల్ రెడ్డి, అప్పారావు, రామారావు, సత్యనారాయణ, ప్రసాద్, వెంకట్రావు, ప్రకాష్, రంగారావు, రాజేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకు కళ్యాణ్ లక్ష్మి భరోసా



## ఎమ్మెల్యే పట్లోల డాక్టర్ సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ నవంబర్ 5 (జనం సాక్షి)**

పేదింటి ఆడపడుచులకు ఎంతో భరోసా అని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోల డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. నిరుపేద ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ కంగ్టి మండలానికి 14, మానూర్ మండలం 11 నగాల్ గిద్ద మండలం 54, ముఖ్యమంత్రి సహాయనిధి 16 చెక్కులను నారాయణఖేడ్ నివాసంలో ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అందిస్తామన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో పార్టీతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి ప్రతి పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, రమేష్ చౌహన్, న్యాయవాది కేస్వార్ సంజీవ్, వినోద్ పాటిల్,గుండె రావు పాటిల్, ప్రభాకర్ రెడ్డి, ఆనీల్ పాటిల్ తాజా మాజీ సర్పంచ్లు, అంజి రెడ్డి, దొండేరావు పాటిల్, పండరి నాథ్ మాజీ ఎంపీటీసీలు, యాదవ్ రెడ్డి, జ్ఞానేశ్వర్ పాటిల్, పల్లవి పరశురాం, మోహన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కే.అఖిలేష్ రెడ్డి, ఆకాశ్ రావు పాటిల్, కురుమ రాజు, సంతోష్ కుమార్, బి.హనుమంతు, కూర్తే శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలి



- సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి
- నాగపురి, పెద్దరాజు పేటలో వద్ద కొనుగోలు కేంద్రాల సందర్శన

**చేర్యాల నవంబర్ 05 (జనంసాక్షి):**

రైతులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాలలో చివరి గింజ వరకు విజయవంతంగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. మంగళవారం చేర్యాల మండలంలోని నాగపురి, పెద్దరాజు పేట గ్రామాల వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆకస్మికంగా సందర్శించారు. కోనుగోలు కేంద్రాలలో రైతులతో మాట్లాడారు. అకాల వర్షాల బారిన పడకుండా పంటను కోసిన తర్వాత సెంటర్లలో నానకుండా టార్పాలిన్ కవర్లు, రైతులు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం తేమశాతం రాగానే వెంటనే లారీలలో ఎక్కించాలని కలెక్టర్ ను రైతులు విజ్ఞప్తి చేశారు. సన్న రకాల వరి ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించినందున సన్నవరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రత్యేక సెంటర్లు, దింపుకునేందుకు ప్రత్యేక మిల్లులను ఎంపిక చేసుకోవాలని అధికారులు సూచించారు. అన్ని సెంటర్లలో సరిపడినన్ని గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, తేమశాతం కొలిచే యంత్రాలు, వరి తాలు తీసే యంత్రాలు, బరువు తూకే యంత్రాలు ప్రతిది సరిపడా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. కేంద్ర ఇంచార్జి అధికారులతో మాట్లాడారు. ఈ ఐకెపీలో లోడ్ చేస్తున్న వరిధాన్యాన్ని జగదేవ్ పూర్ మండలకేంద్రంలోని పవనసుత మిల్లులో దిగుమతి చేస్తున్నట్లు కలెక్టర్ కు తెలిపారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం టాబ్ ఎంట్రీ, రికార్డులను పెద్దమొత్తంలో వరి ధాన్యానికి సరిపడినంత ప్రదేశాన్ని కూడా ఎంపిక చేసుకోవాలని, హమాలీలు ఎల్లప్పుడూ కొనుగోలు కేంద్రాల్లో ఉండి ధాన్యాన్ని వెంట వెంటనే లోడ్ చేయాలన్నారు. రైతులకు ధాన్యాన్ని కొనుగోలు చేసిన వారంలోపే తప్పనిసరిగా డబ్బులు ఖాతాల్లో జమవుతుందని తెలియజేశారు. వరి కోనుగోలు కేంద్రాల్లోని నేరుగా ధాన్యాన్ని ఆరబెట్టడం వల్ల ఎక్కువ సమయం పడుతుందని, వ్యవసాయ క్షేత్రాలలో ఆరబెట్టి తీసుకొస్తే వెంటనే కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని సూచించారు. కలెక్టర్ వెంట పిడి డిఆర్డిఏ జయదేవ్ ఆర్య, సివిల్ సప్లై డిఎం ప్రవీణ్, సివిల్ సప్లై ఆఫీసర్ తనూజ, అడిషనల్ డిఆర్డిఏ బాలకిషన్, ఏపిఎంలు, ఆయా కేంద్రాల ఇంచార్జులు, బీఓఎ, సిసిలు తదితరులు ఉన్నారు.



# ఆడపిల్లలకు అన్యాయం జరిగనివ్వను

## ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

**మెదక్ బ్యూరో, నవంబర్ 5 (జనంసాక్షి):**

ఆడపిల్లలకు అన్యాయం జరిగనిచ్చే ప్రసక్తే లేదని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం మెదక్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినిపై జరిగిన దాడిని ఆయన ఖండించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు రాస్తా రోకో చేస్తున్న తరుణంలో ఎమ్మెల్యే వారికి భరోసాను కల్పించారు. ఆయన వెంట పిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత్రావు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుల ఆదర్శం

## సొంత డబ్బులతో రోడ్డు బాగు చేసిన యువత

**కొండాపూర్ నవంబర్:5( జనం సాక్షి)**

ప్రజా ప్రతినిధులు, అధికారులు రోడ్డు చెడిపోయినప్పటికీ పట్టించుకోకపోవడంతో స్నేహితులు సొంత డబ్బుతో రోడ్డును బాగు చేసి ఆదర్శంగా నిలిచారు. సంగారెడ్డి జిల్లాకొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామం నుండి సదాశివపేట్ వెళ్లే రోడ్డును బాగుచేశారు. గుంతల రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రజలు నరకయాతన పడుతుండడం చూసిన యువకులు తొంట సురేష్, అతని స్నేహితులు కలిసి సొంత 10 కిలోమీటర్లు రోడ్డును రూ. 6 లక్షలు జమచేసి రోడ్డు పక్కన ఉన్నటువంటి పొదలను గుంతలను పూర్చి ట్రాక్టర్ల ద్వారా మట్టి పోసి రోడ్డు బాగు చేశారు. తోంట సురేష్, స్నేహితులు, వసీం,రియాజ్, తదితరులు కలిసి తమ గ్రామానికి రోడ్డు బాగు చేయించి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని స్థానిక ప్రజలు ప్రశంసిస్తున్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు విస్తృత ఏర్పాట్లు

- ఈనెల 6 నుండి సర్వే నిర్వహణ, ఇండ్ల జాబితా తయారీ
- ప్రజలు తగిన సమాచారం అందించి సర్వేకు సహకరించాలి
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 05 (జనంసాక్షి):**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించటానికి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపటి నుండి నిర్వహించే కుటుంబ సమగ్ర సర్వే లో ప్రజలు, తమ కుటుంబంలోని స్థితిగతులకు సంబంధించి అన్ని వివరాలను సక్రమంగా ఇవ్వాలని, ఇంటికి వచ్చే ఎన్యూమినేటర్లకు సరైన సమాచారం ఇవ్వాలని తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ, సమగ్ర సర్వేకు రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, అందరూ సహకరించాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వేకు సంబంధించిన సమాచార సేకరణలో గ్రామస్థాయిలోని వార్డు నుండి మొదలు కోని కేటాయించిన బ్లాక్ స్థాయి వరకు ప్రతి కుటుంబంలోని వివరాలను సక్రమంగా సేకరించాలని ఆయన అన్నారు. సమాచారం నమోదు చేసుకోని ఎన్యూమినేటర్లు అత్యంత జాగ్రత్తగా వివరాలు సేకరించి, వారికి ఇచ్చిన ఫార్మట్‌లో నమోదు చేయాలని, సర్వే నిర్వహణలో ఏదైన సందేహాలు తలెత్తినట్లు అయితే వెంటనే పరిష్కరించుకొనే దశలో ముందుకెళ్ళాలని అన్నారు. బుధవారం నుండి మూడు రోజుల పాటు ఆయా బ్లాకులలో ఉన్న ఇండ్ల వివరాల జాబితాను ఇన్యూమినేటర్లు సేకరిస్తారని తదుపరి 15 రోజుల పాటు ప్రతి ఇంటికి వెళ్ళి ఇచ్చిన ఫార్మట్ ప్రకారంగా కుటుంబంలోని వారి వివరాలను సేకరించడం జరుగుతుందని, అనంతరం సర్వే నిర్వహించిన పిదప ఇంటికి స్టిక్టర్‌ను అతికించడం జరుగుతుందని ఆయన తెలపారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా ఛీఫ్ ప్లానింగ్ అధికారి సౌమ్య, జిల్లా పౌర సంభందాల అధికారి పిసి వెంకటేశం,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో మహిళల రక్షణకు బాధ్యత ఎవరిది?

## రాష్ట్రంలో హెూం మంత్రి లేకపోవడం సిగ్గుచేటు

## ఏబీవీపీ పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



రాష్ట్రంలో మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న దాడులకు నిరసనగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో మంగళవారం పాలమూరు జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ పాలమూరు మహిళ కన్వీనర్ అక్షయ మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు మహిళలపై దాడులు పెరుగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. పాలమూరులో పది రోజుల క్రితం ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ముందు ఒక మహిళపై ఇద్దరు దుండగులు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలోనే దాడి చేశారని, ఆ దాడిని మరవకముందే ముక్కుపచ్చలారని మూడేళ్ల చిన్నారిపై పిస్తా హౌస్‌లో పనిచేసే వ్యక్తి దాడి చేయడంతో మొత్తం పాలమూరు ఒక్కసారిగా ఉలిక్కిపడిందన్నారు. నిందితున్ని పోలీసులు వెంటనే అరెస్టు చేసినప్పటికీ అతని మానసిక పరిస్థితి సరిగా లేదని పోలీసులు నిర్ధారించడం బాధాకరమన్నారు. మహిళలపై పాలమూరుతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న దాడులను ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాష్ట్రంలో మహిళలపై వరుస దాడులు జరుగుతున్నా వాటిపై వెంటనే చర్యలు తీసుకోవడానికి హెూం శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. మహిళలపై, చిన్నారులపై రాష్ట్రంలో జరుగుతున్న దాడులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని అక్షయ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి బదిగే శివప్రసాద్, జోనల్ ఇన్చార్జిలు శివ సాగర్, వరుణ్, సిద్దు, జయంత్, కళ్యాణి, వంశీ, హేమ, అక్షయ, నికిత, సాయి, అనుదీప్, కళ్యాణి, వేణు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
06 నవంబర్ 2024



## ఎన్యుమరెటర్ బ్లాక్ వారీగా కుటుంబాల జాబితా రూపొందించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో నవంబర్ 05 (జనంసాక్షి)**

నవంబర్ 6 నుండి ఎన్యుమరెటర్ బ్లాక్ వారీగా కుటుంబాల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సాయంత్రం వరకు ప్రతి ఎన్యుమరేటర్ కు ఉత్తర్వు కాపీ అందాలని, ఇంకా ఎవరైనా శిక్షణ పొందని ఎన్యుమరెటర్లు ఉంటే తక్షణమే శిక్షణ ఇవ్వాలని జిల్లా ప్రణాళిక అధికారిని ఆదేశించారు.నవంబర్ 9 నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం కానున్నందున నవంబర్ 6 నుri 8వ తేది లోపు బ్లాక్‌లలో కుటుంబాల జాబితా సిద్ధం చేసి ప్రతి ఇంటి పై సమాచార స్టిక్కర్ ను అతికించాలని సూచించారు.ప్రతి ఎన్యుమరేటర్‌కు వారు సర్వే చేయాల్సిన ఎన్యుమరేటర్ బ్లాక్ పరిధిని చూపించాల్సిన బాధ్యత గ్రామీణ ప్రాంతంలో అయితే పంచాయతీ సెక్రెటరీ, మున్సిపాలిటీలలో అయితే వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, జవాన్‌లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. సర్వేకు అవసరమైన మెటీరియల్ వెంటనే అందరూ ఎన్యుమరెటర్లకు అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, సిపిఓ భూపాల్ రెడ్డి, ఏవో కలెక్టరేట్ భాను ప్రకాష్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, తహసిల్దార్ కిషన్, తదితరులు పాల్గొన్నారు

# డిసెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలా..!

- మంత్రి ప్రకటనతో జోరందుకున్న లాబీయింగ్
- ముగ్గురు పిల్లల నిబంధన తొలగింపుతో పెరిగిన పోటీ

**వనపర్తి,నవంబర్05(జనంసాక్షి)**

డిసెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మూడు రోజుల క్రితం ప్రకటన చేశారు. దీంతో సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు పోటీ చేయాలనుకున్న ఆశావహులు ఆయా పార్టీల అసెంబ్లీ నియోజక వర్గాల ఎమ్మెల్యేలు ఇన్ చార్జీలతో పోటాపోటీగా లాబీయింగ్ చేస్తున్నారు. దీంతో గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం కొనసాగుతున్నది అయితే గత ఫిబ్రవరి నుంచి ఊరిస్తూ వస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు డిసెంబర్‌లో ఎలా జరుగుతాయన్న చర్చ గ్రామాల్లో జరుగుతోంది.గ్రామ పంచాయతీ ఎన్నికలు వీలైనంత తొందరలో నిర్వహించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తున్నది. వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఉన్న 255 గ్రామ పంచాయతీలుండగా అందులో గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన 79 గిరిజన తండాలు గ్రామ కొత్త పంచాయతీలు ఉన్నాయి. 2789 వార్డులకు ఎన్నికల ఏర్పాట్లు ప్రారంభించే యోచనలో అధికారులు ఉన్నారు. బీసీ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. గ్రామాల్లో మొదలైన సందడి నెలకొంది.పోటీ చేయాలనుకున్న వారు మద్దతు దారులను కూడగట్టడంలో తలమునకలయ్యారు.



### ఫిబ్రవరి 2 నుంచి స్పెషల్ ఆఫీసర్ల పాలన

గ్రామ పంచాయతీ పాలక వర్గాల పదవీ కాలం 2024 ఫిబ్రవరి 1వ తేదీతో ముగిసింది. పంచాయతీ ఎన్నికలు సకాలంలో నిర్వహించాల్సి ఉన్నా లోక్‌సభ ఎన్నికలు రావడంతో వాయిదా పడ్డాయి.దీంతో ప్రభుత్వం ఫిబ్రవరి 2 నుంచి స్పెషల్ ఆఫీసర్లను నియమించి పాలన కొనసాగిస్తోంది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తుందని అనుకున్నారు. కాని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు సకాలంలో అమలు చేయక పోవడం వల్ల ఓటర్లలో వ్యతిరేకత ఏర్పడితే స్థానిక సంస్థల్లో నష్టం జరుగుతుందన్న భయంతోనే ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేస్తున్నదన్న విమర్శలు వినిపిస్తున్నాయి .

### కులగణన పూర్తి కావాల్సిందే

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆ వర్గాలు చేసిన ఆందోళనలకు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం కులగణన ప్రారంభించింది. 60 రోజుల్లో నివేదికలో ఇవ్వాలని ప్రభుత్వం జారీ చేసిన జీఓలో పేర్కొంది.అంటే డిసెంబర్ చివరి వరకు రిపోర్టు రావాల్సి ఉన్నది .కాని మంత్రి పొంగులేటి డిసెంబర్ లోనే ఎన్నికలు జరుపుతామని పేర్కొనడం ప్రశ్నార్థకంగా మారింది. కులగణన, బీసీ కమీషన్ నివేదికలు, జనాభా ప్రాతిపదికన బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ పూర్తి కావడానికి కనీసం రెండు నెలలకు పైగా సమయం పడుతుందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. రాజకీయ లబ్ది కోసమే మంత్రి ఆ ప్రకటన చేశారని అంటున్నారు.

### ముగ్గురు పిల్లల నిబంధన తొలగింపు

గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ లాంటి స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థికి ముగ్గురు బిడ్డలు ఉంటే అనర్హులు అవుతారనే ప్రధానమైన నిబంధన ఉండేది. కానీ సర్పంచ్‌గా పోటీ చేసే ఆశావాహుల నుంచి వినతులు పెద్ద ఎత్తున రావడంతో నిబంధనను ప్రభుత్వం తొలగించింది . ఇదివరకు సర్పంచ్‌గా పోటీ చేయాలి అంటే ఇద్దరు పిల్లలు మించి ఉండకూడదనే నిబంధన ఉండేది. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ నిబంధనను తొలగిస్తూ ముగ్గురు లేదా ఆపై ఎంతమంది పిల్లలున్నా కూడా సర్పంచ్ ఎన్నికల్లో పోటీకి అర్హులు అవుతారని నిర్ణయించడంతో ముగ్గురు పిల్లలు ఉండి సర్పంచ్‌గా పోటీ చేయాలి అనే వారికి ఊరట కలిగింది.

### కాంగ్రెస్‌లో పెరుగుతున్న ఆశావహుల సంఖ్య

ప్రభుత్వం మారడంతో అధికారంలో ఉన్నందున గెలుపు సులభం అవుతుందన్న నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది.గ్రామాల్లో తాజా మాజీ సర్పంచ్‌లతో పాటు గత ఎన్నికల్లో ఓడిపోయిన వారు సర్పంచ్ పదవిని దక్కించుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, బాగా డబ్బులున్న వాళ్ళు సర్పంచ్ కావాలన్న పట్టుదలతో ఉన్నారు. తమకు సర్పంచ్‌గా పోటీ చేసే అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యేలను కోరుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కులాల ప్రభావం అధికంగా ఉండే అవకాశాలు మెండుగా ఉంటాయి. అందుకే సర్పంచులుగా పోటీ చేయాలని భావిస్తున్న ఆశావహులు ఇప్పటి నుంచే తమ వారిని తీసుకెళ్ళి ఎమ్మెల్యేలతో పాటు మండల, జిల్లా స్థాయి నాయకులను ప్రభావితం చేస్తున్నారు. సర్పంచ్ పదవి దక్కించుకోవడానికి ఎంత ఖర్చయినా వెనుకాడేది లేదని తేల్చి చెబుతున్నారు. అధినాయకులకు నమ్మకం కలిగించే యత్నాలు ముమ్మరంగా సాగుతుండడం గమనార్హం.

## దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దు

- కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 5(జనంసాక్షి)**

రైతులు ఆరుగాలం శ్రమించి తాము పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం అందోల్ మండలం ,డాకూర్ ,నాదులాపూర్ లలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - ఐకెపి ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, నాదులాపూర్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సరైన తేమ శాతం ఉన్న ధాన్యాన్ని తూకం వేయాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంట వెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. మధ్యాన్నం భోజన పథకాన్ని పరిశీలించారు. ఆహారంలో పోషకవిలువలను పరిగణంలోకి తీసుకోవాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి జ్యోతి, అదనపు పిడిడిఆర్‌డిఓ జంగారెడ్డి పాల్గొన్నారు.



## చెరువులు..పర్యాటక కేంద్రాలు

### 28.36 కోట్ల రూపాయలతో పటాన్చెరు సాకీ, తిమ్మక్క చెరువు అభివృద్ధి, సుందరీకరణ

### పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు నవంబర్ 5(జనంసాక్షి)**

పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు, తిమ్మక్క చెరువు, ముత్తంగి గ్రామ పరిధిలోని ఎన్నం చెరువులను 28.36 కోట్ల రూపాయలతో పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ చెరువుల విభాగం ఉన్నతాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి తిమ్మక్క చెరువు, సాకి చెరువు, ఎన్నం చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు డివిజన్ పరిధిలో చెరువులను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో డివిజన్ పరిధిలోని ప్రధాన చెరువులైన తిమ్మక్క చెరువు ను ఏపిఆర్ గ్రూప్ సౌజన్యంతో 3.46 కోట్ల రూపాయలతో, సాకి చెరువును ఇంకార్ గ్రూప్ సౌజన్యంతో 8 కోట్ల రూపాయలతో, ముత్తంగి ఎన్నం చెరువును హెచ్ఎండిఏ ద్వారా ఆరు కోట్ల 90 లక్షల రూపాయలతో అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు.. సాకి చెరువు కట్టపైన జిహెచ్ఎంసి చెరువుల విభాగం ద్వారా 10 కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. ప్రతి చెరువు కట్ట పైన సెంట్రల్ లైటింగ్ సిస్టం, గ్రీనరీ, వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆడుకునేందుకు పార్క్, తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అతి త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, హెచ్ఎండిఏ చెరువుల విభాగం డిఈ రామారావు, జిహెచ్ఎంసి చెరువుల విభాగం డిఈ నళిని, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.





## ఆడబిడ్డలకు అండగా కల్యాణ లక్ష్మి పథకం

### ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి

**కంగ్టి, నవంబర్ 5(జనం సాక్షి)**

ఆడబిడ్డలకు అండగా కల్యాణ లక్ష్మి పథకం కొనసాగుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంగ్టి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని రాష్ట్రంలోని పేద బడుగు బల హీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందిం చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లికి భారం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే పథ కాలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకు ంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లవి పరశురాం, మాజీ ఎంపీపీ మాధవరావు, శివాజీ రావు, కుర్తె శ్రీనివాస రెడ్డి, జ్ఞానేశ్వర్, కాలే రాజు, దేవిదాష్ పాల్గొన్నారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ లక్ష్యం

### ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి):**

మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ, మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసు లను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, గృహహింసకు గురైన ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్ల దగ్గర, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు గురైనా, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా సంప్రదించలేని వారు 8712670398 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు



## రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టును ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**కృష్ణ, నవంబర్ 05 (జనంసాక్షి)**

కృష్ణ మండల పరిధిలోని గుడేబల్లూరు గ్రామ సమీపంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధరతో పాటు 500 బోనస్ పొందేందుకు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. తేమశాతం ఎక్కువగా లేకుంటే వెంటనే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రైతులు ధాన్యం అమ్మిన డబ్బులు వారి ఖాతాలో రెండు రోజుల్లో జమ అయ్యేందుకు పట్టాదారు పాస్ పుస్తకం ,ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాఫీలు, కొనుగోలు కేంద్రాల్లోనే అందజేస్తే రెండు రోజుల్లోనే వారి అకౌంట్లో నిధులు జమ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్ర సరిహద్దున ఉన్న చెక్ పోస్టును పరిశీలించారు. కర్ణాటక వరి ధాన్యం సరిహద్దు దాటకుండా కట్టడికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ తనిఖిలో జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, మండల రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అధికారులు, ఎంపీడీవో జానయ్య, పోలీస్ సిబ్బందిలు, మండల వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు, పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మక్తల్ నవంబర్ 05 (జనంసాక్షి)**

నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళ వారం మక్తల్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోళ్ల ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. ఊట్కూ రు మండలం తిప్రాస్ పల్లి వద్ద గల పత్తి మిల్లులో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి పత్తి కొనుగోళ్లను పరిశీలించారు. పత్తి లోడ్‌తో వచ్చే వాహ నాల గేట్ ఎంట్రీతో మొదలుకొని పత్తి తేమ శాతం పరిశీలన, పత్తి తుకాలు, రైతు వేలిముద్రతో కూడిన ఆధార్ అనుసంధానం, ఓటిపీ విధానాన్ని ఆమె కంప్యూటర్‌లో క్షుణ్ణం గా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, మార్కెట్ కార్యదర్శి భారతి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటి జాబితా సిద్ధం చేయాలి



### కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ బ్యూరో, నవంబర్ 5 (జనంసాక్షి):**

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు 6, 7,8 తేదీల్లో ఇండ్ల జాభితా (హౌస్ లిస్టింగ్) తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం నుండి హౌస్ లిస్టింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం మండ ల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, సూపర్ వైజర్లుతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6, 7,8 తేదీల్లో గ్రామ, మున్సిపాలిటీలో ఇంటింటి జాభితా ప్రారంభం చేయాలని తెలిపారు. రెండు రోజుల్లో ఇంటింటి జాభితా గణనలో ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని, సర్వే పూర్తి అయిన తదుపరి మార్కర్ పెన్‌తో తేదీ వేయాలని సూచిం చారు. 8వ తేదీ నుండి సమగ్ర కుటుంబ సర్వే ప్రారం భం కావాలని తెలిపారు. ఈ ప్రక్రియ 15రోజుల్లో పూర్తి చేయుటకు పభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో 21 మండలాలు, 2, లక్షల 13,950 ఇండ్లు సర్వే నిర్వహణకు 1571 ఎన్యూ మరేషన్ బ్లాకులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సర్వే నిర్వహణకు గ్రామీణ ప్రాంతాల్లో 1468 మంది, పట్టణ ప్రాంతంలో 256 మందితో కలిపి మొత్తం 1724 మంది ఎన్యూమరేటర్లును నియమించామని, తెలిపారు. పర్యవేక్షణకు గ్రామీణ ప్రాంతాలకు 160 మంది, పట్టణ ప్రాంతానికి 26 మంది, మొత్తం 186 మందిని నియమించినట్లు తెలిపారు. సర్వే పూర్తయిన ప్రతీ ఇంటికి అంటించిన స్టిక్కర్‌లో చెరిగిపోకుండా మార్కర్ పెన్‌తో తేదీలు వేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహణకు జిల్లాలో ఇండ్లను గుర్తించి సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో జిల్లాలోని అన్ని ఇళ్లను సర్వే చేయనున్నట్లు తెలిపారు. ఏ రోజుకారోజు వివరాలను ఆన్లైన్ చేయడానికి డేటా ఎంట్రీ సిబ్బందిని నియమించాలన్నారు.

## పోటీ పరీక్షలకు సంసిద్ధమవ్వాలి

- రెచ్చగొట్టి ప్రసంగాలను నమ్మొద్దు
- విద్యార్థి లోకానికి ముఖ్యమంత్రి సూచన

**వనపర్తి బ్యూరో నవంబర్ 05 (జనంసాక్షి)**

విద్యార్థులు పోటీ పరీక్షలకు సంసిద్ధమవుతూ తమ బంగారు భవిష్యత్తు కోసం బాటలు ఏర్పరచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలే తప్ప రెచ్చగొట్టే ప్రసంగాలను పట్టించుకోకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర విద్యార్థులలో లోకానికి సూచించినట్లు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. సోమవారం రాత్రి జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో మంచిర్యాల నియోజకవర్గ విద్యార్థులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తాము తల్లిదండ్రులకు దూరంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వసతి గృహాల్లో, గురుకులాల్లో ఉంటూ చాలీచాలని డైట్, కాస్మోటిక్ చార్జీలతో ఇన్నాళ్లు ఇబ్బందులు ఎదుర్కొన్నామని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మాకు 40శాతం,1330 రూపాయల వరకు చార్జీలను పెంచి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8 లక్షల మంది విద్యార్థుల ఇబ్బందులను తొలగించిందని విద్యార్థులు ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత బిఆరెస్ 10 ఏళ్ల ప్రభుత్వ పాలనలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైపోయిందని,నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థను అన్ని రకాలుగా పటిష్టపరిచి నాణ్యమైన విద్యాబోధన తో పాటు క్రీడ రంగాన్ని సైతం బలోపేతం చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ పాఠశాలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు స్కిల్ యూనివర్సిటిని ఐటీఐలను ఏటీసీలుగా మార్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటుతో పాటు విద్యావ్యవస్థను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోయేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ అహర్నిశలు శ్రమిస్తుందని తెలిపారు. డ్రాపవుట్స్‌ను తగ్గించడానికి యువజన సంఘాలు చొరవ చూపాలని, గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాల బారిన పడొద్దని కోరారు. రాజకీయ పార్టీల రెచ్చగొట్టే ప్రకటనలను నమ్మొద్దని, విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డితో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ,నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సురేఖ ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు.






# రూ. 15కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమికి ఎసరు

## సర్కార్ భూమి సర్కార్‌కే రిజిస్ట్రేషన్ చేసిన ఘనులు

### అక్రమ భూదందాకు రాచబాట

- ప్రభుత్వ భూమి కబ్జాపై వెంచర్ నిర్వహకుల పై కేసు నమోదు
- ప్రభుత్వ భూమిని నేటికీ స్వాధీనం చేసుకోని రెవెన్యూ అధికారులు
- అధికారుల తీరుపై మండిపడుతున్న గ్రామస్తులు








**షాద్ నగర్ (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట గ్రామం ఎటుచూసినా రాష్ట్ర రాజధానికి కూతవేటు దూరం సుమారు ఎకరా ఐదు కోట్లు పై మాటే అయితే సర్వేనెంబర్ 209 లో మూడు ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది ఇదే ప్రభుత్వ భూమికి ఆనుకొని ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఓ వెంచర్ ను ఏర్పాటు చేశారు వెంచర్ లోకి వెళ్లేందుకు బాట లేకపోవడంతో మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని సైతం కబ్జా చేసి కాంపౌండ్ వాల్ కట్టి వెంచర్ లోకి రాచబాటు ను ఏర్పాటు చేసుకున్నారు కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ఆర్డిఓ తాహశీల్దార్ కార్యాలయం లో ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపిన అధికారులు ప్రభుత్వ భూమి కబ్జా చేశారని తేలడంతో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొ ని బోర్డులు పాతితే బరితెగించిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రెవెన్యూ అధికారులు పాతిన బోర్డు లను తొలగించి ప్రభుత్వ భూమి కబ్జా చేశారని అప్పటి తాహశీల్దార్ రాజేశ్వర్ రెడ్డి షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పిర్యాదు ను స్వీకరించిన పద్మావతి వెంచర్ నిర్వాహకు లపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు పోలీసులు కానీ నేటి వరకు రెవెన్యూ అధికారులు ఆ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోలేదు దీనిపై మరోసారి గ్రామస్తులు మండిపడుతున్నారు అధికారులు చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్‌కు సైతం మరో సారి ఫిర్యాదు చేసి ప్రభుత్వ భూమిని కాపాడుకుంటామని అంటున్నారు.

# మెప్మా అర్పీల జీవో 164 రద్దు చేయాలి

- వివోఏల మాదిరిగా ప్రత్యేక నిధులు కేటాయించాలి
- అర్పిల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సునీత



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో,కార్పొరేషన్లలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మాలో విధులు నిర్వహిస్తున్న ఆర్పీలకు సంభందించిన జీవో 164 రద్దు చేయాలని రాష్ట్ర అధ్యక్షురాలు మానుకోట సునీత అన్నారు. ఆమె మాట్లాడుతూ.. మెప్మా లో సుమారు 6000 మంది ఆర్పీలుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెప్మా అర్పీల జీవో 164 రద్దు చేయాలని వివోఏల మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలనీ కోరారు. జీవో నెంబర్ 164 మార్చాలని గత పురపాలకశాఖ మంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. విఓఏల మాదిరిగా ప్రభుత్వము ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతినెల మెప్మా ఆర్పిలకు గౌరవ వేతనం ఇవ్వాలన్నారు.రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీ ల్లో, కార్పొరేషన్లలో మెప్మా అర్పిలు మహిళా సంఘాల ను బలోపేతం చేయడం,ఆర్థిక పురోగతిని సాధించడం లో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నమన్నారు. ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రభుత్వం ఇచ్చే సర్వేలను తాము చేస్తున్నమన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడంలో ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువగా చేస్తున్నా తమకు తగిన గుర్తింపు లేదని,శ్రమకు తగిన ఫలితం రావడం లేదన్నారు. శ్రీనిధి వివిఎల్ఆర్ నుండి మెప్మా ఆర్పీల గౌరవ వేతనం ఐదారు నెలలకు ఒకసారి ఇస్తున్నారన్నారు.పండుగలు పబ్బాల పూట తమ గౌరవ వేతనం కోసం పోరాటం చేస్తే తప్ప రిలీజ్ కావడం లేదన్నారు.మెప్మాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. ఐకెపి వివోఏ లకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించిదని తమకు ఎందుకు కేటాయించర ని ఆమె ప్రశ్నిచారు. ప్రభుత్వం నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో సర్వేలకు అధికారులు అందజేసే ఆర్డర్ కాపీలో మెప్మా ఆర్పిల పేర్లు ఉండవని,అయినా అధికారులు మాత్రం తమతో అన్ని సర్వేలు చేయించు కుంటున్నారన్నారు. మెప్మా కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన164 జీవో ద్వారా తాము నష్టపోతున్నామన్నారు. 164 జీవోను మార్చాలని మెప్మా ఆర్పీల రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తం కూమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్‌లకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. పురపాలక శాఖ సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నారని అది తమ పరిధిలో లేదని మంత్రులు చెబుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న క్యాబినెట్ సమావేశాలలో 164 జీవోను రద్దు చేయాలనీ ఆమె కోరారు.

# జెసిబితో పిచ్చి మొక్కలను తొలగింపు

**జనం సాక్షి కథనానికి స్పందించిన అధికారులు**

**బషీరాబాద్,నవంబర్ 05 (జనం సాక్షి)**

బషీరాబాద్ నుండి అల్లా పూర్ (బి) గ్రామానికీ వెళ్ళే ప్రధాన దారి మూల మలుపు ప్రమాదకరంగా మారిందని ప్రధాన దారి రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరగడంతో వాహన దారులకు, కాలినడకన వెళ్లేవారికి ముందు వచ్చే వాహనా లు కనబడక భయంతో వెళ్ళవలసి వస్తుందని,మలుపు చూపించే బోడు లేదని,చీకట్లో ముందు వచ్చే వాహనలు కనబడక ప్రమాదాలు జరుగుతున్నా యని, అధికారులు వెంటనే రోడ్డుకు ఉన్న ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించి చూపుడు బోర్డులు పెట్టాలని వాహనాలు కాలినడకని వెళ్లే గ్రామ ప్రజలు కోరడం జరిగింది.ఈ జనంసాక్షి కథనానికి స్పందించి అధికారులు మంగళవారం రోజున జెసిబి సహాయంతో రోడ్డుకి ఇరు వైపులా పిచ్చి మొక్కలను తొలగించడం జరిగిందని ఎంపీడీవో విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి జయకర్ అధికారు లు తెలిపారు.వాహనదారులు కాలినడక న వెళ్లే వారు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.








## వరి కొనుగోళ్లపై మంత్రులతో విడియో కాన్ఫరెన్స్

**మిల్లర్ల సమస్యలు పరిష్కరించండి.**

**మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.**

**తాండూరు నవంబర్ 5(జనంసాక్షి) :** రైతులు పండించిన వరిధాన్యం కొనుగోళ్ల విషయంలో మిల్లర్లతో ఎదురవుతున్న సమస్యల ను పరిష్కరించాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కోరారు. మంగళవారం రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆ శాఖ అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లతో ఎదురవుతు న్నా ఇబ్బందులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా తాండూరు నియోజకవర్గంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరణ జరుగుతున్నాయని వివరించారు.

# టెక్నాలజీ పెరిగినా.. పుస్తకాలకు ఆదరణ తగ్గదు

- 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ గౌరవ సలహాదారులు ఎమ్మెల్సీ కోదండరాం
- బుక్ ఫెయిర్ లోగో ఆవిష్కరణ



**హైదరాబాద్, నవంబర్ 5 (జనంసాక్షి) :** టెక్నాలజీ, ఈబుక్స్, ఆన్‌లైన్ ఎంత పెరిగినా.. పుస్తకాలకు ఆదరణ తగ్గదని 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ గౌరవ సలహాదారులు ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. ఇంటర్నెట్ కాలంలో కూడా పుస్తకాలను చదవే పాఠకులు నిరంతరం పెరుగుతూ ఉంటారని చెప్పారాయన. సోమవారం సోమాజి గూడ ప్రెస్ క్లబ్‌లో 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ గౌరవ సలహాదారులను బుక్ ఫెయిర్ కమిటీ సభ్యులు ప్రకటించారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రాం, సీనియర్ ఎడిటర్ రామచంద్రమూర్తి, ప్రొఫెసర్ రమా మెల్కొటే ఈసారి నిర్వహించే బుక్ ఫెయిర్‌కు గౌరవ సలహాదారులుగా ఉంటారని బుక్ ఫెయిర్ అధ్యక్షులు యాకూబ్ అధ్యక్షతన జరిగిన ఈ మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా బుక్ ఫెయిర్ కమిటీ సభ్యులతో కలిసి 37వ బుక్ ఫెయిర్ లోగోను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ కోదండ రామ్, రామచంద్రమూర్తి రమా మెల్కొటే మాట్లాడుతూ.. హైదరాబాద్ బుక్ ఫెయిర్ తెలుగు రాష్ట్రాల్లో గొప్ప మహోత్సవం అని, సాహితీ ప్రియులు, పాఠకులు, విద్యార్థులు, యువత, ఎంతో మంది ఈ పుస్తక మహోత్సవం కోసం వేచి చూస్తుంటారని అన్నారు. రచయితలను, పాఠకులను కలిపే వేదికగా బుక్ ఫెయిర్ ప్రముఖ్యాన్ని సంతరించుకుందని చెప్పారు. టెక్నాలజీ ఎంత పెరిగినా.. పుస్తకాలకు ఆదరణ తగ్గడం లేదని చెప్పారు. వందలాది పబ్లిషింగ్ సంస్థలు ఈ మహోత్సవంలో పాల్గొంటాయని, ప్రజలు, పాఠకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బుక్‌ఫెయిర్ సెక్రటరీ వాసు మాట్లాడారు. డిసెంబర్ 19 నుంచి 29 వరకూ హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించబోయే బుక్ ఫెయిర్‌కు ప్రజలు తరలిరావాలని కోరారు. సందర్శకుల కోసం అనుకూలమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ప్లాస్టిక్ నిషేధాన్ని పాటిస్తూ.. సందర్శకుల కోసం టికెట్లతో పాటు పుస్తకాల కోసం 'సంచి'ని ఇస్తామని పేర్కొన్నారు. రచయితలు, పబ్లిషర్లు తమ స్టాళ్లను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పదిలక్షలకుపై పైగా జనం విజిట్ చేస్తారని తెలిపారు. విద్యార్థులకు తమ ఐడీ కార్డులతో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామని ఆయన వివరించారు. వివరాల కోసం 9490099081 ను సంప్రదించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి నారాయణరెడ్డి, వైస్ ప్రెసిడెంట్లు కె. బాల్ రెడ్డి, శోభన్ బాబు, జాయింట్ సెక్రటరీలు కె. సురేశ్, ఎం. సూరిబాబు పాల్గొన్నారు.



# హనుమాన్ దేవాలయంలో నవగ్రహాల విగ్రహాలు ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగులు

- కాంగ్రెస్ ప్రభుత్వంలో వరసగా విగ్రహాల ధ్వంసలు జరుగుతున్నాయి
- ఘటన స్థలాన్ని పరిశీలించిన శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్
- హిందూ సంఘాలు ఆందోళనలు
- ఎయిర్‌పోర్టు కాలనీ చుట్టుముట్టు భారీ బందోబస్తు

**శంషాబాద్, నవంబర్ 5 (జనంసాక్షి) :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్‌పోర్టు కాలనీలోని హనుమాన్ దేవాలయంలో మంగళవారం తెల్లవారుజామున నవగ్రహాల విగ్రహాలను ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగులు. ఉదయాన్నే పూజ కోసం వచ్చిన అయ్యప్ప స్వాములు విగ్రహాలు ధ్వంసం అయిన విషయాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి భారీగా చేరుకున్న పోలీసులు క్లూస్ టీం తో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. డీసీపీ రాజేష్ మాట్లాడుతూ విగ్రహాల ధ్వంసం తెలియగానే పోలీసులు తమ బలగాలతో ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నమన్నారు. క్లూస్ టీం, క్రైమ్ టీం, సి సి ఫుటేజ్ కు సంబంధిం చిన టీం తో దర్యాప్తుకోన సాగిస్తున్నారు. దేవాలయ ప్రాంతంలో సీసీ కెమెరాలు లేకపోవడంతో దర్యాప్తుకు ఆటంకాలు కలుగుతున్నాయని పోలీసులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న హిందూ సంఘాలు. హిందూ సంఘాల ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయ ఆవరణలో ఆందోళనలు ధర్నాలు జై శ్రీరామ అంటూ నినాదాలు. భారీగా చేరుకున్న పోలీసు బలగాలు, ఎయిర్పోర్ట్ కాలనీ చుట్టుముట్టు భారీ బందోబస్తు ఏర్పాటు, బయట వ్యక్తులను కాలనీ లోపలికి అనుమతించకుండా నాలుగు దిక్కులు భారీ బందోబస్తు. హనుమాన్ దేవాలయాన్ని మున్సిపల్ చైర్మన్ సుష్మారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘటన స్థలాన్ని సందర్శించారు. బీజేవైఎం ప్రెసిడెంట్ మహేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్న పట్టించుకోవడంలేదని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ దేవాలయాలపై నిర్లక్ష్యం వహిస్తుంది. దేవాలయాలు విగ్రహాలపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.





## మీర్ చౌక్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్



**చంపాపేట్ ( జనం సాక్షి) :** మీర్ చౌక్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ సృష్టిస్తున్న ఎంతటి వారైన వారిపై కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ నగర సిపి సివి ఆనంద్, హైదరాబాద్ ట్రాఫిక్ అదనపు కమిషనర్ పీ విశ్వ ప్రసాద్, సౌత్ ట్రాఫిక్ డిసిపి వెంకటేశ్వర్లు ఆదేశం మేరకు ట్రాఫిక్ ఏసిపి లక్ష్మణ్ ఆదేశం అనుసారంగా మీర్ చౌక్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ నయీముద్దీన్ పేర్కొన్నారు. మంగళవారం మ్యూజియం సాలార్ జాంగ్ రోటరీ వద్ద ట్రాఫిక్ ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించారు. ఈ డ్రైవ్ లో ట్రాఫిక్ రద్దీకి ఇబ్బందులను సృష్టిస్తున్న దుకాణదారులపై, గుడ్స్ ఆటోలపై కేసులను నమోదు చేసి జరిమానాలనువిధించారు. అదేవిధంగా వాహనానికి నెంబరు ప్లేట్ కనబడకపోవడం ద్వారా ఎన్నో నష్టాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు, ఉదేశపూర్వకంగా నెంబర్ ప్లేట్ కనిపించకుండా చేసినట్లయితే వాహన యజమాని పై మోటర్ వెహికల్ యాక్ట్ 129 (2) రూ. 2 వేలు వరకు జరిమానా లేదా నెల రోజులు జైలు శిక్ష పడే అవకాశం ఉందని ట్రాఫిక్ ట్రాఫిక్ సిఐ తెలిపారు. వాహనదారులు రోడ్డు ఏకకముందు తమ వాహనానికి ముందు వెనుక నెంబర్ ప్లేట్ సరిగా ఉంచుకొని రోడ్డు ఎక్కాలని ట్రాఫిక్ సిఐ సూచించారు. వాహనదారులకు ఈ ప్రత్యేక డ్రైవ్ లో కౌన్సిలింగ్ తెలుపుతున్నామన్నారు. ఈ డ్రైవ్ సిఐ పలు కేసులను నమోదు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ముమ్మాటికే.. హరీష్‌ది బురద రాజకీయం





**ఖైరతాబాద్, నవంబర్ 5 (జనంసాక్షి) :**

బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం తగదు : మంత్రి కొండ సురేఖ

హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు మహాలక్ష్మి, జ్యోతి, శైలజలను మంత్రి కొండా సురేఖ పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి ఆరోగ్యం పట్ల ప్రభుత్వం శ్రద్ధవహిస్తుందని భరోసానిచ్చారు. వారిని ఓదార్చారు. విద్యార్థుల ఆరోగ్యపరిస్థితిని నిమ్స్ డైరక్టర్ బీరప్ప, హెడ్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్, నెఫ్రాలజీ గంగాధర్‌లు మంత్రి సునిశితంగా వివరించారు. వారికి అందిస్తున్న చికిత్స వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. పేషెంట్ల కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా వసతి, భోజన సదుపాయాలను కల్పించాలని నిమ్స్ డైరక్టర్ కు మంత్రి సురేఖ సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, చికిత్స పొందుతున్న ముగ్గురు విద్యార్థుల్లో ఇద్దరు విద్యార్థుల ఆరోగ్యం స్థిమితపడు తండగా, మరొక విద్యార్థికి ఇంటెన్సివ్ చికిత్సను అందిస్తున్నారని మంత్రి తెలిపారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విద్యార్థులు హాస్టల్ లో పెట్టిన ఆహారంతో అస్వస్థతకు గురి కాలేదని, ఇంటి నుంచి తెచ్చుకున్న తినుబండారాలు తినడం వలనే అస్వస్థతకు గురయ్యారని, అదే ఆహారాన్ని తిన్న సిబ్బంది ఆరోగ్య పరిస్థితి బాగానే వున్నట్లు అధికారులు తెలిపినట్లు మంత్రి సురేఖ వివరించారు. ఏదేమైనప్పటికీ పరీక్షకు పంపిన ఆహారపదార్థాల రిపోర్టులు వచ్చాక ఈ సంఘటనకు బాధ్యులు అధికారులని తేలితే వారి పై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని మంత్రి సురేఖ తేల్చి చెప్పారు. చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు ఏదో సాకు దొరికింది కదా అని ప్రభుత్వం పై బురదజల్లేలా మాట్లాడారని మంత్రి అన్నారు. వాస్తవావస్తవాలు తెలుసుకోకుండా బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం తగదని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక హాస్టళ్ళ నిర్వహణలో అత్యున్నత ప్రమాణాలను పాటిస్తున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. విద్యారంగ బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలతో కార్యాచరణ ప్రణాళికను అమలుచేస్తున్నదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిగారు నియోజకవర్గానికి ఒక్కటి చొప్పున ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ ఏర్పాటులో ఎంతో నిబద్ధతతో ముందుకు వెళు తున్నారని మంత్రి అన్నారు. విద్య, వైద్యం, అభివృద్ధి, సంక్షేమ రంగాల పై కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎంతో కచ్చితమైన ప్రణాళికతో పనిచేస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, అర్ధరహితంగా ప్రభుత్వం పై బురద జల్లడమే పనిగా పెట్టుకోవద్దని సూచించారు.



# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**శామీర్ పేట(జనం సాక్షి ) :** అనుమానస్పద పరిస్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మంగళ వారం సాయంత్రం సమయంలో శామీర్ పేట మండలం అలియాబాద్ పరిధిలోని హెచ్ బి ఎల్ కంపెనీ సమీపంలోని సర్వే నెంబరు 580లోని ఓ వ్యవసాయ పొలంలో ఫారుక్(41) పనిచేస్తూ జీవిస్తున్నాడు. ఫారుక్ రాజస్థాన్ నుంచి వచ్చి ఇక్కడ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.

వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం అందిన శామీర్ పేట పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు మృతదేహాన్ని పరిశీలించగా మంచంపై నోట్లో నుంచి నురగ వచ్చి వాంతి చేసుకొని ఫారుక్ చనిపోయి ఉన్నాడు. సంఘటన స్థలంలో చుట్టుపక్కల వారిని విచారణ చేయగా ఫారుక్ గత ఆరు సంవత్సరాల నుంచి అదే వ్యవసాయ భూములులో సూపర్వైజర్ గా పనిచేస్తున్నాడని తెలిపారు. ఈరోజు ఉదయం సమయంలో లేచి టిఫిన్ చేసి గార్డెన్ లో పని చేస్తుండగా మధ్యాహ్నం 12: 30 గంటలకు కళ్ళు తిరుగుతున్నాయని చెప్పి గదిలోకి వెళ్లి పడుకున్నాడు. మధ్యాహ్నం 3. 30 గంటలకు పార్క్ లో పారుతో పాటు పనిచేసే జనార్ధన్, ఫారుక్ గదికి వెళ్ళగా మంచం పై ఫారుక్ వాంతి చేసుకుని చనిపోయి పడి ఉన్నాడు. ఫారుక్ ఆరోగ్య సమస్యల వలన మృతి చెందాడ, పాము కాటు వలన మృతి చెందాడ, ఇతర కారణాల వలన మృతి చెందాడాని తెలియ రాలేదు. శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# దోపిడి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తాము

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా

## పెట్టుబడి దారి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుదాం : సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్



**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 05 (జనంసాక్షి):** ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, దేశంలో కొనసాగుతున్న పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఎర్రజెండా నాయకత్వంలో పోరాడి దోపిడీ రహిత సమాజాన్ని ఏర్పాటు చేసుకుందామని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్ పిలుపునిచ్చినారు. మంగళవారం రోజున భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని ధోతిగూడెం గ్రామంలో సిపిఎం మండల 8వ మహాసభ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జి. జ్యోతి అధ్యక్షతన జరుగగా మహాసభకు ముఖ్యఅతిథిగా జహంగీర్ హాజరయ్యారు. పార్టీ జెండాను సీనియర్ నాయకులు గుర్రం రామచంద్రారెడ్డి ఎగరవేశారు. అనంతరం ఈ మధ్యకాలంలో అమరులైన సీతారాం ఏచూరి పాటు మిగతా అమరవీరులకు మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా, మండల అభివృద్ధిపై వివిధ సమస్యలపై మండల కార్యదర్శి సభ్యులు కోట రామచంద్రారెడ్డి తీర్మానాలు ప్రవేశపెట్టినారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్ మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామ గ్రామాన సిపిఎం పార్టీ నాయకత్వంలో ప్రజలను సమీకరించి పోరాడాలని పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కరించాలని దేశంలో మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదాన్ని, మతతత్వాన్ని ప్రజలలో పెంచి పోషిస్తూ దేశ సమాఖ్యత సమగ్రతను దెబ్బతీస్తున్నారని ఆవేదనను వెలిబుచ్చారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసి ప్రజల యొక్క హక్కులను కాలరాయాలని చూస్తున్నారని ప్రజలందరినీ అశాస్త్రీయమైన సనాతన పద్ధతుల వైపు నడిపిస్తున్నారని ఈవిదానాలకు వ్యతిరేకంగా ప్రజలలో శాస్త్రీయ మైన ఆలోచనలు పెంచాలని తెలియజేశారు. జెమినీ ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను కాల రాయాలని చూస్తున్నదని ఈ విధానాన్ని సిపిఎం పూర్తిగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం వైపు బిజెపి అడుగులు వేస్తుందని మోడీ పాలనలో మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరుగుతున్నాయని మహిళలకు భద్రత కరువైందన్నారు కొన్ని రాష్ట్రాలలో స్త్రీలపై హత్యలు అత్యాచారాలు దాడులు విపరీతంగా జరుగుతున్నాయన్నాయని ఆవేదన వెలిబుచ్చారు. మరోవైపు నిరుద్యోగం పెరిగిపోయిందని ప్రజలకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని 10 సంవత్సరాల బిజెపి పాలల్లో నిరుద్యోగం పెరిగిందని, డీజిల్ పెట్రోలు, నిత్యవసర వస్తువులు ధరలు పెరిగియాని ఈ విధానాలకు వ్యతిరేకంగా మహిళల రక్షణ కోసం, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం, పెరిగిన ధరలను అరికట్టాలని ప్రజలందరూ సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరాటాలలో పాల్గొనాలని జహంగీర్ పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, వాగ్దానాలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేసారు. రైతు రుణమాఫీ అందరికీ చేయాలని , రైతు భరోసా వెంటనే రెండు పంటలకు సంబంధించినది అందించాలని, ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరినారు. మండలంలో పరిశ్రమల కాలుష్యం, క్రషర్ మిల్లుల కాలుష్యం, మూసీ కాలుష్యంతో ఈ ప్రాంత ప్రజలందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రానున్న కాలంలో ఈ కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాల కొనసాగిస్తామని నర్సింహ తెలియజేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ జిల్లా మూడో మహాసభల సన్నాక సమావేశం ఈనెల తొమ్మిదవ తేదీన చౌటుప్పల పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలియజేసినారు. మహిళలు నేటికీ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రానున్న కాలంలో మహిళా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, మండల నాయకులు ముద్దం సత్తయ్య, నెలికంటి జంగయ్య, పత్తి బిక్షపతి, సిలువేరు లాలయ్య, కోట రమేష్, కలుకూరి బిక్షపతి, బొడ్డు కిషన్, గంగాదేవి సాయినాథ్, నోముల కృష్ణారెడ్డి, పగిళ్ల రేణుక, ప్రసాదం రామేశ్వరి, గుర్రం కలమ్మ, అమృత, పుష్పలత, వారాల మల్లారెడ్డి, వాకిటి పద్మా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 8న ముఖ్యమంత్రి పర్యటనకు

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లాలో ఏర్పాటు పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లాస్థాయి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షలో ఆదేశించిన కలెక్టర్ ఎం హనుమంతరావు



**భువనగిరి కలెక్టరేట్ ,నవంబర్ 5 (జనంసాక్షి)** ఈ నెల 8వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదేశించారు. మంగళవారం మిని మీటింగ్ హాల్ లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్ , రెవెన్యూ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, అర్ అండ్ బి , ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఎక్సైజ్ , మత్స్య శాఖ, వైద్య శాఖ, మిషన్ భగీరథ, ట్రాన్స్ కో , డిపిఆర్ఓ,సివిల్ సప్లై , వ్యవసాయ శాఖ, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు, శాంతి భద్రతలు, పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తును పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను, అగ్నిమాపక పరికరాలను , సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను, రోడ్ల మరమ్మత్తుల పనులను అర్.అండ్.బి , అధికారులు, శానిటేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా పంచాయితీ శాఖ, ఈ ఏర్పాట్లన్నీ ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సీఈఓ శోభారాణి, భువనగిరి ఎసిపి రవి కిరణ్ రెడ్డి, ట్రాఫిక్ ఎసిపి ప్రభాకర్ రెడ్డి, యాదాద్రి దేవస్థానం ఎసిపి సైదులు,డిఆర్డిఏ నాగిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## సమాజానికి, రైతులకు ఉపయోగపడే

# ప్రాజెక్టులు రూపొందించాలి

- భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ..





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనంసాక్షి** ఈనెల 18 ,19 ,20 తేదీలలో భద్రాద్రి జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో జరిగే జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థిని విద్యార్థులు సమాజానికి, రైతులకు ఉపయోగపడే ప్రాజెక్టులు రూపొందించాలని కలక్టర్ జితేష్ పటేల్ ఉద్బోధించారు. మంగళవారం జిల్లాలోని సైన్స్ ఉపాధ్యాయులకు పాత కొత్తగూడెంలోని జిల్లా విద్యాశిక్షణ కేంద్రంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శన కేవలం అలంకరణ కోసం కాకుండా దాని ద్వారా విద్యార్థులు గుణాత్మకమైన వ్యవసాయ వేత్తలు శాస్త్రవేత్తలుగా రూపొందేలా ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలని కోరారు.. వైజ్ఞానిక ప్రదర్శనలోని ఉప అంశాలైన ఆహారం ,ఆరోగ్యం పరిశుభ్రత, గణిత నమూనాలు, వ్యర్థాల ,వనరుల నిర్వహణ, సహజ వ్యవసాయం, రవాణా, సమాచార వ్యవస్థ, విపత్తు నిర్వహణ అనే అంశాలను వివరించాలని సూచించారు. జిల్లాలో ప్రత్యేకంగా చేపట్టిన మునగ సాగు, వర్షపునీటి గుంటల తయారీ, సాంప్రదాయ నిర్మాణ పద్ధతులు వంటి వాటిపై అవగహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజ శేఖర్, సైన్స్ అధికారి శ్రీ. ఎస్. చలపతి రాజు, రిసోర్స్ పర్సన్ లు సంపత్ కుమార్, చంద్రశేఖర్, తో పాటు జిల్లాలోని అన్ని పాఠశాలల నుండి సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 8న యాదాద్రికి సీఎం రేవంత్‌రెడ్డి రాక?

### సిఎం పర్యటన పట్ల అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ హనుమంతు రావు



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 5 జనంసాక్షి :** ఈ నెల 8వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు ఆదేశించారు. మంగళవారం మిని మీటింగ్ హాల్ లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్, రెవెన్యూ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, అర్అండ్‌బి,ట్రాన్స్‌పోర్ట్,ఎలక్ట్రిసిటీ,ఫైర్, పంచాయితీ, ఎక్సైజ్, మత్స్య శాఖ, వైద్య శాఖ, మిషన్ భగీరథ, ట్రాన్స్ కో, డిపిఆర్ఓ,సివిల్ సప్లై , వ్యవసాయ శాఖ, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు, శాంతి భద్రతలు, పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తును పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను, అగ్నిమాపక పరికరాలను , సేవలను అందుబాటులో ఉంచాలని అగ్ని మాపక శాఖను, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను, రోడ్ల మర మ్మత్తుల పనులను అర్.అండ్.బి , అధికారులు , శానిటేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా పంచాయితీ శాఖ, ఈ ఏర్పాట్లన్నీ ప్రత్యేక దృష్టి సారించాలనిసంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సీఈఓ శోభారాణి, భువనగిరి ఎసిపి రవి కిరణ్ రెడ్డి, ట్రాఫిక్ ఎసిపి ప్రభాకర్ రెడ్డి, యాదాద్రి దేవస్థానం ఎసిపి సైదులు,డిఆర్డిఏ నాగిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దళారుల పత్తి కొంటున్న పత్తి మిల్లు యాజమాన్యాలు

- తేమ శాతం ఎక్కువ ఉన్న దళారుల పత్తి కొంటున్న యాజమాన్యం
- పత్తి కొనాలని పడిగాపులు కాస్తున్న పత్తి రైతులు
- అధికారులు చొరవ చూపాలని వేడుకుంటున్న రైతులు



**పి.ఏ.పల్లి, నవంబర్ 5 (జనంసాక్షి):** పి.ఏ.పల్లి మండలంలోని నీలం నగర్ స్టేజి వద్ద ఉన్న సాంబశివ కాటన్ మిల్ యాజమాన్యం పూర్తిగా దళారుల పత్తి కొంటున్నదని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి దళారులకు పత్తి మిల్లు యాజమాన్యంకు వంత పాడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో తేమశాతం అధికంగా ఉంది అని సీసీఐ వారు పత్తిని తిరస్కరిస్తున్నారు.కానీ అదే దళారుల వద్ద ఉన్న పత్తి కొంటున్నారని దళారుల వద్ద డబ్బులు తీసుకొని దిగుమతి చేసుకుంటున్నారని వారు ఆరోపిస్తున్నారు.రైతులు తమ పత్తి కొనాలని సాగర్ హైవే రోడ్డుపై బైఠాయించి గంటపాటు రాస్తారోకో నిర్వహించారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రైతుల పత్తి దిగుమతి చేసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# కులం పేరుతో దూషిస్తూ లైనమన్ పై దాడి..



**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 05 (జనంసాక్షి):** కులం పేరుతో దూషిస్తూ లైనమన్ పై దాడి చేసిన ఘటన మంగళవారం రోజున చోటుచేసుకుంది . బాధితుడు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భూదాన్ పోచంపల్లి మండలంలోని జగత్ పల్లి గ్రామం నందు గుగులోతు వెంకటేష్ అసిస్టెంట్ లైన్ మెన్ గా విధి నిర్వహణలో భాగంగా మీటర్ రీడింగ్ కోసం బింగి ఈశ్వర్ తండ్రి పేరు జంగయ్య ఇంటికి వెళ్తుండగా ఇంటి ముందు వున్న కుక్క కరవడానికి రాగా బయానికి గురై, తన వద్ద ఉన్న కట్టింగ్ ప్లేయర్ తో కుక్కని కొట్టడంతో అది అరుస్తూ ఇంట్లోకి వెళ్లింది. అప్పుడే ఆ ఇంటిలో ఉన్న బింగి ఈశ్వర్ కోపంతో పిడి గుద్దులు గుద్దుతూ బూతులతో లంబాడి అని కులం పేరుతో దూషిస్తూ గాయపర్చడం జరిగింది. వెంటనే బాధితుడు పోలీసులకు మరియు తోటి సిబ్బందికి సమాచారం ఇవ్వగానే అతన్ని హాస్పిటల్ కి తీసుకెళ్ళి చికిత్స చేయించారు. అనంతరం గాయపరిచిన వ్యక్తి పై స్థానిక పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు.



# పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండటౌన్, నవంబర్ 05(జనంసాక్షి)** జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్మూడ్ రిజర్వ్ విభాగం లో పనిచేస్తూ అనారోగ్య కారణంగా మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ రతన్ లాల్ కుటుంబ సభ్యులు అయిన కుమారుడికి రెండు లక్షల రూపాయలు అందజేసి జిల్లా యస్.పి పరామర్శించి, మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని చెప్పారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సంతోష్ జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, సోమయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యేలు వేముల, కుంభం, బత్తుల



**రామన్నపేట, నవంబర్ 5 (జనంసాక్షి) :** రాష్ట్రంలో మత్స్యకారుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మిర్యాల గూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలు అన్నారు. మండలం లోని తుమ్మలగూడెం చెరువుకు 3లక్షల చేపపిల్లలు మంజూరు కాగా మంగళ వారం 90వేలు చేపపిల్లలను పెద్ద చెరువులో వదిలి ప్రారంభించారు. ఈ సంద`ర్భంగా వారు మాట్లాడారు. చెరువులే జీవ నాధారంగా బతుకు తున్నటువంటి మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు పండాలని, మత్స్యకారు లకు ఆర్థిక తోడ్పాటు అందించేందుకు ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డిసిపి రాజేష్ చంద్ర,మత్స్య కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్ బాబు, మత్స్య శాఖ ఏడి ఎం.రాజారాం, కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్, పూస బాలకిషన్, గంగుల వెంకట్ రాజిరెడ్డి, నంద్యాల బిక్షంరెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, గంగుల కృష్ణ రెడ్డి, గంగపుత్ర సంఘం అధ్యక్షులు పుంటికూర శంకరయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, గర్దాసు సురేష్, మందడి గోపాల్ రెడ్డి, నాగు ఆంజనేయులు, పబ్బు రమేష్, రాధారపు మహేష్, పలుగుల మల్లేశం, మేకల నరేష్, మంటి మల్లేశం, బంగారుగల్ల దనుష్, రుద్రాల విక్కీ, సాయి, కంబాలపెల్లి నర్సింహా, పబ్బు మంచేందర్, కేస వినోద్, కేస సాయి, మల్లం బాలకృష్ణ, మొల్క సాయి, కేస సందీప్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లాలో సీఎం పర్యటన ఏర్పాట్లు సంగెం వద్ద సభ స్థల పరిశీలన

**భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 5 (జనంసాక్షి):** నవంబర్ 8 న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా మూసి పునర్జీవం పై సంగెం వద్ద సభా స్థలాన్ని పరిశీలించారు. జిల్లా కు చెందిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ,నకిరేకల్, మిర్యాలగూడెం ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం ,బత్తుల లక్ష్మారెడ్డి ల తో పాటు జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర లు స్థల పరిశీలనలో పాల్గొన్నారు. ఈనెల 8 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనం అనంతరం భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని వలిగొండ మండలం సంగెం గ్రామంలో మూసి వంతెన వద్ద మూసి పునర్జీవం పై రైతులతో మాట్లాడి సమావేశం ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# బిష్ణోయ్ ఫొటోలతో టీషర్టులు

- ఈ-కామర్స్‌పై నెటిజన్ల ఫైర్

**న్యూఢిల్లీ, నవంబర్ 5 (జనంసాక్షి) :** బాలీవుడ్ స్టార్ నటుడు సల్మాన్ ఖాన్‌కు వరుస హత్య బెదిరింపులు, బాబా సిద్ధిఖీ హత్య కేసు, జైల్లో ఉంటూనే టార్గెట్లను పూర్తి చేస్తుండటం వంటి కారణాలతో బిష్ణోయ్ పేరు దేశ వ్యాప్తంగా మార్మోగిపోతోంది. ఈ నేపథ్యంలో మీషో, ఫ్లిప్‌కార్ట్, టీషాపర్ వంటి ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు గ్యాంగ్‌స్టర్ చిత్రాలతో కొన్ని టీషర్టులను విక్రయించడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఆయా ప్లాట్ ఫామ్‌లు లారెన్స్ బిష్ణోయ్ చిత్రాలతో కూడిన టీషర్ట్‌లను ఆన్‌లైన్ ద్వారా విక్రయిస్తున్నాయి. ఆ టీషర్ట్స్‌పై బిష్ణోయ్‌ను 'గ్యాంగ్‌స్టర్', 'హీరో' అంటూ పేర్కొనడం ప్రధానంగా చర్చకు దారితీస్తోంది. మీషో సంస్థ ఈ టీషర్ట్స్ ధరను రూ.166 నుంచి




రూ.177 తో విక్రయిస్తోంది. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకూ అన్ని సైజుల్లోనూ ఈ టీషర్ట్‌లను తమ సైట్‌లో అందుబాటులో ఉంచింది. వీటిని చూసిన అలీషాన్ జాఫ్రీ అనే జర్నలిస్టు ఆ ఫొటోలను ఎక్స్ వేదికగా పోస్టు చేయడంతో.. ఈ అంశం వెలుగులోకి వచ్చింది. దీనిపై నెటిజన్ల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సదరు ప్లాట్‌ఫామ్స్‌పై నెటిజన్లు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో మీషో దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. ఆయా ఉత్పత్తులను వెబ్‌సైట్ నుంచి తొలగించేందుకు తక్షణమే చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. 'ఉత్పత్తులను వెబ్‌సైట్ నుంచి తొలగించేందుకు తక్షణమే చర్యలు తీసుకున్నాం. మా వినియోగదారులందరికీ సురక్షితమైన, విశ్వసనీయమైన షాపింగ్ ప్లాట్‌ఫామ్‌ను అందించేందుకు మీషో కట్టుబడి ఉంది' అంటూ మీషో ప్రతినిధి ఒకరు తెలిపారు.




## రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి ఈవీ



**న్యూఢిల్లీ, నవంబర్ 5 (జనంసాక్షి) :** దేశీయ వాహన మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. ఇందుకు అనుగుణంగానే దిగ్గజ కంపెనీలు సైతం ఈవీ విభాగంలో కొత్త బైకులను తీసుకొస్తున్నాయి. తాజాగా దేశీయ బ్రాండ్ రాయల్ ఎన్‌ఫీల్డ్ సైతం ఈవీ విభాగంలోకి అడుగుపెట్టింది. 1940ల నాటి తన ఒరిజినల్ ఫ్లయింగ్ ఫ్లీ మోటార్‌సైకిల్ ప్రేరణతో రాయల్ ఎన్‌ఫీల్డ్ తన మొదటి ఈవీ మోడల్ ఫ్లయింగ్ ఫ్లీ సీ6 బైక్‌ను లాంచ్ చేసింది. ఈ బైకు రెండు సీట్ల ఆప్షన్‌తో రానుండగా, పూర్తిగా రెట్రో ఫ్యూచరిస్టిక్ మోటార్‌సైకిల్‌గా కస్టమర్లకు పరిచయం కానుంది. ఒక్కసారి ఛార్జింగ్ చేసిన తర్వాత ఈ బైకు 100-150 కిలోమీటర్ల దూరం ప్రయాణించవచ్చని తెలుస్తోంది.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 512 | ₹ 61 |
| వరంగల్ | ₹ 512 | ₹61 |


బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹75,110 (24 క్యారెట్లు) | ₹68,850 (22 క్యారెట్లు) |
| చెన్నై | ₹68,850 (22 క్యారెట్లు) | ₹75,110 (24 క్యారెట్లు) |

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹97,500

# మోడీ పదేళ్ల పాలనలో ఆర్థికాభివృద్ధి డొల్ల

- ఏడుశాతం అభివృద్ధి పేరుతో గొప్పలు
- 90శాతం మందికి దక్కని ఆర్థికప్రయోజనాలు
- ప్రభుత్వ గణాంకాలకు అందనంతగా ధరల పెరుగుదల



**న్యూఢిల్లీ, నవంబర్ 5 (జనంసాక్షి) :** ఆర్థికాభివృద్ధిలో భారతదేశం ఏడు శాతం వృద్ధితో ప్రపంచంలోనే అగ్రగామి గా ఉందని మోడీ ప్రభుత్వం గొప్పలు చెప్పుకొంటున్నా ..90 శాతం మంది ప్రజలకు దీని ప్రయోజనాలు అందడం లేదన్నది కఠోర వాస్తవం. ప్రజలు ఎదుర్కొంటున్న అసలైన ధరల పెరుగుదల ప్రభుత్వ గణాంకాలకు అందనంతగా ఉందన్నది మరో వాస్తవం. భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొం టోందని వివిధ ప్రభుత్వ శాఖలు ఇటీవల విడుదల చేసిన వివిధ గణాంకాలు విదితం జేస్తున్నాయి. రూపాయి విలువ క్షీణించడం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, స్టాక్ మార్కెట్ నుండి విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, విపరీతమైన విదేశీ రుణాలు, విదేశీ వాణిజ్యలోటు వంటివి మన ఆర్థిక వ్యవస్థ దుస్థితిని వెల్లడించడమే కాదు.. క్షీణతను సూచిస్తున్నాయి. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి అత్యధికంగా నష్టపోయింది. డాలర్ విలువ రూ.84.07 పైసలు. ఆ మారకపు విలువను కొనసాగించేందుకు రిజర్వ్ బ్యాంక్ తన నిల్వల నుంచి పెద్ద మొత్తంలో డాలర్లను విడుదల చేస్తోంది. ఇది విదేశీ మారక నిల్వలను కూడా తగ్గిస్తుంది. మోడీ ప్రభుత్వం 2014 మేలో అధికారంలోకి వచ్చినప్పుడు డాలర్ మారకం విలువ రూ.59.44 పైసలు కాగా పదేళ్లలో దాదాపు రూ.25 పడిపోయి రూ.84కి దిగజారింది. విదేశీ వాణిజ్య లోటు కూడా పెరుగుతోంది. ఆగస్టులో వాణిజ్య లోటు 2,970 డాలర్లకు పెరిగింది. గతేడాది ఆగస్టులో ఇది 2,421 కోట్లు. భారతదేశ ఎగుమతులు చాలా బలహీన స్థితిలో ఉన్నాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం ప్రజల కొనుగోలు శక్తిని కూడా తగ్గిస్తుంది. భారత ఆర్థిక వ్యవస్థ స్థిరత్వంపై విదేశీ పెట్టుబడిదారులు విశ్వాసం కోల్పోయారు. విదేశీ మదుపరులు తమ పెట్టుబడులను భారతీయ స్టాక్ మార్కెట్ నుంచి ఉపసంహరించు కుంటున్నారు. విదేశీ మదుపరులు ఈ నెలలో ఇప్పటివరకు రూ.85,000 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో, భారతీయ కంపెనీల ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండడంతో విదేశీ పెట్టుబడిదారులు దూరమవుతున్నారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు చైనా ఉద్దీపన ప్యాకేజీని ప్రకటించడం భారత మార్కెట్‌ను కూడా తాకింది. ప్రపంచ ఆర్థిక మాంద్యం కారణంగా 2008లో భారతీయ స్టాక్ మార్కెట్ నుండి విదేశీ పెట్టుబడులు ఉపసంహరించబడ్డాయి. అప్పట్లో అది పెద్ద ప్రభావం చూపింది. రూపాయి విలువ క్షీణతకు అది కూడా కారణమైంది. సెప్టెంబర్‌లో వస్తు, సేవల పన్ను వసూళ్లే ఇందుకు నిదర్శనం. 40 నెలల్లో అత్యల్ప వృద్ధి రేటు (-) 6.5 శాతం నమోదైంది. ప్రస్తుత ద్రవ్యోల్బణం రేటుతో పోలిస్తే సెప్టెంబర్‌లో జీఎస్‌టి ఆదాయం పెద్దగా పెరగలేదు. బొగ్గు, విద్యుత్, ముడి చమురు ప్రాసెసింగ్, మైనింగ్ వంటి ఎనిమిది కీలక రంగాల్లో ఉత్పత్తిపై ఆధారపడిన పారిశ్రామికోత్పత్తి సూచీ ఆగస్టులో ప్రతికూల వృద్ధిని నమోదు చేసింది. గత ఏడాదితో పోలిస్తే సెప్టెంబర్‌లో కార్ల విక్రయాలు 19 శాతం తగ్గాయి. సేవల రంగ సూచీ కూడా 10 నెలల కనిష్టానికి చేరింది. ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో గృహ రుణాల పంపిణీ తొమ్మిది శాతం పడిపోయింది. బలమైన మరియు చలనశీలమైన ఆర్థిక వ్యవస్థకు అవసరమైన ఇటువంటి అంశాలు క్షీణిస్తున్నాయి. పేలవమైన ఆర్థిక విధానాల ఫలితంగా మధ్యతరగతి, దిగువ తరగతులవారి ఆదాయం తగ్గింది. దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కొనుగోలు శక్తి లేకపోవడం. కొనుగోలు శక్తి కోవిడ్ పూర్వ స్థాయికి చేరుకోలేదని చాలా సూచికలు చూపిస్తున్నాయి. కొనుగోలు శక్తిని పెంచుకోవాలంటే దిగువన ఉన్న 50 శాతం మంది చేతిలో ఎక్కువ డబ్బు రావాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, ఇతర సంక్షేమ పథకాల కేటాయింపులు పెంచడం లేదు. దానికి బదులుగా, కార్పొరేట్ లకు పన్ను మినహాయింపులతో సహా భారీ సబ్సిడీలు ఇస్తోంది. మాంద్యం నుంచి ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు ప్రత్యేక ప్యాకేజీలను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం కావాలి. పెరుగుతున్న నిరుద్యోగం, వేతన పెరుగుదల లేకపోవడం ప్రజల కొనుగోలు శక్తిని క్షీణింపజేసింది. ఏడు శాతం వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ స్తబ్దుగా ఉందనడానికి ఇంతకన్నానిదర్శనం అక్కర్లేదు.

## జాతీయం అంతర్జాతీయం

# చంద్రబాబుతో మందకృష్ణ మాదిగ భేటీ

- ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తిచేయాలని వినతి
- దళిత హోంమంత్రిని పవన్ అవమానించారని విమర్శ

**అమరావతి, నవంబర్ 5 (జనంసాక్షి) :** ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబును మంగళవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు 32 అంశాలపై చంద్రబాబుకు వినతిపత్రం ఇచ్చామన్నారు. వర్గీకరణ సహా వివిధ అంశాలపై గంటపాటు చర్చించామన్నారు. కూటమి గెలుపులో మా భాగస్వామ్యం ఉందని గుర్తించాలి. తెదేపా, జనసేన, భాజపాతో కలిసి నాలుగో స్తంభంగా మేం పని చేశాం. మాదిగలకు అన్ని చోట్లా భాగస్వామ్యం కల్పించాలనేదే మా లక్ష్యం' అని మందకృష్ణ తెలిపారు. పవన్ కల్యాణ్ దళిత బిడ్డ అయిన హోంమంత్రి వంగలపూడి అనితను అవమానించారని మండిపడ్డారు. ఏదైనా అంశం ఉంటే కేబినెట్‌లో చర్చించుకోవాలన్నారు. వంగలపూడి అనితపై అలా మాట్లాడటం దురదృష్టకరమన్నారు. అభిప్రాయం



ఎలా ఉన్నా పబ్లిక్‌లో మాట్లాడటం సరి కాదన్నారు. హోంశాఖకు సంబంధించిన అభ్యంతరాలు ఉంటే.. కేబినెట్‌లో చర్చించుకోవడమే ముఖ్యమన్నారు. ఇలా ప్రజల ముందు పెట్టి దళిత బిడ్డ అయిన వంగలపూడి అనితను అవమానించడం సరికాదని మందకృష్ణ అన్నారు. ఈ విషయాన్ని తాము మనసులో పెట్టుకుంటామన్నారు. పవన్ కల్యాణ్ మాదిగలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. ఎన్నికల సమయంలో సామాజిక న్యాయం గురించి పవన్ మాట్లాడారని..అయితే ఆయన పార్టీ తరపున పోటీ చేసేందుకు అవకాశం వచ్చిన మూడు స్థానాల్లో ఒక్క చోట కూడా మాదిగ వర్గానికి చెందిన నేతకు అవకాశం ఇవ్వలేదన్నారు.గోదావరి జిల్లాల్లో రెండుచోట్ల పోటీకి అవకాశం వస్తే ఒకే వర్గానికి ఇచ్చారని మరి రాయలసీమలో రైల్వే కోడూరులో అయినా మాదిగవర్గానికి అవకాశం ఇవ్వాల్సి ఉందని కానీ పవన్ కల్యాణ్ అక్కడ కూడా మాల వర్గానికి చెందిన వారికే ఇచ్చారన్నారు. అక్కడ మాదిగలు గెలిచి మంత్రులు కూడా అయ్యారని గుర్తు చేశారు. జనసేన పాటించే సామాజిక న్యాయం ఇదేనా అని ఆయన ప్రశ్నించారు.అందర్నీ సమానంగా చూడాలన్నారు. జనసేన తరపున ముగ్గురు మంత్రులు అయ్యారని అందులో రెండు సామాజికవర్గాలకు చెందిన వారే ఉన్నారన్నారు. రెండు పదవులు ఇతరులకు పోయినా ఒక్క పదవిని అయిన బడుగు బలహీనవర్గాలకు ఇవ్వాలి కదా అని ప్రశ్నించారు. జనసేన పార్టీ అన్ని వర్గాలను ఆదరిస్తేనే గెలిచిందని గుర్తు చేసుకున్నారు. ఒక ఎస్సీ,ఎస్టీ లేదా బీసీకి ఇవ్వొచ్చు కదా అని ప్రశ్నించారు. పవన్ వెనుక కష్టనష్టాల్లో ఉన్న బలహీనవర్గాల వారికి అవకాశం కల్పించాల్సి ఉందన్నారు. మందకృష్ణ వ్యాఖ్యలు వైరల్ గా మారుతున్నాయి.

## ధనికుల వద్దకు తిరుపతి లడ్డూలు!

- టీటీడీపై విమర్శలు

**చెన్నై, నవంబర్ 5 (జనంసాక్షి) :** ఖరీదైన భక్తుల చెంతకు చేర్చేందుకు కొంతమంది టీటీడీ సిబ్బంది ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. టీటీడీ ఆధ్వర్యంలో టి.నగర్ వెంకట నారాయణరోడ్డులో వెంకటేశ్వరస్వామి ఆలయం ఉన్న విషయం తెలిసిందే. తిరుమల తరహాలోనే ఇక్కడా ఆలయ ప్రాంగణంలోనే లడ్డూలను విక్రయిస్తుంటారు. కొంతకాలంగా వారానికి రెండుసార్లు తిరుమల నుంచి లడ్డూలు వస్తుండడంతో భక్తులకు విరివిగా లభ్యమవుతున్నాయి. కొన్నిసార్లు అవసరానికి మించి లడ్డూలు వస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కొంతమంది ఆలయ సిబ్బంది లడ్డూలను ధనికులైన భక్తుల నివాసాలకు తీసుకెళ్లి ఇస్తున్నట్లు సమాచారం. స్వామివారి ప్రసాదాన్ని అందించి, వారి నుంచి తమకు 'కావాల్సిన'వి పొందుతున్నట్లు తెలిసింది. ఇటీవలి కాలంలో ఈ 'ప్రసాద వితరణ' మరీ ఎక్కువైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



దీనిని అరికట్టాలని పలువురు భక్తులు కోరుతున్నారు. దీనిపై ఇప్పటికే టీటీడీ విజిలెన్స్ కు ఫిర్యాదులు అందినట్లు తెలిసింది. రెండు వారాల క్రితం ఇక్కడకు తనిఖీకి వచ్చిన విజిలెన్స్ అధికారులకు సైతం ఫిర్యాదులందాయి. దీనిపై విజిలెన్స్ అధికారులు సైతం ఆరా తీసినట్లు తెలిసింది. ఈ ఆరోపణలు నిజమని తేలడంతో విజిలెన్స్ అధికారులు నివేదికను రూపొందించినట్లు సమాచారం. దీనిపై త్వరలోనే చర్యలుంటాయని టీటీడీ వర్గాలు తెలిపాయి. కాగా ఇద్దరు ఉద్యోగులు సుదీర్ఘకాలంగా చెన్నై ఆలయంలోనే పని చేయడం పట్ల కూడా విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదులందినట్లు తెలిసింది.

## జెత్వానీ కేసులో సుప్రీంను ఆశ్రయించిన విద్యాసాగర్


**న్యూఢిల్లీ, నవంబర్ 5 (జనంసాక్షి) :** ముంబై నటి కాదంబరి జెత్వానీ వ్యవహారంలో ప్రధాన నిందితుడు కుక్కల విద్యాసాగర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన అరెస్టును సమర్థిస్తూ... ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గత నెల 10న ఇచ్చిన తీర్పును సుప్రీంలో విద్యాసాగర్ సవాల్ చేశారు. విద్యాసాగర్ పిటిషన్‌పై జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ అరవింద్ కుమార్‌ల ధర్మాసనం విచారణ జరిపింది. ట్రయల్ కోర్టులో ఇప్పటికే బెయిల్ అప్లికేషన్ దాఖలు చేసినట్లు సుప్రీంకోర్టుకు విద్యాసాగర్ తరపు న్యాయవాదులు చెప్పారు. బెయిల్ అప్లికేషన్‌పై త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని విద్యాసాగర్



న్యాయవాదులు విజ్ఞప్తి చేశారు. మూడు వారాల్లో బెయిల్ అప్లికేషన్‌పై నిర్ణయం తీసుకోవాలని లోయర్ కోర్టుకు ధర్మాసనం మార్గదర్శకాలు ఇచ్చింది. అలాగే ప్రతివాదులకు సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

## డిసెంబర్‌లో ప్రోబా-3 లాంచ్

**న్యూఢిల్లీ, నవంబర్ 5 (జనంసాక్షి) :** ఇస్రో(ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్) డిసెంబర్‌లో యూరోపియన్ యూనియన్స్ ప్రోబా 3ను లాంచ్ చేయనున్నట్లు కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మంగళవారం తెలిపారు. న్యూఢిల్లీలో ఇండియన్ స్పేస్ కాంక్లేవ్ 3.0లో ఆయన మాట్లాడారు. ఇండియాకు చెందిన స్పేస్ సైంటిస్టులు యూరోప్‌తో కలిసి సూర్యుడికి సంబంధించిన మిస్టరీలను కనుగొంటారని పేర్కొన్నారు. ప్రోబా-3 పీఎస్ఎల్వీతో లాంచ్ చేయబడుతుందని.. ఇస్రో దీన్ని ఆపరేట్ చేయనున్నట్లు తెలిపారు. సూర్యుడి సోలార్ రిమ్ వద్ద ఉన్న మందమైన కొరోనాను ఈ ప్రయోగం స్టడీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. శ్రీహరి కోట నుంచి అంతరిక్షానికి డిసెంబర్‌లో ప్రోబా-3ను పంపనున్నామన్నారు. ఇస్రో, యూరోపియన్ యూనియన్ స్పేస్ సైంటిస్టులు ఉమ్మడిగా సూర్యుడి



వద్ద ఉన్న వాతావరణాన్ని స్టడీ చేస్తారని తెలిపారు. ప్రోబా-3 రెండు శాటిలైట్‌లతో పనిచేస్తూ 144 మీటర్ల సోలార్ కొరొనాగ్రాఫ్‌ను ఉత్పన్నం చేయనున్నాయి. దీంతో సూర్యుడి సోలార్ డిస్క్ నుంచి వెలువడే కాంతి సమయంలో కొరొనాను స్టడీ చేయవచ్చన్నారు. వచ్చే కొన్నేళ్లలో గ్లోబల్ స్పేస్ ఎకనమీకి భారత్ తన సహకారాన్ని 2 శాతం నుంచి 10 శాతానికి పెంచున్నందని ఆయన తెలిపారు.

## జార్ఖండ్ సహా మూడు రాష్ట్రాల్లో సీబీఐ దాడులు

- భారీగా నగదు, కేజీ బంగారం స్వాధీనం

**న్యూఢిల్లీ, నవంబర్ 5 (జనంసాక్షి) :** అసెంబ్లీ ఎన్నికల వేళ జార్ఖండ్ లో సీబీఐ దాడులు కలకలం రేపాయి. రాష్ట్రంలో జరిగిన రూ.1200 కోట్ల అక్రమ మైనింగ్ స్కామ్ కు సంబంధించిన కేసులో సీబీఐ మంగళవారం దాడులు నిర్వహించింది. జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, బిహార్ రాష్ట్రాల్లోని 16 ప్రాంతాల్లో సోదాలు చేపట్టింది. జార?ండ్‌లోని సాహిబ్‌గంజ్, పాకూర్, రాజ్‌మహల్ జిల్లాలతో పాటు కోల్‌కతా, పాట్నాల్లో దాడులు చేసింది. ఈ తనిఖీల్లో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి రూ.50 లక్షల నగదు, ఒక కేజీ బంగారం, కిలో వెండి, పలు ఆస్తులకు సంబంధించిన పత్రాలను సీబీఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుతో సంబంధమున్న అనుమానితులు, వారి సన్నిహితుల ఇళ్లల్లో సోదాలు జరిగినట్టు తెలుస్తోంది. జార్ఖండ్‌లో ప్రసిద్ధి చెందిన నింబు పహాడ్ ప్రాంతంలో అక్రమ మైనింగ్ జరిగినట్టు ఆరోపణలున్నాయి. ఇక్కడ ఉన్న విలువైన రాళ్లను అనుమతి లేకుండా వెలికితీసి అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయిస్తున్నట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో జార్ఖండ్ హైకోర్టు ఆదేశాల మేరకు 2023 నవంబర్ 23న సీబీఐ కేసు నమోదు చేసింది. సీఎం హేమంత్ సోరెన్‌కు సన్నిహితుడైన పంకజ్ మిశ్రాను నిందితుడిగా చేర్చింది. ఈ కేసును సీబీఐతో పాటు ఈడీ కూడా విచారిస్తోంది. పంకజ్ మిశ్రా విచారించిన ఈడీ గతంలోనే ఆయనను అరెస్ట్ చేసింది. ఈ నేపథ్యంలోనే మరోసారి దాడులు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## బెళగావిలో ఔరంగబేబు బ్యానర్ల ఏర్పాటు

- తీవ్ర ఉద్రిక్తత

**బెంగళూరు, నవంబర్ 5 (జనంసాక్షి) :** కర్ణాటకలోని బెళగావిలో ఏర్పాటు చేసిన ఓ బ్యానర్ తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. మొఘల్ పాలకుడు ఔరంగజేబు జయంతి సందర్భంగా గుర్తు తెలియని వక్తులు బెళగావిలోని షాహూ నగర్‌లో ఓ బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. అఖండ భారత్‌ను నిర్మించిన నిజమైన పాలకుడని, సుల్తాన్-ఇ-హింద్ అని అందులో పేర్కొన్నారు. దీనిపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో అక్కడ ఘర్షణ వాతావరణం ఏర్పడింది. మత ఘర్షణలు సృష్టించడానికే దీనిని ఏర్పాటు చేశారని ఆరోపించారు. అప్రమత్తమైన పోలీసులు ఆ బ్యానర్‌ను తొలిగించారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆ ప్రాంతంతో భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. దీంతో పరిస్థితి కాస్త సద్దుమనిగినట్లు కనిపించింది. అయితే బ్యానర్ నుంచి ఎందుకు తొలగించారని ప్రశ్నిస్తూ మరో వర్గానికి చెందిన కొందరు సోషల్ మీడియాలో పోస్టులు చేశారు. అక్కడే ఉన్న హిందూ జాతీయ వాది అయి వీర్ సావర్కర్ బ్యానర్‌ను ఎందుకు తీసేయలేదని నిలదీశారు. ఆ బ్యానర్‌ను వెంటనే తొలగించేకపోతే తామే ఆ పని చేస్తామంటూ హెచ్చరించారు. దీంతో పోలీసులు ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు.

## కెనడాలో హిందువుల భారీ నిరసన

- ఖలిస్థానీల దాడులపై ఆగ్రహం

**బ్రాంప్టన్, నవంబర్ 5 (జనంసాక్షి) :** కెనడాలోని బ్రాంప్టన్ నగరంలో హిందూ దేవాలయంపై ఖలిస్థానీ మద్దతుదారులు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తూ కెనడాలోని హిందువులు బ్రాంప్టన్‌లో మంగళవారం భారీ నిరసన తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 1000 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జస్టిన్ ట్రూడో ప్రభుత్వం వెంటనే నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై కెనడియన్ రాజకీయ నాయకులు, చట్ట అమలు సంస్థలపై ఒత్తిడి తీసుకురావాలని తెలిపారు. 'హిందూ కెనడియన్లు కెనడాకు చాలా విధేయులు. వారిపై జరుగుతున్న దాడులు సరైనవి కావు. ఈ విషయాన్ని ఇక్కడి రాజకీయ నాయకులందరూ గ్రహించాలి. కెనడా హిందువులకు రక్షణ కల్పించాలి. భారత్, కెనడాల మధ్య సంబంధాలు బలంగా ఉండాలని మేము కోరుకుంటున్నాం' అని నిరసనకారులు చెప్పారు. బ్రాంప్టన్‌లోని హిందూ దేవాలయంలో భక్తుల గుంపును లక్ష్యంగా చేసుకుని ఖలిస్థానీలు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో, భారత ప్రధాని నరేంద్ర మోడీలతో భారత విదేశాంగ శాఖ, ఒట్టావాలోని భారత్ హైకమిషన్ తీవ్రంగా ఖండించాయి.

## సంక్షిప్తంగా..



### పాఠశాలను సందర్శించిన జిల్లా సెక్టోరియల్ అధికారులు

**నాగిరెడ్డిపేట్,నవంబర్5(జనంసాక్షి)** మండలంలోని గోలిలింగాల ప్రాథమిక ఉన్నత పాఠశాలను జిల్లా సెక్టోరియల్ అధికారులు వేణుగోపాల్,వెంకటేశ్వర్లు మంగళవారం సందర్శించారు.దాంట్లో భాగంగా తరగతి గది విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పరిశీలించారు.పాఠశాలకు సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేసి పలు సూచనలు సలహాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎరువుల దుకాణాలు తనిఖీ



**నిజాంసాగర్ నవంబర్ 5 (జనంసాక్షి):** రైతులకు అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ అన్నారు. మంగళవారం నాడు మమ్మద్ నగర్ మండలంలోని ఎరువుల దుకాణాలను ఎరువుల గోధముల నిల్వలను ఆయన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదాముల్లో నిల్వ ఉంచిన ఎరువులను రిజిస్టర్లో ఎప్పటికప్పుడు పొందపరచాలని సూచించారు. రైతుల ఆధార్ కార్డు తీసుకొని ఈపివోఎస్ యంత్రాల ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల వ్యవసాయాధికారి అమర ప్రసాద్, విస్తీర్ణ అధికారి మధుసూదన రావు, తదితరులు ఉన్నారు.

### రాష్ట్రస్థాయి క్రీడాలకు నర్సింగాపూర్ విద్యార్థిని



**చందుర్తి(జనంసాక్షి) :** ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జోనల్ స్థాయిలో నిర్వహించిన లాంగ్ జంప్ , హై జంప్ అథ్లెటిక్స్ పోటీలలో మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని అర్పన పెల్లి అక్షయ రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు ఎంపికైంది. సోమవారం కరీంనగర్ జిల్లా రీజినల్ స్పోర్ట్స్ సెంటర్లో జోనల్ స్థాయిలో నిర్వహించిన లాంగ్ జంప్, హై జంప్ పోటీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి అక్షయ ద్వితీయ స్థానంలో నిలిచింది. రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న లాంగ్ జంప్ పోటీలలో పాల్గొననున్న అక్షయను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలసంకుల జితేందర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ అనిత, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినం దించారు.

### రాష్ట్ర స్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థిని

రామగుండం, జనంసాక్షి: అంతర్గం మండలంలోని లింగాపూర్ మోడల్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న శ్రీవల్లి రాష్ట్రస్థాయి షాట్పుట్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్స్ పాల్ సదానందం మంగళవారం ప్రకటనలో తెలిపారు.ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జల్లాలో జరిగిన ఎస్ జి ఎఫ్ పోటీలలో అండర్ 14 విభాగంలో ద్వితీయ స్థానం పొంది.ఈనెల 15 నుండి కమ్మంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన నుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావటంపట్ల పిడి శ్రీనివాస్. ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు.తోటివిద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారన్నారు.

# బకాయిలు చెల్లించండి

**ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.34వేల కోట్లు అందించండి.. లేకపోతే సింగరేణి మనుగడ కష్టం**

- సంస్థను ప్రై'వేటు'నుంచి రక్షించుకుందాం
- అభివృద్ధి చేసుకుని కార్మికుల హక్కులను కాపాడుకుందాం
- ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం
- ఏఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య




**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణిని ప్రైవేటీకరణ నుండి రక్షించుకుంటూ, సంస్థ అభివృద్ధి కోసం కార్మికులు, ఉద్యోగులు మరియు అధికారులు, యూనియన్ లు కలిసి కట్టుగా ఉంటూ ముందుకు పోదామని, భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా సింగరేణి సంస్థ మనుగడను కాపాడుకోవడానికి ఏఐటియుసి కృషి చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె ఓసిపి 5 లో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం బకాయి ఉన్న 34 వేల కోట్ల రూపాయలు చెల్లించాలని, లేకపోతే సంస్థ మనుగడ కొనసాగడం కష్టమని, కొత్త గనులు రావాలంటే సంస్థ కు బడ్జెట్ అవసరమని ఆయన అన్నారు. సింగరేణి లో గుర్తింపు సంఘం గా ఏఐటియుసి గెలిచిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి ని, ఉప ముఖ్యమంత్రి ని సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను ఇప్పించాలని కోరడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం ఈ నెల లో స్ట్రక్చర్ సమావేశం ఏర్పాటు చేసే అవకాశం ఉందని అందులో కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న సింగరేణి మనుగడ కోసం, కార్మికుల హక్కుల కోసం ఏఐటియుసి పోరాడుతుందని ఆయన అన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు మాట్లాడగా, నాయకులు జీగురు రవిందర్, ప్రభుదాస్, మాదన మహేష్, సంకె అశోక్, రంగు శ్రీనివాస్, ఎం చక్రపాణి, గండి ప్రసాద్, చంద తిరుపతి, ఎడవెల్లి రాజిరెడ్డి, మల్లం తిరుపతి, ఉదయ భాను, చీకటి అంజయ్య, ఎం.ఎ.గౌస్, మానాల శ్రీనివాస్, పర్లపెల్లి రామస్వామి, సోహెల్, బలుసు రవి, రెడ్డి వెంకట స్వామి, ఇజ్జగిరి రాజు, మడ్డి కిరణ్, ఎవిఎస్ ప్రకాశ్, సాంబమూర్తి, భక్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా సమావేశం కు ఏఐటియుసి లో పలు యూనియన్ లకు చెందిన నాయకులు, కార్యకర్తలు, కార్మికులు చేరగా వారికి సీతారామయ్య, పలువురు నాయకులు కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఏఐటియుసి లో చేరిన వారిలో నేరెళ్ళ సదయ్య, చింతల సత్యనారాయణ, గాజుల వెంకట స్వామి, కొమురయ్య, కుమార్ రెడ్డి, నాయిని సమ్మయ్య, రమేష్, జి.టి.వెంకటేశ్వర్లు, గంగయ్య, సుదీర్ గౌడ్, శ్యాం కుమార్, జే.తిరుపతి, ఎస్.నర్సయ్య, జే.అశోక్, వి.తిరుపతి, చింతల వెంకటేష్, సార్ల తిరుపతి, అంజయ్య, సదయ్య, రాంరెడ్డి, రవిందర్, రాజ్ కుమార్, మేకల రాజయ్య, గురువయ్య గౌడ్, దాసరి సురేష్, కిరణ్, ఆకుల రవి, సిహెచ్.శ్రీనివాస్, భాస్కర్, శ్రీను, రామక్రిష్ణ, రాయమల్లు లు ఉన్నారు. అదేవిధంగా ఓసిప 5 కి చెందిన ఎలక్ట్రీషియన్ కాంపెల్లి లక్ష్మణ్ 60 వ పుట్టిన రోజు సందర్భంగా సీతారామయ్య అతని తో కలిసి బర్త్ డే కేక్ ను కట్ చేసి లక్ష్మణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## కరీంనగర్‌నే రెండో రాజధానిని చేయాలి

**ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ డిమాండ్**

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 05 (జనంసాక్షి)** ఒకవేళ ప్రభుత్వం రాష్ట్రానికి రెండో రాజధానిని చేయాలనుకుంటే అది కరీంనగర్ జిల్లానే చేయాలని ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణు గోపాల్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు రోజుల క్రితం వరంగల్ జిల్లాలో పర్యటించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లా ను రాష్ట్రానికి రెండో రాజధాని చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఒకవేళ అదే నిజమైతే కరీంనగర్ జిల్లాకే ఆ అర్హత ఉందని ఉత్తర తెలంగాణకే కరీంనగర్ కేంద్ర బిందువుగా ఉందన్నారు. మెదక్ ,నిజాంబాద్, అదిలాబాద్, వరంగల్ జిల్లాలు కరీంనగర్ చుట్టూ ఉన్నాయన్నారు. భౌగోళికంగా చూసినప్పటికీ రాష్ట్రానికి రెండో రాజధాని కి కరీంనగర్ జిల్లా నే అనుకూలంగా ఉందన్నారు. వరంగల్ పక్కన ఒక ఖమ్మం మాత్రమే ఉందని వరంగల్ ను రెండో రాజధాని చేస్తామనడం సరికాదన్నారు.తెలంగాణ ఉద్యమానికి కేంద్ర బిందు కరీంనగర్ రే అని ఇక్కడ అన్ని రకాల వసతులు ఉన్నాయన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కరీంనగర్ జిల్లాకే అన్యాయం జరిగిందని కరీంనగర్ జిల్లా నుండి నాలుగు ఐదు జిల్లాలకు పాలు, నీరు సరఫరా ఇక్కడి నుంచి వెళ్తుందన్నారు. రెండో రాజధాని అంశంపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మాజీమంత్రి , కరీంనగర్ ప్రస్తుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎంపీ వినోద్ కుమార్, కరీంనగర్ మేయర్ సునీల్ రావు, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ లు స్పందించాలనీ, విషయంపై అభిప్రాయాలు చెప్పాలని కోరారు. కరీంనగర్ ప్రజలు కూడా ఆలోచించాలని తెలంగాణ వచ్చినంక కరీంనగర్ కు స్మార్ట్ సిటీ మాత్రమే వచ్చిందని విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు ఒకటి కూడా కరీంనగర్ రాలేద న్నారు. రాజకీయ పార్టీలు, బీసీ, ప్రజ సంఘాలు, నోరు విప్పి మాట్లాడాలని రెండో రాజధాని అంశంపై ప్రజామిత్ర ప్రోగ్రాం ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ను త్వరలో ఏర్పాటు చేస్తానన్నారు. ఈ మీడియా సమావేశంలో బోయిన్పల్లి చంద్రయ్య, సిగిరి శ్రీధర్, నల్లల శ్రీనివాస్, ఉప్పులేటి లక్ష్మణ్, రవీందర్ యాదవ్, కొమురయ్య, చంద్రశేఖర్, రామ్ రెడ్డి, లు పాల్గొన్నారు.

## ఇది పేదల పెన్నిధి ప్రభుత్వం

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులకు పాలాభిషేకం**



**జమ్మికుంట(జనంసాక్షి):**కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి ,ఎస్టి ,బీసీ ,మైనార్టీ, మహిళా సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థుల కోసం 40% డైట్, కాస్మోటిక్స్ చార్జీలను పెంచి ,మరింత మంచి పౌష్టికాహారం అందించేందుకు కొత్త డైట్ ను సిద్ధం చేసింది.ఇందుకు కృతజ్ఞతగా జమ్మికుంట లోని బాలుర వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులు, ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు ఇటీవల డైట్, కాస్మోటిక్స్ చార్జీలను పెంచినందులకు సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ చిత్రపటానికి ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారుజమ్మికుంట పట్టణ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు ఎం.డి ఇమ్రాన్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం విద్యార్థులపై చూపిన నిర్లక్ష్యాన్ని గుర్తు చేస్తూ మండిపడ్డారు.. బి ఆర్ ఎస్ అహంకార పాలనకు వ్యతిరేకంగా ఆనాడు విద్యార్థులు, నిరుద్యోగులు ఉద్యమాలను చేశాన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి.సలీం, ఎగ్గని శ్రీనివాస్,చిన్నింటి నాగేంద్ర, పోతుల శ్రీనివాస్,చంద్రగిరి శ్రీనివాస్, చిలివేరు రాజమౌళి,గొట్టే ప్రభుదాస్,చెంచల శ్రీనివాస్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి,బిసాడి వంశీ, గడ్డం రమేష్,గుల్లీ సమ్మయ్య, గుర్రపు ప్రవీణ్,ఉప్పుల సాంబశిరెడ్డి, ఎండి.అలీమ్ ,లోకిని అంజి,పనికెల శ్రీకాంత్,కొండ రాజు,జీయాఉల్అలీ, ఏ.శ్రీను, రాకేష్ కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**కరీంనగర్ ప్రతినిధి, నవంబర్ 05 (జనంసాక్షి):** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఇందులో 117 మంది లబ్ధిదారులకు రూ.27,73,592 విలువ గల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్ రావు,కొత్తపెల్లి చైర్మన్ రుద్రరాజు, నగర బి. ఆర్. ఎస్. పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు గందె మహేష్, ఐలేందర్ యాదవ్, తుల బాలయ్య, ఎదుల్ల రాజశేఖర్, నాంపల్లి శ్రీనివాస్, సుధగోని కృష్ణ గౌడ్, దుర్శేడు మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల మహా పాదయాత్రను విజయవంతం చేయండి:పురుమల్ల శ్రీనివాస్

**గోడ పత్రికలు ఆవిష్కరణ**

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 05 (జనంసాక్షి)** మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ భవన్లో తెలంగాణ ఉద్యమకారుల మహా పాదయాత్ర విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ పురమళ్ళ శ్రీనివాస్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈనెల 27, 28 అమరవీరుల స్థూపం నుండి వేములవాడ దేవస్థానం వరకు జరిగే తెలంగాణ ఉద్యమకారుల మహాపాదయాత్ర లో రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఉద్యమకారులు రాబోతున్నారు. ఈ బహుత్తరమైన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీలకతీతంగా వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి, రాష్ట్ర నాయకులు ఐల ప్రసన్న, కారుపాకల మున్న కరీంనగర్ నియోజకవర్గం అధ్యక్షులు జంగాపల్లి కుమార్, మునక్కా జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉమారాణి, మహాదేవుని భార్గవి, కంజర్ల రేణుక, జిల్లా మేకల మాధవి, అధికార ప్రతినిధి కె.విద్యాసాగర్, బూడిద వినోద్ కుమార్, మల్యాల తిరుపతి, కుడిది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలి

**మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

**సుల్తానాబాద్,నవంబర్ 05(జనంసాక్షి) :** రోడ్డు పనులు నాణ్యతతో నిబంధనల ప్రకారం చేపట్టాలని సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని చెరువు కట్ట నుండి నూతనంగా నిర్మాణం చేపడుతున్న రోడ్డు ను ఏ ఈ సతీష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలో ప్రజలకు ఆధునిక సౌకర్యాలు కల్పించాలనే సంకల్పంతో స్థానిక పెద్దపెల్లి శాసనసభ్యులు విజయ రమణారావు, మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ప్రత్యేక చొరవతో రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నారని ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిర్మాణ పనులను చేపట్టాలని కాంట్రాక్టర్ కు సూచించారు. నిత్యం రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తామని ప్రతి మెటీరియల్ నాణ్యత ఉన్నది అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నిషాద్ రఫీక్, మున్సిపల్ సిబ్బంది కాలనీ ప్రజలు, పలువురు పాల్గొన్నారు.






### ఎన్యూమరేటర్లు.. సూపర్ వైజర్లకు శిక్షణ

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణశ్రీ..**

**గోదావరిఖని,జనంసాక్షి:** సమగ్రకుటుంబ సర్వే ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు ఎన్ టి పి సి మిలీనియం హాల్లో మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ, రామగుండం మండల తహసీల్దార్ కుమార స్వామి, రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు, మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య , ఎ సి పి శ్రీధర్ ప్రసాద్, టి పి ఎస్ నవీన్ సూపరింటెండెంట్ ఆనీ జనేయులు, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ లింగారెడ్డి శిక్షణ ఇచ్చారు.కాగా రేపటి నుండి ఇంటింటికి వస్తున్న సిబ్బందికి పూర్తి వివరాలు అందించి సహకరించాలని గృహస్థులను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ అరుణ శ్రీ కోరారు. ఆధార్, ఆహార భద్రతా కార్డు, ధరణి తదితర వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

## వికీపీడియాకు కేంద్రం నోటీసులు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ప్రముఖ వ్యక్తులు.. చారిత్రక కట్టడాలు.. ప్రముఖ ప్రదేశాలు.. ఇలా ఏ సమాచారం కావాలన్నా ముందుగా గుర్తొచ్చేది వికీపీడియా. ఈ ఎన్‌సైక్లోపీడియా మనకు చితంగా సమాచారన్ని అందిస్తోన్న విషయం తెలిసిందే. అయితే, ఈ వికీపీడియాకు కేంద్రం నోటీసులు జారీ చేసింది. ఇందులో కచ్చితత్వం లేని సమాచారం ఉంటోందన్న ఫిర్యాదుల మేరకు నోటీసులు పంపింది. వికీపీడియాలో పక్షపాతంగా సమాచారం ఉంటోందని పలువురు నుంచి ఫిర్యాదులు అందినట్లు కేంద్రం నోటీసుల్లో తెలిపింది. చిన్న సంపాదకులకు, సంస్థలకు కూడా కంటెంట్‌పై ఎడిటోరియల్ నియంత్రణ ఉంటుందని.. వికీపీడియాకు ఆ వ్యవస్థ ఎందుకు లేదని ప్రశ్నించింది. వికీపీడియాను మధ్యవర్తిగా కాకుండా.. పబ్లిషర్‌గా ఎందుకు పరిగణించకూడదని ప్రశ్నించింది. కొంతమంది వ్యక్తులతో కూడిన బృందానికి మాత్రమే ఈ పేజీల్లోని సమాచారంపై నియంత్రణ ఉందనే అభిప్రాయం ప్రజల్లో ఉందని పేర్కొంది. కాగా, ఇటీవలే వికీపీడియా న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. ప్రముఖ న్యూస్ ఏజెన్సీ ఏఎన్‌ఐ కూడా వికీపీడియాపై కోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు దావా వేసింది. ఈ విషయంలో ఢిల్లీ హైకోర్టు వికీపీడియాపై ఆగ్రహం కూడా వ్యక్తం చేసింది.

## ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం



**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, టి జ్యోతి, భూపాల్**

**గోదావరిఖని, జనంసాక్షి:** శ్రామిక భవన్లో సిపిఎం పెద్దపెల్లి జిల్లా కమిటీ సమావేశం ఎరవల్లి ముత్యంరావు అధ్యక్షతన జరిగింది, ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ ఎస్ వీరయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళలకు ఫ్రీ బస్సు పథకం తప్ప ఇచ్చిన 06 గ్యారంటీలో ఏవి కూడా ఇప్పటి వరకు అమలు కాలేదని అన్నారు. కాబట్టి వెంటనే ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ కూడా నెరవేర్చాలని అన్నారు అదే విధంగా రైతులకు, వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న బొగ్గు బ్లాక్ లను ప్రైవేటుపరం చేయకుండా సింగరేణి సంస్థకే అప్పగించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది కాబట్టి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలి కానీ ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో చేయలేదని కాబట్టి వెంటనే ఆదిశగా ప్రభుత్వం కృషి చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు రాష్ట్ర వ్యాప్తంగా కూడా ప్రభుత్వ హాస్టల్స్ లో విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించి వారి సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని. ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేకపోతే రానున్న రోజుల్లో ప్రజల సమస్యల పరిష్కారానికై సిపిఎం పార్టీ ఎల్లప్పుడు ముందుండి పోరాడుతుందని అందులో ప్రజలందరూ కూడా భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జ్యోతి , రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి వై యాకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ ముత్యంరావు, ఏ మహేశ్వరి, ఎం రమాచారి, వేల్పుల కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు మండే శ్రీనివాస్, మేదరి సారయ్య, బి గణేష్, ఎస్ రవీందర్, కే అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## దోషులను తప్పించేందుకు కుట్ర

**కేంద్ర మంత్రిని కలిసిన ఇల్లందు బాధిత విలేకరి సుదర్శన్**



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 05 (జనంసాక్షి)** తనను హత్య చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తులను అరెస్టు చేసే విషయంలో పోలీసులు విచారణ పేరిట కాలయాపన చేస్తున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల విలేఖరి నిట్ట సుదర్శన్ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తెచ్చారు. ఈ కేసులో తనకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేకుండా పో యిందన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టే విధంగా సంబంధిత ఉన్నతాధికారులకు సూచన చేయాలని అభ్యర్థించారు. మంగళవారం బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా నాయకులు న్యాలకొండ అనిల్ రావ్, తాడూరు కరుణాకర్, శివనాద్రి ప్రమోద్ కుమార్, టి. సత్యనారాయణ, దారం జగన్నాథరెడ్డి, ఆడెపు లక్ష్మీనారాయణ, మొగురం రమేష్ తదితరులతో ఆయన కేంద్రమంత్రిని కలిశారు.దాడికి సంబంధించి సూత్రాదారుల్లో స్థానిక ఎమ్మెల్యే అనుచరులు , రౌడీ షీటర్లు, డీఎస్పీ సమీప బంధువు ఉండడంతో కేసును నీరుగార్చేందుకు శత విధాలా ప్రయత్నాలు జరుగుతున్నాయనిసుదర్శన్ కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. స్థానిక డీఎస్పీ మొదటి నుండి కేసును నీరుగార్చేందుకు, నిందితులను కేసు నుండి తప్పించేందుకు ప్రయత్నిస్తున్నారని సుదర్శన్ ఆరోపించారు. ఎమ్మెల్యే సమీప బంధువు నాగేశ్వరరావు, అనుచరుడు ఆముదాల ప్రసాద్ ఈ కేసులో ఏ-8 గా ఉన్న విషయాన్ని బాధితుడు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. స్పష్టమైన ఆధారాలు వీడియో ఫుటేజ్ రూపంలో ఉన్నప్పటికీ, అందులో కొందరిని కేసులో పేర్కొనకుండా డీఎస్పీ కిందిస్థాయి పోలీసులపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని సుదర్శన్ ఆరోపించారు. తనపై దాడికి పాల్పడిన వారిపై హత్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు కాగా, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణ బాధ్యత డిఎస్పీపై ఉన్నప్పటికీ, ఆయన ఆ బాధ్యత ను విస్మరించారని అన్నారు.ఈ విషయంలో నిష్పాక్షిక విచారణ జరిగేలా చూసేందుకు, సంబంధిత అధికారులతో మాట్లాడతానని కేంద్ర మంత్రి బండి సంజయ్ సుదర్శన్ తో పాటు, డబ్ల్యూజేఐ ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు.

## అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాలు

**పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో దివ్యాంగులకు ఏర్పాటు చేసిన నిర్ధారణ శిబిరం,ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,నవంబర్ 05(జనంసాక్షి) :** జిల్లాలోని అర్హులైన దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు అందే విధంగా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో అలింకో సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక నిర్ధారణ శిబిరాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నవంబర్ 5, 6, 7 తేదీలలో జిల్లాలో దివ్యాంగుల ఉపకరణాల పంపిణీ కోసం ప్రత్యేక నిర్ధారణ శిబిరాలను 3 అసెంబ్లీ సెగ్మెంట్లలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రత్యేక నిర్ధారణ శిబిరానికి వచ్చిన ప్రతి దివ్యాంగుడికి అర్హత మేరకు అవసరమైన ఉపకారణాలు అందేలా వివరాలు పక్కాగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. కమాన్ పూర్ మండలం పెరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, మార్కెట్ సెక్రటరీ పృధ్వీరాజ్ , కమాన్పూర్ ఆర్ ఐ గౌతమ్, ఐకెపి కేంద్రం నిర్వాహకులు, మహిళా సంఘాలు సంబంధిత అధికారులుపాల్గొన్నారు.



## మైదానంలో పిడుగుపాటు..
# ఆటగాడు మృతి


ఫుట్‌బాల్ మ్యాచ్ జరుగుతుండగా మైదానంలో ఒక్కసారిగా పిడుగు పడింది. దీంతో ఓ ఆటగాడు చనిపోయాడు. అలాగే రిఫరీ సహా పలువురు ఆటగాళ్లు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన ఆటగాళ్లను, రిఫరీని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆదివారం నాడు జరిగిన ఈ ఘటనతో క్రీడా ప్రపంచంలో విషాద ఘటనగా పేర్కోవచ్చు. ఫుట్‌బాల్ మ్యాచ్ జరుగుతుండగా.. మైదానంలో ఒక్కసారిగా పిడుగు పడింది. పిడుగు పాటు కారణంగా ఒక ఆటగాడు మరణించాడు. అంతేకాకుండా, రిఫరీ సహా పలువురు ఆటగాళ్లు తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన ఆటగాళ్లను, రిఫరీని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషాద ఘటన పెరూలో జరిగింది. నవంబర్ 3న, పెరూలోని చిల్కాలో రెండు దేశీయ క్లబ్‌లు జువెంటుడ్ బెల్లావిస్టా, ఫామిలియా చొక్కా మధ్య మ్యాచ్ జరుగుతోంది. ఈ సమయంలో ఈ ప్రమాదం జరిగింది. మ్యాచ్ ప్రథమార్థం జరుగుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ సమయంలో జువెంటుడ్ బెల్లావిస్టా మ్యాచ్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది. ఈ సమయంలో వాతావరణం మరింత దిగజారడంతో.. రెఫరీ విజిల్ వేసి గేమ్‌ను నిలిపివేశాడు. అలాగే ఆటగాళ్లను మైదానం వీడాల్సిందిగా కోరారు. ఈ సమయంలో ఆటగాళ్లు వెళ్లిపోతుండగా ఒక్కసారిగా పిడుగు పడింది. ఈ మెరుపు 39 ఏళ్ల ఆటగాడు జోస్ హ్యూగో డి లా క్రూజ్ మెసాపై పడింది. దాంతో అతడు చనిపోయాడు. మెరుపు కారణంగా, రిఫరీతో సహా 5 మంది ఆటగాళ్లు కలిసి మైదానంలో పడిపోయారు. ఈ ప్రమాదంలో 40 ఏళ్ల గోల్ కీపర్ జువాన్ చోకా తీవ్రంగా కాలిపోయాడు. అతని శరీరంపై కాలిన గాయాలున్నాయి. మెరుపు దాడి తర్వాత, మైదానంలో పడిపోయిన ఆటగాళ్లలో ఒకరిద్దరు లేచేందుకు ప్రయత్నించారు. గాయపడిన ఆటగాళ్లంతా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పిడుగుపాటుకు ఫుట్‌బాల్ క్రీడాకారుడు మృతి చెందడం ఇదే తొలిసారి కాదు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇండోనేషియాలోని పశ్చిమ జావాలోని సిలివాంగి స్టేడియంలో స్నేహపూర్వక ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. అప్పుడు 35 ఏళ్ల సెప్టెన్ రహరాజా అకస్మాత్తుగా పిడుగుపాటు కారణంగా మరణించాడు. దీంతో రహరాజుకు గాయాలయ్యాయి. ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# రాహుల్‌కు చోటు దక్కేనా?

న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ కోల్పోయిన విషయం తెలిసిందే. సొంతగడ్డపై సిరీస్ కోల్పోవడమే కాకుండా.. వైట్ వాష్ ఇవ్వడంతో భారత జట్టుపై విమర్శల వర్షం కురుస్తోంది. కివీస్ టెస్ట్ సిరీస్ ఘోర వైఫల్యం నేపథ్యంలో టీమిండియా మేనేజ్‌మెంట్ దిద్దుబాటు చర్యలకు దిగింది. ఈ క్రమంలో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ముందు టీమ్ మేనేజ్‌మెంట్ కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాటర్లు కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్‌లను వారం ముందుగానే కంగారో గడ్డపైకి పంపనుంది. న్యూజిలాండ్ సిరీస్‌లోని మొదటి టెస్టులో ఆడిన కేఎల్ రాహుల్ పూర్తిగా నిరాశపరిచాడు. మొదటి ఇన్నింగ్స్‌లో డకౌట్ కాగా.. రెండో ఇన్నింగ్స్‌లో 12 రన్స్ చేశాడు. గిల్ అందుబాటులోకి రావడం, పేలవ ఫామ్ కారణంగా.. మిగితా రెండు మ్యాచ్‌లకు బెంచ్‌కే పరిమితం అయ్యాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024కి ఎంపికైన రాహుల్.. ప్రాక్టీస్ కోసం ముందుగానే ఆస్ట్రేలియా గడ్డపై అడుగుపెట్టనున్నాడు. నవంబర్ 7 నుంచి ఆస్ట్రేలియా-ఎతో జరగనున్న రెండో టెస్టు లో రాహుల్ ఆడే అవకాశాలు ఉన్నాయి. ఆస్ట్రేలియాలో 5 టెస్టులు ఆడిన రాహుల్.. 187 పరుగులు మాత్రమే చేశాడు. ప్రస్తుతం తీవ్ర పోటీ ఉన్న నేపథ్యంలో రాహుల్‌కు తుది జట్టు లో చోటు దక్కుతుందో లేదో చూడాలి. యువ వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ తొలిసారి ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నాడు. విదేశీ గడ్డపై ఆడిన అనుభవం జురెల్‌కు లేకపోవడంతో అక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు ముందుగానే ఆస్ట్రేలియాకు పంపిస్తోంది. జురెల్ కూడా ఆస్ట్రేలియా-ఎతో జరగనున్న రెండో టెస్టులో ఆడను న్నాడని తెలుస్తోంది. నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా భారంత్, ఆస్ట్రేలియా తొలి టెస్టు ఆరంభం కానుంది. ఈ సిరీస్ టీమిండియాకు ఎంతో కీలకం అన్న విషయం తెలిసిందే.



## కోహ్లీ, రోహిత్ భవితవ్యం మరికొన్ని రోజుల్లో తేలిపోనుంది: గవాస్కర్



టీమిండియా సీనియర్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల భవితవ్యం మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానున్న ఆస్ట్రేలియా సిరీస్‌తో తేలిపోనుందని క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ చెప్పారు. ఈ ఇద్దరు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో రాణిస్తే మరికొంతకాలం ఆడే అవకాశం ఉంటుందన్నారు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్‌ను గెలవడంపైనే దృష్టి సారించాలని, ఆ తర్వాతే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ గురించి ఆలోచించాలని సన్నీ సూచించారు. మొన్నటివరకు అత్యంత బలంగా ఉందనిపించిన భారత జట్టుకు ఇప్పుడు కఠిన సవాల్ ఎదురుకానుందని గవాస్కర్ అన్నారు.సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ.. 'ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్‌ను గెలవడంపైనే దృష్టి సారించాలని నేను ఇప్పటికే చెప్పా. ఎలా గెలవన్నది పక్కన పెడితే.. సిరీస్ మాత్రం కచ్చితంగా నెగ్గాలి. ఆ తర్వాతే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ గురించి ఆలోచించాలి. మొన్నటివరకు బలంగా ఉందనిపించిన భారత జట్టుకు ఇప్పుడు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో కఠిన సవాల్ ఎదురుకానుంది. గత కొన్నేళ్లుగా అద్భుతంగా ఆడిన సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇటీవల తమ స్థాయి తగ్గ ప్రదర్శన చేయలేదు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియాను ఓడించిన టీమిండియా.. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో ఓడుతుందని ఎవరూ ఊహించలేదు. సీనియర్లు రోహిత్, కోహ్లీ కూడా భారీగా పరుగులు చేయలేదు. అందుకే ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ వీరి భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ఆస్ట్రేలియాలో పేస్‌కు ఎదురొడ్డి నిలవాలంటే మాటలు కాదు. రోహిత్, కోహ్లీలు తమా సత్తాను నిరూపించుకొని కొనసాగుతారా? లేదా? చూడాలి' అని అన్నాడు.

## టీమిండియాకి శిఖర్ ధావన్ సపోర్ట్

న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌లో వైట్ వాష్ అయ్యాక టీమిండియా, డబ్ల్యూటీసీ ఫైనల్ చేరేందుకు 8 శాతం మాత్రమే అవకాశం ఉందని క్రికెట్ ఎక్స్‌పర్ట్స్ అంచనా వేశారు. 2017 నుంచి వరుసగా నాలుగు సార్లు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కైవసం చేసుకుంది భారత జట్టు.. 2018-19 ఆస్ట్రేలియా పర్యటనలో ఆసీస్‌ని చిత్తు చేసిన భారత జట్టు, 2020-21 ట్రోఫీలో మొదటి టెస్టు పరాజయం తర్వాత మూడు టెస్టుల్లో రెండింట్లో గెలిచి.. 2-1 తేడాతో సిరీస్ గెలిచింది.. ఆడిలైడ్ టెస్టులో 36/9 స్కోరుతో కుప్పకూలడం, కెప్టెన్ విరాట్ కోహ్లీ వ్యక్తిగత కారణాలతో టూర్ నుంచి వెనక్కి వచ్చేయడంతో భారత జట్టు, 4-0 తేడాతో సిరీస్ ఓడుతుందని అంచనా వేశారు ఆసీస్ మాజీ క్రికెటర్లు. అయితే అజింకా రహానే కెప్టెన్సీలోని భారత జట్టు ఆ అంచనాలను తలకిందులు చేసింది. మెల్‌బోర్న్ టెస్టులో గెలిచి ఊహించని కమ్‌బ్యాక్ ఇచ్చిన భారత్, సిడ్నీ టెస్టుని డ్రా చేసుకుంది. 31 ఏళ్ల తర్వాత గబ్బా కోటను కూల్చి, టెస్టు సిరీస్‌ని కైవసం చేసుకుంది.

## వినాయక్ శుక్లా విధ్వంసం



రోహిత్ శర్మ హిట్‌మ్యాన్‌గా పేరు తెచ్చుకోవడానికి కారణం అతని భారీ సిక్సర్లు అనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ, అతని రీసెంట్ ఫామ్ చాలా దారుణంగా పడిపోయింది. సిక్సర్లు కొట్టడంలోనే కాదు.. క్రీజులో నిలవడం కూడా అతనికి కష్టంగా మారింది. రోహిత్ శర్మ వైఫల్యం మధ్య, తన తుఫాను హిట్టింగ్‌తో విధ్వంసం సృష్టించిన ఒక భారతీయ క్రికెటర్ సంచలనంగా మారాడు. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఈ భారత క్రికెటర్ ఇప్పుడు భారత్‌ను వదిలి ఓమన్‌కు ఆడుతున్నాడు. ఈ ఆటగాడు తన ప్రాణాంతక బ్యాటింగ్‌తో టీమ్ ఇండియాకు చాలా నష్టం కలిగించాడు. హాంకాంగ్ ఇంటర్నేషనల్ సిక్స్‌లలో అత్యధిక సిక్సర్లు కొట్టి, అత్యధిక పరుగులు చేసిన రైట్ హ్యాండ్ బ్యాట్స్‌మెన్ వినాయక్ శుక్లా గురించి ఇప్పుడు మాట్లాడుతున్నాం. క్రికెట్ అభిమానులకు వినాయక్ శుక్లా పేరు తెలియదు, కానీ, ఇప్పుడు ఈ ఆటగాడు తన తుఫాను బ్యాటింగ్‌తో ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచి, సంచలనంగా మారాడు. వినాయక్ శుక్లా హాంకాంగ్ ఇంటర్నేషనల్ సిక్స్ టోర్నమెంట్‌లో ఆడిన 6 ఇన్నింగ్స్‌ల్లో అత్యధికంగా 275 పరుగులు చేశాడు. ఈ 275 పరుగులు కేవలం 73 బంతుల్లోనే నమోదు కావడం పెద్ద విషయం. శుక్లా సగటు 137.50గా నమోదైంది. అతను 4 మ్యాచ్‌ల్లో అర్ధ సెంచరీలు సాధించాడు. టోర్నమెంట్‌లో అత్యధికంగా 32 సిక్సర్లు, 17 ఫోర్లు కొట్టాడు. వినాయక్ శుక్లా బ్యాటింగ్ స్ట్రైక్ రేట్ 376.71గా నిలిచింది.



# 2036 ఒలింపిక్స్ భారత్‌లో?

### అధికారికంగా బిడ్ చేసిన ప్రభుత్వం

ప్రపంచంలో అత్యున్నత క్రీడావేదిక "ఒలింపిక్స్"ని భారత్ నిర్వహించే అవకాశం కనిపిస్తోంది. భారత ఒలింపిక్స్ అసోసియేషన్(ఐఓఏ) 2036లో భారత దేశంలో ఒలింపిక్స్ క్రీడలు నిర్వహించేందుకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఓసీ)కి అధికారికంగా ఒక లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ని పంపింది.

ఒలింపిక్స్‌ని నిర్వహించేందుకు ఆసక్తి వ్యక్తం చేసింది. 2036లో పారాలింపిక్స్ క్రీడలు జరుగుతాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. 2036లో భారత్ ఒలింపిక్స్, పారాలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వాలనే ప్రధాని నరేంద్రమోడీ కలలకు ఇది అద్దంపడుతోంది. ఒక వేళ ఈ అవకాశం లభిస్తే భారత్‌లో యువత సాధికారత, ఆర్థిక వృద్ధి, సామాజిక పురోగతి పెంపొందించే విషయంలో ప్రయోజనాలను తీసుకురాగలదు. పలు సందర్భాల్లో ఈ క్రీడల నిర్వహణ గురించి ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పారిస్ ఒలింపిక్స్ అథ్లెట్లతో జరిగిన సంభాషణల్లో 2036 ఒలింపిక్స్ నిర్వహణ గురించి మాట్లాడారు. "భారతదేశం 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఈ విషయంలో, గత ఒలింపిక్స్‌లో ఆడిన అథ్లెట్ల నుండి ఇన్‌పుట్ చాలా ముఖ్యం. మీరందరూ చాలా విషయాలను గమనించి, అనుభవించి ఉంటారు. మేము దీనిని డాక్యుమెంట్ చేసి ప్రభుత్వంతో పంచుకోవాలనుకుంటు న్నాము." ప్రధాని అన్నారు.గతేడాది ముంబైలో జరిగిన 141వ ఐఓసీ సెషన్‌లో, 140 కోట్ల మంది భారతీయులు క్రీడలను నిర్వహించడానికి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. 2036 ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని మోడీ అన్నారు. ఇది 140 కోట్ల మంది భారతీయుల చిరకాల స్వప్నంగా ఆయన అభివర్ణించారు. ఇంటర్నేషనల్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ థామస్ బాచ్ కూడా భారత్ ఆసక్తిని సమర్థించారు.2036 ఒలింపిక్ క్రీడల్ని నిర్వహించడానికి భారత్‌తో పాటు మరో 10 దేశాలు ఆసక్తి చూపిస్తున్నాయి. మెక్సికో (మెక్సికో సిటీ, గ్వాడలజారా-మాంటెర్రే-టిజువానా), ఇండోనేషియా (నుసంతారా), టర్కీ (ఇస్తాంబుల్), ఇండియా (అహ్మదాబాద్), పోలాండ్ (వార్సా, క్రాకో), ఈజిప్ట్ ( కొత్త అడ్మినిస్ట్రేటివ్ క్యాపిటల్), దక్షిణ కొరియా (సియోల్-ఇంచియాన్) పోటీలో ఉన్నాయి.




# బడాబాబుల భూపందేరం

## రూ.100 కోట్ల భూమిలో.. రియాల్టర్ల పాగా

- భూదాన్ భూములను పట్టా భూములుగా మార్చి క్రయ విక్రయాలు
- రైతుల నుంచి రియల్టర్ల కొనుగోలు
- మరోసారి తెరపైకి భూదాన్ భూముల వ్యవహారం
- ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నా మాకు అభ్యంతరం లేదు


**షాద్ నగర్ (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట గ్రామ శివారులోని సర్వే నంబర్ 191 193లో 25 ఎకరాల భూదాన్ భూమి ప్రస్తుతం ఆ భూముల విలువ 100 కోట్ల పై మాటే అయితే 1972లో బోయిన్‌పల్లి రాంచంద్రయ్య గౌడ్ అదే గ్రామానికి చెందిన భూమి లేని నిరుపేద రైతులకు 25 ఎకరాల భూమిని భూదానం చేశారు కాలక్రమేన రానురాను 2005వ సంవత్సరంలో ఆ భూమిని పట్టా భూములుగా మార్చి క్రయవిక్రయాలు జరపడంతో బోయిన్ పల్లి రాంచంద్రయ్య మరణించారు తదానంతరం విషయం తెలుసుకున్న బోయిన్ పల్లి రాంచంద్రయ్య కుమారులు బోయిన్ పల్లి యాదగిరి గౌడ్ బోయిన్‌పల్లి నర్సింలుగౌడ్ అప్పటి జిల్లా కలెక్టర్ కార్యాల యంలో పిర్యాదు చేశారు అనంతరం కోర్టును ఆశ్రయించారు అయితే ప్రస్తుతం ధరణి రికార్డు మాత్రం బోయిన్‌పల్లి రాంచంద్ర య్య కుమారులైన బోయిన్‌పల్లి యాదగిరిగౌడ్ బోయిన్ పల్లి నర్సింహులు గౌడ్ పేరు మీద రికార్డు కొనసాగుతుంది 25 ఎకరాల భూమిని భూమిలేని రైతులకు ఇస్తే ఆ భూమిని పట్టాగా మార్చి క్రయవిక్రయాలు జరపడం ఏమిటని బోయిన్ పల్లి రాంచంద్రయ్య గౌడ్ కుమారులు బోయిన్‌పల్లి యాదగిరిగౌడ్, బోయిన్‌పల్లి నర్సింహులు గౌడ్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తమ తండ్రి మానవత్వంతో భూమిలేని నిరుపేద రైతులకు భూదానం చేస్తే ఇతర రియల్ ఎస్టేట్ వ్యాపా రులు జోక్యం చేసుకొని భూదాన్ భూములను వెంచర్లుగా ప్లాట్లుగా చేయ్యడం ఏమిటని తమ తండ్రి రైతులకు ఇచ్చినట్టు ఆ భూమి రైతులకు చెందితే తమకు సంతోషమేనని కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారు లకు చెందితే తము న్యాయపరంగా పోరాడుతామని అంటున్నారు రైతులకు లేదా ప్రభుత్వానికి లేదా తమకు చెందాలని రియల్ వ్యాపారులకు మాత్రం ఆ భూమిని దక్కనివ్వమని అంటున్నారు..





### భూదాన్ భూములను కాపాడుకుంటాం

**బోయిన్ పల్లి నర్సింలు గౌడ్**



1972వ సంవత్సరంలో తమ తండ్రి అయిన బోయిన్ పల్లి రామచంద్రయ్య గౌడ్ భూమి లేని నిరుపేద రైతులకు 25 ఎకరాల భూమిని ఇచ్చడని కానీ ఆ భూమిని రైతులకు కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు క్రయ విక్రయాలు జరపడం సమంజసం కాదని ఆ భూమి ప్రభుత్వా నికైనా తమకైనా రైతులకైనా చెందాలి కానీ రియల్ వ్యాపారులకు మాత్రం చెందనివ్వం అంటున్నారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

- నాలుగు డిఏలు విడుదల చేయాలి
- పిఆర్సిని అమలు చేయాలి
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవియన్ రెడ్డి డిమాండ్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి నవంబర్ 05 (జనంసాక్షి):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపులో భాగంగా ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష టిపియుఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాలుగు డీఏలు చెల్లింపు, పీఆర్సి అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు వంటి సమస్యలపై రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి మాట్లాడుతూ మొత్తం యాభై డీఏలు పెండింగ్లో ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒకటి మాత్రమే ప్రకటించడం చాలా బాధాకరం అని, సమయానికి ఇవ్వవలసిన డిఎలను కూడా పండుగల పేరుతో కొసరి కొసరి ఇస్తూ ఉపాధ్యాయ, ఉద్యోగులను ప్రభుత్వం అపహాస్యం చేస్తుందన్నారు. నాలుగు డిఏ లు పెండింగ్ వలన ఒక్కో ఉద్యోగి పది వేల నుండి 30 వేల రూపాయల వరకు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలపై ఆధారపడి జీవించే ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయంగా రావలసిన డిఏ ల కోసం పోరాటం చేయాల్సి రావడం, బడిలో పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు రోడ్ల మీదకు వచ్చి ధర్నా చేయడం దురదృష్టకరమని, ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి మిగిలిన నాలుగు డిఎలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తపస్సు ముందు ఉండడం అభినందనీయమని అన్నారు. టిపియుఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కానుగంటి హనుమంతరావు మాట్లాడుతూ పిఆర్సి నివేదిక తెప్పించుకొని యాభై శాతం ఫిట్మెంట్తో అమలు చేయాలని, పెండింగ్ బిల్లులైన సరెండర్, మెడికల్ బిల్స్ మరియు జిపిఎఫ్ అమౌంట్ లను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 22 వరకు పై సమస్యలు పరిష్కరించకపోతే ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులను సమకూర్చి ఆందోళన చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోట్ల కాశీ రావు, ప్రధాన కార్యదర్శులు పూజారి రమేశ, జిల్లా అధ్యక్షుడు గణపురం సురదీర్, కోశాధికారి దూత కృష్ణ, మహిళా కన్వీనర్ వనం సమరంజిత, రాష్ట్ర బాధ్యులు జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీహరి కృష్ణ, యుగంధర్ రెడ్డి,జిహెచ్ఎం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, రిటైర్డ్ టీచర్ యూనియన్ నాయకుల పురుషోత్తం రెడ్డి, టిపియుఎస్ జిల్లా, మండల , ప్రాథమిక సభ్యులు , మహిళా టీచర్లు పాల్గొన్నారు.

# రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం





- మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రరెడ్డి
- కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్
- రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

**కడ్తాల్ నవంబర్05(జనంసాక్షి):** జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ గత నాలుగు సంవత్సరాలుగా పేద ప్రజలకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో జర్పుల రాధాకృష్ణ 4,వ వర్ధంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో పేద ప్రజలకు ఆపద వస్తే ఆదుకోవడానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు చేస్తున్న సేవలను కొనియాడారు.నేటి సమాజంలో సంపాదించిన సంపదను దాచుకునే వ్యక్తులున్న ఈ రోజుల్లో..మరణించిన తన కొడుకు పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేసి శారద దశరథ్ నాయక్ తాను కష్టపడి సంపాదించిన కోట్లాది రూపాయలను పేద ప్రజల సేవల కొరకు వినియోగిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. అనంతరం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ..గత 4 సంవత్సరాలుగా నిత్య అన్నదానం తో పాటు అనేక కార్యక్రమాలు చేపట్టిన మా ట్రస్టు ఇకనుంచి తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలను దత్తత తీసుకొని వాళ్ల చదువు చదివించే బాధ్యతను తీసుకుంటుందని అన్నారు.అలాగే తల్లిదండ్రులు లేని ఆడపిల్లల పెళ్లికి రూ,ఒక లక్ష 116,నగదు చెల్లించడంతో పాటు ఒక తులం బంగారాన్ని అందజేస్తామని తెలిపారు.అలాగే ఇటీవల మరణించిన కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ఒక్కో కుటుంబానికి రూ,5 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ రజనీ సాయి చంద్,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల్ వెంకటేష్,ఆమనగల్ పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా,కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,కడ్తాల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పరమేష్,వెల్దండ మాజీ జెడ్పిటిసి విజితారెడ్డి,తలకొండపల్లి మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్,ఆమనగల్ మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్,మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, లాలయ్య గౌడ్,మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహ రెడ్డి, లచ్చిరాం నాయక్, రమేష్ రెడ్డి, యూత్ సభ్యులు ఎర్రోళ్ల రాఘవేందర్, సిహెచ్ మహేష్, నేనావత్ బిచ్య నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..



తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోకి వస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ విషయమై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. ప్రజలకు హానికరంగా మారే ఈ పరిశ్రమలను నిలిపివేయాలని, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎంకు వివరిస్తాం. ఇలాంటి ఫ్యాక్టరీలు వద్దని ఇప్పటికే చాలాచోట్ల ఆందోళనలు, నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.

- ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ

### ప్రజలతో కలిసి ముందుకెళ్తాం



ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఇప్పటిదాకా పార్టీలకు అతీతంగా కార్యక్రమాలు చేపడుతున్నాం. ఈ క్రమంలో వివిధ పార్టీల నాయకులు మాతో కలిసి పాల్గొంటున్నారు. ఒకవేళ పార్టీ జోక్యం ఎక్కువ చేసి స్వార్థపూరితంగా ఆలోచిస్తే వాళ్లతో కలిసేది లేదు. ఇది ప్రజాఉద్యమం. ప్రజల డిమాండ్ మేరకు పరిశ్రమను ఆపాల్సిందే. ఇక్కడినుంచి తరలించాల్సిందే.

-జయరాం రెడ్డి, పెద్ద ధన్వాడ

### పార్టీల చేతుల్లో పెత్తనం పెట్టం



ప్రతి గ్రామంలో కమిటీలు వేసి అందరినీ కలుపుకొని వెళ్లాలనుకున్నాం. ప్రజా ఉద్యమాలను చూసి స్వచ్ఛందంగా వివిధ పార్టీలు మాతో వస్తున్నాయి. వాళ్ల చేతులతో పెత్తనం పెట్టబోము. వాళ్ల పార్టీ కండువాలు కూడా వేసుకోబోం. అయితే ఈ ఉద్యమంలోకి ఏ పార్టీ వచ్చినా స్వాగతిస్తాం. సమస్య పరిష్కారం అయ్యేదాకా మూకుమ్మడిగా పోరాడుతాం.

- కుర్వ నారాయణ, చిన్న ధన్వాడ

# రాజకీయ రంగు మాకొద్దు

## ఫ్యాక్టరీపై పోరాటాన్ని పార్టీల చేతుల్లో పెట్టం

**ఎవ్వరొచ్చినా స్వాగతిస్తాం.. జనంతో మాత్రమే కలిసి ఉద్యమిస్తాం**

### ఇథనాల్ పరిశ్రమ తొలగించేదాకా ఇదే మా పంథా

జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో నిర్మించతలపెట్టిన ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా ప్రజాపోరాటం కొనసాగుతోంది. గుప్పెడు మందితో మొదలైన ఈ ఉద్యమం నేడు వేలాది మంది భాగస్వామ్యమై మహమ్మారి మాకొద్దు అంటూ నినదిస్తోంది. వివిధ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు కూడా మద్దతు పలకడం, నిత్యం ప్రజా ఉద్యమం కొనసాగడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. యావత్ రాష్ట్రం పెద్ద ధన్వాడలో ఊరూరా జరుగుతున్న ఉద్యమంవైపు చూసే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక పోరాట సమితికి రాజకీయ రంగు పులుముకునే అవకాశాలున్నాయనే అభిప్రాయాలను ప్రజలు కొట్టిపారేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాజకీయ పార్టీలతో కలిసి వెళ్లేది లేదని, ఎవరొచ్చినా స్వాగతిస్తామే తప్ప సమస్య పరిష్కారం కోసం ప్రజాభీష్టం మేరకే నడుచుకుంటామని ముక్తంకంఠం వినిపిస్తోంది. కాలుష్య మహమ్మారిని వెదజల్లే ఈ 'భూతాన్ని' ప్రజా పోరాటంతోనే తరిమేస్తామని స్పష్టం చేస్తున్నారు. - రాజోలి, నవంబర్ 5 (జనంసాక్షి) :



జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నాచేస్తున్న రైతులు

### ప్రజల మాట వింటాం

ప్రజలతో కలిసి మాత్రమే ఫ్యాక్టరీపై పోరాడుతున్నాం. పార్టీలతో కలిసి వెళ్తే రాజకీయ కార్యక్రమంలాగా మారుతుంది. ఇప్పటికే కొందరు ప్రయత్నం కూడా చేస్తున్నారు. అయినప్పటికీ ప్రజలు ఏం చెబితే అదేమాట వింటాం. వాళ్ల అభిప్రాయాల మేరకు ముందుకు సాగుతాం. ప్రజలకు ప్రమాదకరంగా మారబోతున్న ఈ ఫ్యాక్టరీపై ప్రతిఒక్కరూ స్పందించాలి.

- ప్రకాశం, మానుదొడ్డి

### మద్దతు కోసం ఎవ్వరినీ కలవలేదు



ఇప్పటిదాకా మాకు మద్దతు ఇవ్వాలని ఎవ్వరి దగ్గరకు మేం వెళ్లలేదు. ఎవరికి వారు స్వచ్ఛందంగా మా పోరాటాన్ని చూసి వస్తున్నారు. మాకు సంపూర్ణ మద్దతు కోసం ఎవ్వరితోనైనా కలిసి పాల్గొంటాం. కానీ ఎవ్వరి వెనుక మేం ఉండి పోరాడబోం. ప్రత్యక్షంగానే ప్రజలతో కలిసి పోరాడుతాం.

- కుర్వ నాగేష్, పెద్ద ధన్వాడ

## ఇథనాల్ మహమ్మారి పనులు నిలిపివేయాలి

- తుంగభద్ర జలాలు సైతం కలుషితమయ్యే ప్రమాదం
- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విజయ్ కుమార్



రాజోలి, నవంబర్ 05 (జనంసాక్షి) : ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దుకై ఆయా గ్రామ ప్రజలు కలిసికట్టుగా పోరాడడం మంచి పరిణామమని, ఈ పోరాటాన్ని ఇదేవిధంగా కొనసాగించాలని, ఇథనాల్ ఫ్యాక్టరీ సమస్యను కెటిఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తాననని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం పెద్ద ధన్వాడ గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ మహమ్మారి ఫ్యాక్టరీ నిర్మాణాన్ని రైతులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇథనాల్ కంపెనీ కాలుష్య కారకమని పచ్చని పొలాలు సైతం బీళ్లుగా మారే ప్రమాదం ఉన్నదని..తుంగభద్ర జలాలు, తాగు, సాగునీరు కలుషితమయ్యే ప్రమాదం నెలకొన్నదన్నారు. ఫ్యాక్టరీ ఏర్పాటైతే ప్రజలకు కాన్సర్, ఊపిరితిత్తులు పాడావుతావి, చర్మరోగాలు, సంతానలేమి, జెన్యూపరమైన అనారోగ్యాలు వెలువడే వ్యర్థాలు తుంగభద్రలో కలిపితే పది, పదిహేను పల్లెల్లో తాగునీరు దొరకదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల దేశానికిగానీ, ప్రజలకుగానీ ఎలాంటి ఉపయోగం ఉండదని, ఫ్యాక్టరీ ప్రారంభ దశలో ఉందని, వెంటనే ఎత్తివేయాలని లేకపోతే తీవ్ర ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని, ఈ విషయంలో ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని కూడా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి జిల్లా కో ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య, చిన్న ధన్వాడ మాజీ సర్పంచ్ నారాయణ, మాజీ సర్పంచ్ జయరాం రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ఇది రైతు ఉద్యమం



ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఉద్యమం మొదలు పెట్టిందే రైతులు. పంట పొలాలు నష్టపోవద్దని ధర్నాలకు దిగారు. గ్రామగ్రామానికీ వెళ్లి ప్రజల మద్దతు కోరారు. పార్టీలు చెబితే ప్రారంభించిన ఉద్యమం కాదు ఇది. పంట సమయం కాలంతో ఇంత పెద్ద ఉద్యమం సాగుతుండటం ఆలోచించాల్సిన విషయం. ఈ క్రమంలోనే పార్టీలు ముందుకొచ్చి రైతులకు మద్దతు పలుకుతున్న విషయం గుర్తెరగాలి.

- ఖాజావాలి, తనగల

### నష్టాలపైనే ప్రజాపోరాటం



శాంతియుతంగా ప్రజలందరూ ఉద్యమం చేస్తున్నారు కానీ రాజకీయాలకు మద్దతుగా కాదు. కంపెనీ వల్ల జరిగే నష్టాలు, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛందంగా అందరూ కదిలివస్తున్నారు. కాబట్టి ఈ ఉద్యమంలోకి ఎవరొచ్చినా స్వాగతిస్తాం. కానీ రాజకీయాలు ఏమాత్రం వేదిక కాదు. ప్రజా నిర్ణయం మేరకే కట్టుబడి ఉండాలని విన్నపం.

- శివప్రసాద్, మానుదొడ్డి

### ఇక్కడ బతికేది, ఉండేది మేము



ఇక్కడ బతికేది, ఉండేది మేము. కాబట్టి మాకు ప్రమాదకరంగా మారబోతున్న ఫ్యాక్టరీ మాకొద్దు. మనుషులకు, పశువులకు, పర్యావరణానికి ఇథనాల్ పరిశ్రమ చేటుచేస్తుంది. అందుకే ఫ్యాక్టరీ వద్దని ఎంతకైనా పోరాడుతాం.


- రవి, నసనూర్

## ప్రజలు గర్వించదగ్గ ప్రపంచ మేధావి సాయిబాబా



హైదరాబాద్, నవంబర్ 5 (జనంసాక్షి) : ప్రజలు గర్వించదగ్గ ప్రపంచ మేధావి సాయిబాబా అని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ఓయూలో రీసెర్చ్ స్కాలర్ ఆజాద్ అధ్యక్షతన సాయిబాబా ప్రొఫెసర్ హరగోపాల్ సార్ మాట్లాడుతూ 90% అంగవైకల్యం ఉన్న వ్యక్తి ని రాజ్యం ఎందుకు 10 సంవత్సరాలు అండసెల్ లో నిర్బంధించిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. ఆదివాసుల హక్కుల కోసం పోరాడినందుకు, జాతుల సమస్య పై పోరాటము చేసినందుకు దోపిడీ లేని సమాజాన్ని కల కన్నందుకు సాయిబాబా ను రాజ్యం నిర్బంధించిందన్నారు.. చివరకు 10సంవత్సరాల తర్వాత నిర్దోషి అని తీర్పు నివ్వటం ద్వారా అతని విలువైన సమయాన్ని వృధా చేయటం తో ఈ దేశంలో ఎవరు నెరస్థులో తేలిందన్నారు. పాఠాలు చెప్పే అధ్యాపకుల పై ఇలాంటి కేసులు పెట్టి వేధించడం తక్షణమే మానుకోవలన్నారు.సాయిబాబా ను హత్య చేయడం ఉద్యమాలను అణచివేయడం కాదు సాధ్యమైతే ఆకలిని ,అసమానతలు లేకుండా చేయాలన్నారు.ఆదివాసుల పై ప్రభుత్వాలు చేసే దుర్మార్గ దాడులను అడ్డుకోవడమే సాయిబాబా కు మనమిచ్చే నివాళి అసలైన నివాళి అన్నారు... ప్రో. కాశిం మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి అలుపెరుగకుండా 30 సంవత్సరంలు ప్రజల కోసం పోరాటం చేసిన మహా విప్లవ కారుడు సాయిబాబా అన్నారు. జైలు లో రాజకీయ ఖైదీల హక్కుల కోసం, కులవివక్షకు వ్యతిరేకంగా సాయిబాబా తీవ్రమైన పోరాటాన్ని కొనసాగించడన్నారు.జాతుల సమస్యపై ఏఐపీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో చారిత్రాత్మక ఐక్య సంఘటన ఉద్యమ నిర్మాణం చేశారన్నారు. ప్రత్యేక తెలంగాణ ప్రజాస్వామిక ఆకాంక్షలు అనే నినాదం తో1997 లో వరంగల్ డిక్లరేషన్ సభ2 లక్షల మందితో నిర్వహించడన్నారు.అతని పై తప్పుడు కేసు పెట్టి అనారోగ్యానికి గురయ్యేలా చేసి తను మరణానికి రాజ్యమే ప్రధాన కారణం అన్నారు. ప్రస్తుత ఫాసిస్ట్ సందర్భం లో విశాల ప్రజా ఉద్యమాల ఐక్య సంఘటన ఎంతో అవసరం ఉంది అన్నారు. సాయిబాబు స్పూర్తితో యూఏపీఏ రద్దు కొరకు పోరాడలన్నారు..ప్రజా ఉద్యమాలు బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రో. గడ్డం లక్ష్మణ్, ప్రో. కొండ నాగేశ్వరరావు, ప్రో. ఆమంచి నాగేశ్వరరావు, సాయిబాబు కూతురు మంజీర, సాయిబాబా తమ్ముడు రాందేవ్, విద్యార్థి సంఘాల నాయకులు వరంగల్ రవి, శరత్ చమర్, సునీల్ శెట్టి,రవినాయక్ సత్య, ఎస్. నాగేశ్వరరావు,అఖిల్ ,శ్రీకాంత్,బట్టు వెంకటేశ్వర్లు, ఉదయ్,సునీల్ నీరడి, వేదంత మౌర్య తదితరులు పాల్గొన్నారు..

## తల్లి తల్లే!



కూనకు నడి రోడ్డు లో పాలు ఇస్తున్న కుక్క! అదే మరి తల్లి ప్రేమ అంటే! అమ్మా తుజే సలాం!ఈ దృశ్యం మంచిర్యాల లోని బై పాస్ రోడ్డు పైనది!ఆ రోడ్డు మీద విపరీతమైన వాహనాల రాక పోకలు ఉంటాయి. ఎన్నో కుక్కల ప్రాణాలను వాహనాలు తీసి పోతుంటాయి. తెలిసి కూడ కుక్క బిడ్డ కోసం అక్కడే పాలిస్తుంది. భయం లేదు! జంకు లేదు!తన బిడ్డ ఆకలి తీర్చడమే ముఖ్యం, కాబట్టి అది ఎక్కడ అయితేనేమి!ఎక్కడ జీవం లేని లారీ తొక్కి చంపేస్తుందని,జీవం ఉండి ఆ వాహనం ను నడిపే డ్రైవర్ కుక్కే కదా అనుకునే ప్రమాదం లేక పోలేదు, అందుకే, ఈ దృశ్యం చూసిన వారు ఆ తల్లీ బిడ్డలను చెదర గొట్టారు!రోడ్డు పై నుంచి వెళ్లగొట్టారు!

ఫొటో : ఎండి. మునీర్,

## చంపినోడే సంతాప సభ పెట్టినట్లుంది

- మాజీ సర్పంచుల పక్షాన బీఆర్ఎస్ ఆందోళన సిగ్గు చేటు
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



రుద్రంగి నవంబర్ 05 (జనం సాక్షి) : రాష్ట్రానికి విచ్చేస్తున్న కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీకి 6 గ్యారంటీలకు సమాధానం చెప్పే దమ్ముందా? అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. దేశమంతా పాదయాత్ర చేశానని చెప్పుకున్న రాహుల్ గాంధీకి ధైర్యముంటే 6 గ్యారంటీలపై తెలంగాణలో పాదయాత్ర చేయాలని సవాల్ విసిరారు. ఎన్నికల హామీలతో కర్నాటక, తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ... మహారాష్ట్రలోనూ దొంగ హామీలు, అబద్దాలతో ఓట్లు దండుకోవాలని చూస్తోందన్నారు. తెలంగాణలో రుణమాఫీ చేసినట్లుగా, 6 గ్యారంటీలను అమలు చేస్తున్నట్లుగా, ఎంతో అభివృద్ధి చేసినట్లుగా గొప్పలు చెప్పుకుంటూ మహారాష్ట్రలో అన్ని పేపర్లకు యాడ్స్ ఇవ్వడం సిగ్గు చేటన్నారు. గతంలో కేసీఆర్ ఇట్లనే తెలంగాణ సొమ్మును మహారాష్ట్ర, పంజాబ్ లకు పంచారని... కాంగ్రెస్ నేతలు ఆయనను మించిపోయారని మండిపడ్డారు. మంగళవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని రుద్రంగి మండల కేంద్రానికి విచ్చేసిన బండి సంజయ్ కుమార్ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ, రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావులతో కలిసి రూ.22 లక్షల విలువైన ఎంపీ లాడ్స్, ఉపాధి హామీ నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. స్థానిక లక్ష్మీనర్సింహాస్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.రాహుల్ గాంధీ రాకపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇయాళ ఏ ముఖం పెట్టుకుని తెలంగాణకు వస్తున్నారు? వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తానని హామీ ఇచ్చి మోసం చేశారు. రాష్ట్రానికి వస్తున్న రాహుల్ గాంధీ ఆ విషయంపై మాట్లాడే దమ్ముందా? 6 గ్యారంటీలపై పాదయాత్ర చేసే దమ్ముందా? ప్రజలకిచ్చిన హామీలపై సమాధానం చెప్పిన తరువాతే రాహుల్ గాంధీ తెలంగాణకు రావాలి.తెలంగాణలో 6 గ్యారంటీలను అమలు చేస్తున్నమని, రుణమాఫీ చేసినమని ఊదరగొడుతూ మహారాష్ట్రలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పేరుతో కోట్ల రూపాయల యాడ్స్ ఇచ్చింది. కేసీఆర్ కూడా ఇట్లనే మహారాష్ట్ర ఎన్నికల్లో ఖర్చు చేసిండు. పంజాబ్ రైతులకు పప్పు బెల్లాల మాదిరిగా పంచిండు. తెలంగాణ రైతులను అరిగోస పెట్టిండు... మీరు అంతకు మించి దోచుకుంటున్నరు. ఒకవైపు ఢిల్లీ పెద్దలకు కప్పం కడుతూ ఇంకోవైపు మహారాష్ట్ర ఎన్నికలకు తెలంగాణ పైసలను వాడుకుంటరా? సిగ్గుండాలే... ఎంత దుర్మార్గమంటే... 6 గ్యారంటీల అమలు కాలేదు. రుణమాఫీ పూర్తి కాలేదు. ఇంకా 20 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయాల్సి ఉందని వ్యవసాయ శాఖ మంత్రే ప్రకటించిండు... కానీ మహారాష్ట్రలో మాత్రం రుణమాఫీ చేసినం...6 గ్యారంటీలను అమలు చేస్తున్నమని గొప్పలు చెబుతూ యాడ్స్ ఇస్తారా? మహారాష్ట్ర చెవిలో పూలు పెడదామనుకుంటున్నారా? దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి కర్నాటక, తెలంగాణ ప్రజలను మోసం చేసినట్లుగానే ఇప్పుడు మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ నేతలు సిద్ధమవ్వడం సిగ్గు చేటు. తెలంగాణ సమాజం కాంగ్రెస్ మోసాలను గ్రహించాలని కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 46 ఏళ్ల నిరీక్షణ..

# ప్రజావాణితో సాకారం

- వంద రోజుల్లోనే అందిన పట్టాదారు పాసు పుస్తకం
- సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారు కొమ్మనబోయిన పిచ్చయ్య



హైదరాబాద్, నవంబర్ 5 (జనంసాక్షి) : 46 ఏళ్ల నుంచి ఒక ఎకరం సాగుభూమి పట్టాదారు పుస్తకం కోసం ఎదురు చూస్తున్న కొమ్మనబోయిన పిచ్చయ్య నిరీక్షణ ముఖ్యమంత్రి "ప్రజావాణి"తో సాకారమైంది. మంగళవారం మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన కొమ్మనబోయిన పిచ్చయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య లకు ధన్యవాదాలు తెలిపారు. నల్లగొండ జిల్లా నక్రేకల్ అసెంబ్లీ నియోజకవర్గం కట్టంగూరు మండలం ఎర్రసానిగూడెం గ్రామానికి చెందిన కొమ్మనబోయిన పిచ్చయ్య ఒక ఎకరం భూమి పట్టాదారు పాసుపుస్తకం కోసం ముఖ్యమంత్రి ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న వంద రోజుల్లోనే భూమి పాస్ పుస్తకం చేతికి అందింది. 1978లో అందిన ఒక ఎకరం భూమి పట్టా సర్వే నెంబర్ 215/3 కి సంబదించి పట్టాదారు పాసు పుస్తకం కోసం పిచ్చయ్య రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన సీఎం ప్రజావాణి విషయం తెలుసుకున్న పిచ్చయ్య పట్టాదారు పాసు పుస్తకం కోసం గత జూలై నెలలో దరఖాస్తు చేసుకున్నారు. వంద రోజుల్లోనే భూమి పట్టాదారు పాసు పుస్తకం చేతికి అందింది అని పిచ్చయ్య ఆనందాన్ని వ్యక్తం చేశారు. తన ఇద్దరు కుమారులు నరసింహ, స్వామి యాదవ్ లతో కలిసి ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి చిన్నారెడ్డి, దివ్య చేతుల మీదుగా పిచ్చయ్య పట్టాదారు పాసు పుస్తకం తీసుకున్నారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ భరోసా కల్పిస్తోందని పిచ్చయ్య అన్నారు.



Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370